Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 62 Issue No.62 | శుక్రవారం Friday | అక్టోబరు 31, 2025 31 October 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# ఆనందరెడ్డి అద్భుత మోసం..!

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి :

ఒక సాధారణ ఎలక్ట్రిషన్‌గా జీవితం ప్రారంభించిన బాలిరెడ్డి ఆనందరెడ్డి, నేడు కోట్ల రూపాయల విలాసవంతమైన జీవితం గడిపే స్థాయికి ఎదిగాడు. అయితే అతని ఎదుగుదల వెనుక ఉన్నదంతా మోసం, ఆర్థిక అవినీతి, మాయాజాలం అని పోలీసులు చెబుతున్నారు. తండ్రి ఒక సాధారణ రైల్వే ఉద్యోగి. చదువులో ఆసక్తి లేకపోవడంతో ఆనందరెడ్డి ఎలక్ట్రిషన్‌గా పనులు చేస్తూ తన జీవితాన్ని సాగించేవాడు. చిన్ననాటి నుంచే డబ్బు, విలాసం, మహిళల పట్ల విపరీతమైన ఆకర్షణ కలిగి ఉన్నాడని ఆయనను బాగా తెలిసినవారు చెబుతున్నారు. ఆ ఆకర్షణే అతని జీవితాన్ని వేరే దారిలో నడిపించింది.



- ఎలక్ట్రిషన్‌గా జీవితం ప్రారంభం
- తోట కిరణ్ పరిచయమే ఆర్థిక నేరాలకు మూలం
- కోట్ల రూపాయల విలాసవంతమైన జీవితం వెనుక ఆర్థిక మాయాజాలం

19 ఏళ్ల వయసులోనే ఒక యువతిని ప్రేమలో పడేసి, ఆమెను గర్భవతిని చేశాడు. తర్వాత అనేక మలుపుల మధ్య పెళ్లి జరిగి, కొన్ని సంవత్సరాలకే కుటుంబ జీవితనికి స్వస్తి పలికి, జీవితంలో తిరిగి స్థిరపడాలనే ఉద్దేశంతో బెంగళూరుకి వెళ్లి ఎలక్ట్రిషన్‌గా పనిచేయడం ప్రారంభించాడు. అయితే అక్కడే అతని జీవితంలో అసలు మలుపు తిరిగింది. బెంగళూరులో సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తున్న తోట కిరణ్ కుమార్‌తో పరిచయం కలగడం, ఆ పరిచయం స్నేహంగా మారడం, చివరికి అది ఆర్థిక నేరాలకు బీజం వేయడం జరిగింది. కిరణ్ కుమార్ మేధావిగా బోగస్ కంపెనీలు, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అక్రమంగా డబ్బు సంపాదించే పథకాలు రచించగా, ఆనందరెడ్డి వాటి అమలులో కీలక పాత్ర పోషించాడు. వీరి స్నేహం ఆర్థిక మోసాల ద్వారా కోట్ల రూపాయలు సొంతం చేసుకొని, విలాసవంతమైన జీవితం గడిపారు. బీఎండబ్ల్యూ కార్లు, లగ్జరీ బంగ్లాలు, రోలెక్స్ వాచీలు, విదేశీ పర్యటనలు ఇవన్నీ ఆనందరెడ్డి జీవితంలో సాధారణ విషయాలుగా మారాయి.కొద్దికాలంలోనే అతడు ఆర్థిక నేరాల రారాజుగా పేరు తెచ్చుకున్నాడు.

2 లో

# దటీజ్ చంద్రబాబు..

## తుఫాన్‌పై విజయం

### తుఫాన్ సహాయక చర్యల్లో ప్రతిబింబించిన సీబీఎన్ మార్క్

- ఆర్టీజీ సెంటర్ నుంచి రియల్ టైమ్‌లో పర్యవేక్షణ, పరిష్కారం
- ఫైవ్ పాయింట్ ఫార్ములాతో పని చేసిన టీమ్ ఆంధ్రప్రదేశ్
- మానిటర్, అలెర్ట్, రెస్క్యూ, రిహాబిలిటేషన్, నార్మల్సీ వంటి అంశాలపై ఫోకస్
- రక్షణ - సహాయక చర్యల్లో పూర్తి స్థాయిలో టెక్నాలజీ వినియోగం
- ఐదు రోజుల పాటు రాత్రి పగలు పనిచేసిన అధికార యంత్రాంగం
- ప్రభుత్వ ముందస్తు చర్యలతో తగ్గిన ఆస్తి, ప్రాణ నష్టం
- క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల్ని పరామర్శించిన సీఎం చంద్రబాబు

2 పేజీలో..



ప్రజాభూమి ప్రధాన ప్రతినిధి, అమరావతి:

మానిటర్, అలెర్ట్, రెస్క్యూ, రిహాబిలిటేషన్, నార్మల్సీ. మొంథా తుఫాను విషయంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం అమలు చేసిన పంచసూత్ర ప్రణాళిక ఇదే. తుఫాన్ హెచ్చరికలు వచ్చిన నాటి నుంచి నిరంతరం మానిటర్ చేసుకోవడం... ఎప్పటి కప్పుడు అధికార యంత్రాంగాన్ని.. ప్రజలను అలెర్ట్ చేయడం, నీట మునిగిన ప్రాంతాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, వారికి పునరావాసం కల్పించడం.. తుఫాన్ తగ్గాక..సాధారణ పరిస్థితులు తీసుకురావడం.



# ట్రంప్‌కి ఎదురుపడే ధైర్యం ప్రధానికి లేదు



నలంద/బీహార్, ప్రజాభూమి ప్రతినిధి : అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఎదురుపడే ధైర్యం ప్రధాని మోడీకి లేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. గురువారం ఆయన నలందలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

- మిగతా 2లో..



ప్రకాశం బ్యారేజ్ వద్ద రెండవ ప్రమాద

# హెచ్చరిక జారీ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : కృష్ణానదిలో వరద ప్రవాహం గంట గంటకు పెరుగుతో బ్యారేజ్ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో రెండూ 5,38,867 లక్షల క్యూసెక్కులుగా నమోదయ్యాయి.

2 లో

యువత భవిష్యత్

# ముఖ్యం

- యువతకు ఉద్యోగాల గేట్ వేగా 'నైపుణ్యం' పోర్టల్
- ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు
- నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు సహకారం
- శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధృవపత్రాల జారీ
- ఆర్టీఐహెచ్‌తో విద్యార్థుల ఆవిష్కరణల అనుసంధానం
- నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

మొంథా తుపాను వల్ల

# నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం



యుద్ధ ప్రాతిపదికన పంటనష్టం అంచనా..పరిహారం చెల్లింపు

- ప్రభుత్వ ముందస్తు సన్నద్ధత మూలంగా నష్టం తీవ్రత తగ్గించాం
- లక్ష 16 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించాం
- దెబ్బ తిన్న రహదారులకు వెంటనే మరమ్మతు పనులు ప్రారంభిస్తాం
- గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాం
- ఇంటికి వెళ్లే ముందే బాధితులకు వెయ్యి ఆర్థిక సాయం
- అవనిగడ్డ మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రివర్యులు

అమరావతి, ప్రజా భూమి ప్రతినిధి : 'మొంథా తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామ'ని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.38 లక్షల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని, ఇందులో ఒక్క కృష్ణా జిల్లాలోనే 46వేల హెక్టార్లలో నష్టం కలిగిందనీ చెప్పారు. ఈ జిల్లాలో దాదాపు 56 వేల మంది రైతులు నష్టపోయారని ప్రాథమిక అంచనాకు వచ్చామన్నారు.

2 పేజీలో..

నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. గురువారం కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో పర్యటించిన పవన్ కళ్యాణ్ మొంథా తుపాను వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదన తెలుసు కున్నారు. అనంతరం కృష్ణా జిల్లా అధికారులు అవనిగడ్డలో తుపాను నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రభుత్వం ముందస్తు సన్నద్ధత మూలంగా మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కోగలిగాం అన్నారు. పక్కా ప్రణాళికతో నష్టం తీవ్రతను తగ్గించాం అని సుదీర్ఘ పాలనానుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపు కారణంగానే తగినన్ని జాగ్రత్తలు తీసుకున్నాం.

ఇది ప్రజల

# విజయం..

లోకేష్ ,అనితల కృషి అభినందనీయం

- సమష్టి కృషి, టెక్నాలజీ సాయంతో తుపాను నష్టం తగ్గించాం
- ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే అంశంలో ప్రభుత్వం అనుసరించిన విధానం ఒక మాన్యువల్
- క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పర్యటించారు
- గ్రామస్థాయి సిబ్బంది నుంచి ప్రధాన కార్యదర్శి వరకు నిరంతరంగా పని చేశారు
- రూ.5,265 కోట్ల మేర తుపాను నష్టం అనేది ప్రాథమిక అంచనా
- తుఫాన్ ప్రభావం, టెక్నాలజీ సాయంతో నష్ట నివారణపై మీడియాతో సీఎం చంద్రబాబు

సుప్రీంకోర్టు నూతన

# సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్



ప్రజాభూమి ప్రతినిధి, ఢిల్లీ:

సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్య కాంత్ నియమితులయ్యారు. నవంబర్ 24న ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలను స్వీకరించనున్నట్లు కేంద్ర న్యాయశాఖ తెలిపింది. ఫిబ్రవరి 9, 2027 వరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన కొనసాగనున్నారు.జస్టిస్ సూర్యకాంత్ హరియాణాలోని హస్సార్ జిల్లాలో ఓ మధ్య తరగతి కుటుంబంలో 1962 ఫిబ్రవరి 10న జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టులో జడ్జిగా పదోన్నతి పొందారు. ఈయన దాదాపు 15 నెలలపాటు సేవలందించి 2027 ఫిబ్రవరి 9వ తేదీన రిటైర్ అవుతారు. కాగా, నవంబర్ 23వ తేదీన ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పదవీ విరమణ చేయనున్నారు.

# రైతుకు భరోసా లేకుండా చేశారు

## చంద్రబాబు సృష్టించిన మరో విపత్తు ఇది

- తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు అండగా నిలవాలి
- పంట నష్టం అంచనాల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగొద్దు
- ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. » అన్నదాత సుఖీభవలోనూ మోసం
- ఈ-క్రాప్‌కు మంగళం. » రైతు భరోసా కేంద్రాలు నిర్వీర్యం
- పంటలకు గిట్టుబాటు ధర లేదు. » తీవ్ర కష్టనష్టాల్లో రైతాంగం
- అయినా పట్టించుకోని టీడీపీ కూటమి ప్రభుత్వం
- వైసీపీ అధినేత వైయస్ జగన్



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి :

మొంథా తుపాను వల్ల సంభవించిన నష్టం, తర్వాత ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు, పార్టీ జిల్లా అధ్యక్షులతో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ఆయన, క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఆరా తీశారు.

తుపాన్ సమయంలో పార్టీ శ్రేణులు ప్రజలకు అండగా నిలబడడాన్ని ప్రశంసించిన ఆయన, ఇప్పుడు పంట నష్టం అంచనాల్లో ఎక్కడా ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చూడాలని నిర్దేశించారు. పంట నష్టం అంచనాల్లో ప్రభుత్వం ఏ తప్పిదానికి ప్రయత్నించినా, గట్టిగా ప్రశ్నించాలని, ఆ తప్పిదాన్ని సవరించుకునేలా చొరవ చూపాలని ఆయన ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా ఒత్తిడి తీసుకురావడంపై పార్టీ నాయకులకు వైయస్ జగన్ దిశానిర్దేశం చేశారు.

2 పేజీలో..

# ఆనందరెడ్డి అద్భుత మోసం..!

మొదటి పేజీ తరువాయి

**కొంత మంది మహిళల జీవితాలతో ఆటలు :** బోగస్ కంపెనీలు సృష్టించి అందులో చదువుకున్న, అందమైన అమ్మాయిలను జాబ్ పేర్లతో చేర్చుకొని ఆకర్షణగా మాట్లాడుతూ మోసానికి పాల్పడేవారు. అంతే కాకుండా ఆ అమ్మాయిలను శారీరకంగా వాడుకునే వారని అనేక ఆరోపణలు ఉన్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన కేసుల్లో ఆనందరెడ్డి ఏ1 ముద్దాయిగా పోలీసులు గుర్తించారు. ప్రధాన మాస్టర్ మైండ్‌గా ఉన్న తోట కిరణ్ కుమార్ ఏ2 ముద్దయిగా పేర్కొన్నారు. కిరణ్ కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసు వర్గాల సమాచారం. సమాజంలో సాధారణంగా కనిపించే యువకుడు ఎలా కోట్ల రూపాయల ఆర్థిక మోసగాడిగా మారాడన్నదానికి ఆనందరెడ్డి కథ ఒక పెద్ద ఉదాహరణగా మారింది. పోలీసులు ఇప్పటికే కొన్ని బ్యాంకు ఖాతాలను సీజ్ చేసి, సంబంధిత కంపెనీలపై దర్యాప్తు చేపట్టారు. త్వరలోనే ఈ మోసం వెనుక ఉన్న అసలైన నెట్వర్క్ బయటపడే అవకాశం ఉందని సమాచారం. అయితే ఈనెల 13న ఆనంద్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు, మాస్టర్ మైండ్ ఏ2 ముద్దయిగా పేర్కొన్న కిరణ్ కుమార్ జాడ లేదని తెలపడంతో బాధితుల్లో ఆందోళన నెలకొంది. కొసమెరుపు ఏమిటంటే బాధితులు కోట్లు కట్టి మోసపోయాము అంటుంటే ఆనంద్ రెడ్డి మాత్రం కేవలం 2.5 కోట్లు మాత్రమే తీసుకున్నాను అంటున్నాడు. పోలీస్ లు కూడా 2.5 కోట్లు మాత్రమే అని కేసు ఫైల్ చేశారు. బాధితులు చెప్పిన మేరకు ఒక తిరుపతి లో మాత్రమే 15 కోట్లు వరకు లెక్క వస్తుంది. ఇలా నాలుగు ప్రధాన నగరాలలో మోసం చేసి దోచుకున్న డబ్బు విలువ 150 కోట్ల పై మాటే అని బాధితులు చెబుతున్నారు. అయితే నేడో, రేపో ఆనంద్ రెడ్డి బెయిలు పై వచ్చే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ కేసులో బాధితులకు న్యాయం జరిగేనా? అనేది బాధితుల కుటుంబల్లో ఆందోళన ఈ కేసు ఎన్ని మలుపులు తిరుగుతుందో? బాదితులకు ఎలాంటి న్యాయం జరుగుతుందో వేచి చూడాలి!.

## సంపాదకీయం

### సహాయ,పునరావాసం

# తక్షణ కర్తవ్యం కావాలి !



మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. వాగులు, వంకలు చెరువులు ఏరులయ్యాయి. వేల ఎకరాల్లో పంటలు మునిగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరి, పత్తి, మక్కజోన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షం వచ్చినా వరదలు వచ్చినా, తుఫాన్లు వచ్చినా తొలుత నష్టపోయేది మాత్రం రైతన్నలే. ఇరు తెలుగు రాష్ట్రాల్లో రైతులు భారీగా నష్టపోయారు. పంటలు నీటమునిగాయి. వరిచేలు నీట మునిగింది. కొన్నిచోట్ల ఆరపోసిన ధాన్యం కొట్టుకు పోయింది. కోతదశకు వచ్చిన పంట నేలకొరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేల ఎకరాల వరకూ వరి పంటకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు గుర్తించారు. నేలకు ఒరిగిన పంటను పైకి లేపి కట్టలుగా కట్టాలని అధికారులు సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో పంట నేలవాలడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. అరటి పంటలు సైతం దెబ్బతిన్నాయి. ఇప్పడు ప్రభుత్వాలు తొలుత ఆదుకోవాల్సింది రైతన్నలనే. నివేదికలతో ఆలస్యం చేయకుండా రైతులను తొలుత ఆదుకోవాలి. నీరు చేరడంతో నానిన పంటలను కొనుగోలు చేయాలి. మునిగిన పంటలకు వెంటనే పరిహారం చెల్లిచాలి. దెబ్బతిన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చాలి. అతిభారీ వర్షాలతో వాగులు,వంకలు ఉగ్రరూపం తో ప్రవహిస్తున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు సమీపం లో, పాతాళగంగ దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. నల్లమలలోనూ చెరువులు, కుంటలు నీటితో నిండిపోయాయి. చెరువు లు నిండుకుండల్లా తయారయ్యా యి. వం దల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో తీరం దాటిన మొంథా తీవ్ర తుపాను.. అతిభారీ వర్షాలు, బలమైన గాలులతో ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్ని ముంచేసింది. ఇటు తెలంగానలో ఖమ్మం, వరంగల్, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాలను ముంచెత్తింది. ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోనూ భారీవర్షాలతో వాగులు పొంగి ప్రవహించడంతో జనజీవ నం అతలాకుతలం అయ్యింది. సముద్రం 20-30 మీటర్లు ముందు కొచ్చింది. వందల గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలు నేలవాలడంతో సరఫరా స్తంభించింది. ప్రభుత్వ చర్యలతో చాలాచోట్ల పునరుద్ధరించారు. సాధారణ స్థితికి రావడానికి మరికొంత కాలం పట్టవచ్చు. తీరప్రాంత మండలాల్లో గాలుల దెబ్బకు చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరి గాయి. కొన్నిచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నా యి. గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపో యాయి. కోల్‌కతా-చెన్నై జాతీయరహదా రిపై రాకపోకలు నిలిచాయి. ముందే ముప్ప ను గుర్తించి చాలామందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. నంద్యాల పట్టణం మధ్యలో ప్రవహించే కుందూనది, మద్దిలేరు, చామకాలువ కూడా ఉప్పొంగడంతో పలు ప్రాంతాలు జలమయ మయ్యాయి. శ్రీశైలం-హైదరాబాద్ మార్గంలో సున్నిపెంట దాటిన తర్వాత కొండ చరియలు విరిగిపడ్డాయి. పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచి పోవడంతో అంధకారం నెలకొంది. భారీ వృక్షాలు నేలకూలి రహదారులకు అడ్డంగా పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. భారీ వర్షాలకు జలాశయంలో పెద్దఎత్తున నీరు చేరడంతో విజయనగరం జిల్లా పరిధిలోని తాటిపూడి రిజర్వాయరు గేట్లు ఎత్తేశారు. ఆ నీటి ఉద్ధృతికి విశాఖ జిల్లా భీమిలి మండలంలోని గోస్తనీ నది పరీవా హక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. గత వారం రోజుల పాటు ప్రజలను గజగజలా డించిన మొంథా తుఫాను ప్రభావం ఉపశ మించడంతో, ప్రమాదం నుండి బయట పడ్డామని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణ లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసాయి. తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో భారీగా వర్షాలు అతలాకుతలం చేశాయి. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వరదలతో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. పలు ప్రాంతాలను వరదనీరు ముంచెత్తింది. వరద నీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసారు. ఉమ్మడి వరంగల్ జిల్లాపై మొంథా తుఫాన్ పంజా విసిరింది. భారీ వర్షాలతో వరంగల్‌లో రహదారులు నీట మునిగాయి. ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలం తీగల బంజర వద్ద పగిడేరు వాగు ఉధృతంగా పారడంతో 20 గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఇప్పడు ప్రభుత్వాలు పునరుద్ధరణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయాలు పక్కన పెట్టి క్షేత్రస్తాయి లో నష్టం అంచనాలు వేసి సహాయ, పునరా వాస కార్యక్రమాలు ముమ్మరం చేయాలి. రోడ్లను మరమ్మత్తులు చేసి రాకపోకలు పునరుద్ధరించాలి. పంటల నష్టాలను అంచ నా వేసి రైతులకు ముందుగా తాత్కాలిక ఉపశమనం కలిగించాలి. ఇళ్లు వాకిళ్లు కొట్టుకుపోయిన వారిని గుర్తించి వారికి నిత్యావసరాలతో పాటు జీవనోపాధి కింది పరిహారం అందించాలి. యుద్ధప్రాతిపదికన ఇవి చేపడితే తప్ప ప్రజలు కోలుకోలేరు. ప్రభుత్వాలు వెంటనే ఈ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. కేంద్రం కూడా నివేదికల కోసం ఎదురు చూడకుండా ముందుగా తక్షణ సాయంగా కొంత డబ్బును రాష్ట్రాలకు అందించాలి. అవసరమైతే గ్రామాల వారిగా బాధజతులను గుర్తించి అక్కడిక్కడే పరిహారం చెల్లింపులు చేయాలి. గతంలో లాగా నెలల తరబడి వేచిచూసే ధోరణికి స్వస్తి పలకాలి.

# రైతుకు భరోసా లేకుండా చేశారు



పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు, పార్టీ జిల్లా అధ్యక్షులతో వీడియో కాన్ఫరెన్స్‌లో వైయస్ జగన్ మాట్లాడుతూ"

మొంథా తుపాన్ వచ్చినప్పటి నుంచి, ప్రజలతో మమేకం అవుతూ మీమీ ప్రాంతాల్లో అసెంబ్లీ కోఆర్డినేటర్లు చురుగ్గా పాలు పంచుకుంటున్నారు. పార్టీ పిలుపు మేరకు మీరంతా చాలా చక్కగా, చురుగ్గా పని చేస్తున్నారు. అందుకు మీ అందరికీ నా అభినందనలు. తెలియజేస్తున్నాను. రైతులు, ప్రజలకు తోడుగా ఈ తుపాన్‌లో నిలబడ్డారు. అందుకు మీ అందరికీ అభినందనలు. మనందరం ఈ మధ్యకాలంలో చూసిన మోంథా తుపాన్. దాని బీభత్సం ఎక్కువే ఉంది. తుపాన్ తీవ్రత తగ్గినా, రైతులపై చాలా ప్రభావం చూపింది. పంటలకు చాలా నష్టం జరిగింది. పంట పొట్టకొచ్చిన సమయంలో భారీ వర్షాలకు అవి నేలకొరిగాయి. దీంతో దిగుబడి దారుణంగా పడిపోయే పరిస్థితి ఏర్పడింది. శ్రీకాకుళం నుంచి నెల్లూరు, అక్కణ్నుంచి రాయలసీమలో కర్నూలు, కడప, అన్నమయ్య, ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో కూడా మొంథా తుపాన్ ప్రభావం చూపింది. 25 జిల్లాలు, 396 మండలాలు, 3320 గ్రామాల పరిధిలో తుపాన్ ప్రభావం కనిపించింది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు తోడుగా నిలబడాల్సి ఉంది. దాదాపు 15 లక్షల ఎకరాల్లో పంటలపై మొంథా తుపాన్ ప్రభావం చూపింది. దాంట్లో 11 లక్షల ఎకరాల్లో వరి పంట ఉంది. 1.14 లక్షల ఎకరాల్లో పత్తి, 1.15 లక్షల ఎకరాల్లో వేరుశనగ, 2 లక్షల ఎకరాల మొక్కజొన్న, మరో 1.9 లక్షల ఎకరాల ఉద్యాన పంటల మీద మొంథా తుపాన్ ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో పంట నష్టం అంచనాల్లో రైతులకు తోడుగా నిలబడాల్సి ఉంది. అలా రైతులకు అండగా ఉండి పార్టీ నాయకులంతా పని చేయాలి. చంద్రబాబు హయాంలో నష్టపోయిన రైతుల పరిస్థితి చూడాల్సి ఉంది. గతంలో ఎప్పుడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఈ-క్రాప్ వ్యవస్థ పక్కాగా ఉండేది. ఆర్బీకేలు సమర్థంగా పని చేసేవి. వాటిలో అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ ఉండి సేవలందించేవారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు కలిసి పని చేయడం వల్ల ప్రతి రైతుకూ ఒక భరోసా ఉండేది. నాడు దాదాపు 85 లక్షల రైతులకు దాదాపు 70 లక్షల ఎకరాల్లో ఉచిత పంటల బీమా అమలు చేశాం. కానీ, ఈరోజు కేవలం 19 లక్షల ఎకరాలకు మాత్రమే, 19 లక్షల రైతులకు మాత్రమే పంటల బీమా ఉంది. ఎవరైతే బ్యాంకులో రుణం తీసుకున్నారో వారికే పంటల బీమా సదుపాయం ఉంది. బ్యాంకర్లు రుణాలు ఇచ్చినప్పుడు, ఇన్సూరెన్స్ కట్టించారు కాబట్టి, కేవలం 19 లక్షల రైతులకు మాత్రమే బీమా సదుపాయం ఉంది. మరి మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలి? 85 లక్షల రైతులు, 70 లక్షల ఎకరాలకు ఉచిత బీమా ఎక్కడ? ఇప్పుడు కేవలం 19 లక్షల రైతులకు, 19 లక్షల ఎకరాలకు మాత్రమే బీమా ఎక్కడ? దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత ఏడాది ఖరీఫ్, రబీతో పాటు, ఈ ఏడాది కూడా ఏ సీజన్‌లోనూ ఏ పంటకూ ప్రభుత్వం బీమా ప్రీమియమ్ కట్టలేదు. కాబట్టి ఇది కచ్చితంగా మ్యాన్ మేడ్ కలామిటీ (మానవ తప్పిదం వల్ల సంభవించిన నష్టం). కాబట్టి మనం పార్టీపరంగా వారికి అండగా నిలబడాలి. ఇంకా ఈ ప్రభుత్వంలో ఇన్‌పుట్ సబ్సిడీ కూడా లేదు. గత ఏడాది జూన్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఈ 16 నెలల్లో ఎప్పుడూ రైతులకు ఏదో ఒక సమస్య. అయినా వారిని ఏ విధంగానూ ఈ ప్రభుత్వం ఆదుకోలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఒక్కటంటే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. చివరకు పంటల ఈ%-%క్రాప్ కూడా చేయకుండా రైతులను నిర్లక్ష్యం చేశారు. అయినా వారి లెక్క ప్రకారం దాదాపు 5.5 లక్షల మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూపేణ దాదాపు రూ.600 కోట్లు సబ్సిడీ ఇవ్వాలి. అది కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారు. మిర్చి క్వింటాల్ రూ.11,781 కి కొంటామన్నారు. కానీ, ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. పొగాకు కొనుగోలు చేస్తామన్నారు. కానీ, ఎక్కడా ఆ పని చేయలేదు. మామిడి కిలో రూ.12 కి కొంటామన్నారు. ఒక రైతుకు మేలు చేయలేదు. ఉల్లి క్వింటాల్‌కు రూ.1200కి కొంటామన్నారు. కానీ, అక్కడా చేతులెత్తేశారు. ఆ తర్వాత హెక్టార్‌కు రూ.50 వేల చొప్పున పరిహాకం ఇస్తామని చెప్పి, అది కూడా ఇవ్వకుండా మోసం చేశారు. ఇలా అన్ని రకాలుగా నష్టాలే. ఈ%-%క్రాప్ లేదు. దాన్ని నీరు గార్చారు. ఆర్బీకేలు నిర్వీర్యం చేశారు. ఉచిత పంటల బీమా లేదు. ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. దాంతో రైతులు చాలా నష్టపోయారు. ఏ పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. అందుకే ఇదంతా మ్యాన్‌మేడ్ కలామిటీ. అదే గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో 54.55 లక్షల రైతులకు తోడుగా నిలబడుతూ రూ.7802 కోట్లతో ఉచిత పంటల బీమా పరిహారం ఇప్పించాం. ప్రతి ఎకరాకు ఈ%-%క్రాప్ చేసి, అప్పుడు ప్రభుత్వమే బీమా ప్రీమియమ్ కట్టింది. రైతులపై ఎలాంటి భారం వేయలేదు. కానీ, ఈ ప్రభుత్వంలో అన్నీ మానవ తప్పిదాలే. అవన్నీ చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరోవైపు తుపాన్ రూపంలోనూ చాలా నష్టం వస్తోంది. అన్నదాత సుఖీభవ కింద రెండేళ్లకు కలిపి రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చి, చంద్రబాబు మోసం చేశాడు. అందుకే ఈరోజు రైతులకు జరుగుతున్న నష్టం, వారి కష్టాలకు చంద్రబాబు బాధ్యుడు. ఆయన తప్పిదాల వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అందుకే ఇప్పుడు రైతులకు మనం తోడుగా నిలబడాలి. అంటే పంట నష్టం అంచనాలో మనం రైతులకు తోడుగా నిలబడాలి. నష్టం అంచనా పక్కాగా జరిగేలా చూడాలి. ఏ ఒక్క రైతుకు నష్టం కలగకుండా, వారి తరపున నిలబడాలి. మాట్లాడాలి. అలా వారి తరపున మనం పని చేయాలి. ప్రజలు కానీ, రైతులు కానీ, పార్టీకి సంబంధించిన వారు కానీ.. ఎవరూ కూడా ఎక్కడా మిస్ కాకుండా, ప్రభుత్వం కావాలని తప్పు చేయాలని చూస్తే.. వాటిని గట్టిగా ప్రశ్నించాలి. అలా రైతులకు మంచి జరిగేలా చూడాల్సి ఉంది. నష్టం అంచనాలో ఎక్కడా, ఏ లోపం లేకుండా చూడాలి. ఆ దిశలో పూర్తి చొరవ చూపాల"ని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారు.

# మొంథా తుపాను వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం



అని అన్నారు.వీడియో కాన్ఫరెన్సులు, ఆర్టీజీఎస్ ద్వారా 24 గంటలు పరిస్థితులను పర్యవేక్షిస్తూ.. అటు యంత్రాంగాన్ని, ఇటు గ్రామ స్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేశాం. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా లక్ష 16 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశాం. ఈ విపత్తులో కౌలు రైతులు కూడా నష్టపోయిన విషయం నా దృష్టికి వచ్చింది. వారిని ఆదుకొనే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతాను అని పవన్ కళ్యాణ్ అన్నారు.

**అంటు వ్యాధులు ప్రబలకుండా సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్**


తుపాను అనంతర ఉపశమన చర్యలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించా లన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సుమారు 274 కిలోమీటర్ల మేర రహదారులు తుపాను దాటికి దెబ్బతిన్నట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. దెబ్బతిన్న అన్ని రోడ్లను శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు . పల్లపు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడంతోపాటు అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో సూపర్ శానిటేషన్.. సూపర్ క్లోరినేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టాలన్నారు.జిల్లాల వారీగా పారిశుద్ధ్య సిబ్బందిని బృందాలుగా విభజించి పారిశుద్ధ్య మెరుగు పర్చే చర్యలు మొదలు పెట్టాల న్నారు.1,583 గ్రామాలు తీవ్రంగా ప్రభావితం కాగా, మొత్తం 21,055 మంది సిబ్బందిని పారిశుధ్య నిర్వహణకు వినియో గిస్తున్నాం అని తాగునీటి సరఫరా వ్యవస్థకు ఇబ్బంది ఏర్పటిన చోట్ల ప్రయత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు.

**ఇళ్లకు వెళ్లే ముందే ఆర్థిక సాయం :** మొంథా ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస శిబిరాల్లో ఉన్న వారికి 25 కేజీల బియ్యాన్ని, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్ ప్యాకెట్, కేజీ ఉల్లిపాయలు, 1 కిలో బంగాళాదుంపలు, కేజీ పంచదార కూడా కూటమి ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది అన్నారు. శిబిరాల్లో ఉన్న వారికి ఇళ్లకు వెళ్లే ముందే ఒక్కొక్కరికీ రూ. వెయ్యి చొప్పున ఇస్తున్నాం. ఒక్కో కుటుంబానికీ గరిష్టంగా రూ. 3 వేలు చెల్లించనున్నాం. తుపాను వల్ల సంభవించిన నష్టంపై ప్రాథమిక నివేదిక రాగానే కేంద్ర సహకారం కోరుతాం అని అన్నారు కోడూరు మండల పరిధిలో సముద్రం కట్టపై దెబ్బ తిన్న అవుట్ ఫాల్ స్లూయిజ్ కొత్తగా నిర్మించడానికి నాబార్డ్ సాయం తీసుకుంటాం. ఎదురుమొండి దీవుల్లో సముద్ర కోతకు గురై దెబ్బ తిన్న ఎదురుమొండి గొల్లమంద రహదారి నిర్మాణానికి రూ.13.08 కోట్ల కేటాయించామని, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయ్యిందని, దీని ద్వారా ఐదు గ్రామాల ప్రజలకు రహదారి కష్టాలు తీరనున్నాయని" అన్నారు. ఈ పర్యటనలో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కృష్ణా జిల్లా స్పెషల్ ఆఫీసర్, టూరిజం శాఖ ఎండీ అమ్రపాలి, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దటీజ్ చంద్రబాబు..

మొంథా తుఫాన్ సమయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని బృందం ఈ అంశాలపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. దీనికి పూర్తి స్థాయి టెక్నాలజీని జోడించడం, క్షేత్రస్థాయిలో మంత్రులు, అధికారులు, ఉద్యోగులతో కూడిన బృందాలతో సమర్థవంతంగా పని చేయించడంతో మొంథా తుఫాను వల్ల కలిగే నష్టాన్ని చాలా వరకు నివారించగలిగింది. ప్రకృతి విపత్తును నివారించే అవకాశం లేదు కాబట్టి...నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలనే లక్ష్యంతో టీం ఆంధ్రప్రదేశ్ పని చేసింది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించుకునే దిశగా ఐదు రోజుల పాటు రాత్రి-పగలు తేడా లేకుండా అధికార యంత్రాంగం పనిచేసింది. ఇదే ఇప్పుడు సత్ఫలితాలను ఇచ్చింది. మొంథా తుఫాన్ ప్రభావం రాష్ట్రం మీద ఎక్కువగా ఉంటుందనే వాతావరణ హెచ్చరిక రాగానే సీఎం చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. తుఫాన్ కదలికలను నిరంతరం మానిటర్ చేసుకోవడం... ఏయే ప్రాంతాల్లో ఎక్కువ తుఫాన్ ప్రభావం ఉండొచ్చనే విషయాలపై మానిటరింగ్ చేసుకోవడం... ఆ దిశగా క్షేత్ర స్థాయిలో ఉన్న వారిని అలెర్ట్ చేస్తూ... మొంథా తుఫాన్ తీరాన్ని తాకినా... ప్రజల జీవితాలను తాకకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంది ప్రభుత్వం. కొద్దిపాటి ప్రభావం ఉంటుందనుకున్న ప్రాంతాల్లోని వారిని కూడా పునరావాస శిబిరాలకు తరలించారు. లక్ష మందికి పైగా ప్రజలను పునరావాస శిబిరాలకు తరలించి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్షేత్ర స్థాయి నుంచి రియల్ టైంలో సమాచారాన్ని తీసుకోవడం.. దాన్ని విశ్లేషించడం... వాటిని ఆయా విభాగాల బాధ్యులకు చేరవేసి.. సమస్యను పరిష్కరించేలా చూడడం వంటి ప్రక్రియను సీఎం చంద్రబాబు నేతృత్వంలో బృందం సమర్థవంతంగా అమలు చేసింది. ఇక సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటించి... బాధితులకు భరోసా ఇచ్చారు.

**అనుభవానికి టెక్నాలజీ తోడు :** ఇక ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేలా ప్రభుత్వం ఈ విపత్తు కాలంలో పని చేసింది. శిశువుల నుంచి వృద్ధుల వరకు.. అలాగే గర్భిణులను కూడా సంరక్షణ కేంద్రానికి తరలించింది. పశువుల ప్రాణాలను కూడా కాపాడేందుకు యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో సమాయత్తం చేశారు. దీనికి టెక్నాలజీని జోడించారు. దీంట్లో భాగంగా ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు వరుసగా 1.1 కోట్ల సందేశాలు పంపారు. అలాగే సాంకేతికతను జోడించి గ్రామాల్లో మైక్ ద్వారా ఎనౌన్సుమెంట్ చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆర్టీజీ సెంటర్ నుంచే సెల్ ఫోన్ ద్వారా ఆ మైక్ ఎనౌన్సుమెంటును ఆపరేట్ విధానాన్ని రూపొందించడమే కాకుండా.. ఒకవేళ సెల్ ఫోన్ సిగ్నల్ లేకపోతే శాటిలైట్ ద్వారా ఆ వ్యవస్థ పని చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇలాంటి చర్యల వల్ల గతంతో పోల్చితే ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను పునరావాస శిబిరాలకు తీసుకురావడం సులువైంది. సహజంగా లంక గ్రామాల ప్రజలు తమ ఇళ్లను వదిలి రావడానికి ఇష్టపడరు. తుఫాన్లు వచ్చినా...ఇళ్ల పైకప్పులపైకి ఎక్కుతారు. కానీ ప్రభుత్వం ముందుగానే అలెర్ట్ చేయడంతోపాటు... క్షేత్ర స్థాయి సిబ్బంది కూడా ఇంటింటికీ వెళ్లి వారికి నచ్చచెప్పి తుఫాన్ షెల్టర్లకు తీసుకొచ్చింది. దీంతో ప్రాణ నష్టానికి స్థానం లేకుండా చేయగలగింది. ఇక టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని మరోసారి రుజువైంది. బాపట్ల జిల్లా పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న షేక్ మున్నా అనే వ్యక్తిని డ్రోన్ల ద్వారా గుర్తించి పోలీసులు, అధికారుల బృందం అతణ్ని రక్షించింది. అలాగే ప్రభుత్వం వద్ద ఉన్న అలెర్ట్ మెకానిజం ద్వారా త్వరగా రెస్పాండ్ కావడం వల్లే బాపట్ల జిల్లాలోనే ఓ ప్రార్థనా మందిరానికి వెళ్లి చిక్కుకుపోయిన 15 మందిని రెస్క్యూ ఆపరేషన్ చేసి కాపాడారు.



ఈ విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించినా.. వారి ప్రాణాలు దక్కేవి కాదు. ఇక గర్భిణులు, దివ్యాంగుల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. టెక్నాలజీతో పాటు...ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా హ్యాండిల్ చేయాలనే అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న అనుభవం బాగా కలిసి వచ్చింది.

**లైవ్ ట్రాకింగ్, రియల్ టైం సొల్యూషన్స్ :** ఇక పంటలకు నష్టం వాటిల్లకుండా కూడా ప్రభుత్వం వీలైనంత మేరకు జాగ్రత్తలు తీసుకుంది. తుఫాను హెచ్చరికలు వచ్చినప్పటి నుంచి కాల్వల్లో గుర్రపు డెక్క తొలగించే అంశాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ విధంగా చేయడం ద్వారా వీలైనంత మేర పంట నష్టం తగ్గించే ప్రయత్నం చేసింది ప్రభుత్వం. ఇక డ్రైన్లు కూడా క్లీనప్ చేయడంతో... నగరాల్లో కూడా నీటినిల్వ లేకుండా చూడడంలో అధికార యంత్రాంగం సక్సెస్ అయింది. ఇక తుఫాన్ గాలులకు చెట్లు పడిపోయినా.. విద్యుత్ స్థంభాలు పడిపోయినా, వైర్లు తెగిపడినా వాటి కారణంగా ట్రాఫిక్ జాం కాకుండా, ప్రమాదాలు జరగకుండా.. వెంటనే వాటిని తొలగించడంతోపాటు.. విద్యుత్ వ్యవస్థను అతి తక్కువ సమయంలోనే పునరుద్దరించారు. దీనికోసం అవసరమైన సామాగ్రి, వాహనాలను ముందుగానే సిద్దం చేసుకున్నారు. వేలకొద్ది యంత్రాలను.. వాహనాలను ప్రణాళికాబద్దంగా వినియోగించుకున్నారు. ఇక సహాయక చర్యల నిమిత్తం జేసీబీలను కూడా భారీ ఎత్తున సిద్దం చేసుకుంది. వాటికి లైవ్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన మేరకు వాటిని వినియోగించుకునే వెసులుబాటు కలిగింది. గతంలో వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా.. బోట్లు కొట్టుకురావడం.. బ్యారేజీల గేట్లకు బలంగా తాకడం వంటివి జరిగేవి. కానీ ఈసారి అలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంట్లో భాగంగానే... నెల్లూరు జిల్లా కలెక్టర్ తనకు అందిన సమాచారంతో అలెర్ట్ కావడంతో భారీ బోటును చాకచక్యంగా ఒడ్డుకు చేర్చారు. లేకుంటే సంగం బ్యారేజీకి ఆ బోట్లు ఢీ కొట్టి..ప్రమాదం ఏర్పడేది. ఇవన్నీ ముందు జాగ్రత్తలు తీసుకోవడం, అలెర్ట్ మెకానిజం ఉండడం వల్ల తప్పిన ప్రమాదాలే. ఇక కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా నిరంతరం పర్యవేక్షించడంతోపాటు... గండ్లు పడితే వాటిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చేందుకు అవసరమైన ఇసుక బస్తాలను సిద్దం చేశారు. అలాగే రాష్ట్ర సచివాలయంలో ఆర్టీజీ సెంటర్ ద్వారా వచ్చిన ఆదేశాలు గ్రామ సచివాలయ స్థాయిలో వెంటనే అమలు చేయగలిగేలా విజయవంతంగా ప్రభుత్వం పని చేసింది.

**త్వరితగతిన నష్టపరిహారం అందచేయడం... నష్టం అంచనాల రూపొందించడం :** ఇక పునరావాస శిబిరాలను ముందుగానే సిద్దం చేశారు. ఎప్పుడు అవసరమైతే.. అప్పుడు సహాయ శిబిరాలను హడావుడిగా ఏర్పాటు చేసుకునే పరిస్థితికి స్వస్తి చెప్పాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వాతావరణ హెచ్చరికలు వచ్చినప్పట్నుంచి పునరావాస శిబిరాలను సిద్దం చేసుకోవాలని చెప్పడమే కాకుండా.. వాటిని అమల్లో పెట్టేలా చేశారు సీఎం. బాధితులకు ఆహారం, వసతి కల్పించడంతోపాటు.. కావాల్సిన మందులను కూడా పునరావాసంలో అందుబాటులో ఉంచారు. ఇలాంటి ఏర్పాట్లను సిద్దం చేయడంతోపాటు.. పునరావాస కేంద్రాల్లోని పరిస్థితులను కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అలాగే వైద్య బృందాలను సిద్దం చేశారు. బాధితులకు అందించే నిత్యావసర వస్తువులను.. ఆర్థిక సాయాన్ని కూడా ముందుగానే ప్రభుత్వం సిద్దం చేసుకుంది. ఇక పునరావాస శిబిరాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు... తుఫాన్ వెలిశాక.. ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తీసుకురావడానికి కూడా ప్రణాళికలు సిద్దం చేసుకుంది. ఇక పంటనష్టం అంచనాలను కూడా త్వరితగతిన వేసి..కేంద్రానికి వీలైనంత త్వరగా నివేదికలు సమర్పించే వరకు పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణాళికలతో ప్రభుత్వం వ్యవహరించింది.

## ట్రంప్‌కి ఎదురుపడే ధైర్యం ప్రధానికి లేదు

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన వల్లే భారత్-పాకిస్తాన్‌ల మధ్య వివాదం ఆగిపోయిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చాలాసార్లు చెప్పుకున్నా.. ప్రధాని మోడీకి ఆయనకు ఎదురుపడే ధైర్యం లేదని అన్నారు. బీహార్ ఇప్పుడు పేపర్ లీకేజీలు, అధ్వాన్నమైన ఆరోగ్య సదుపాయాలకు పర్యాయపదంగా మారిందని అన్నారు.

## ప్రకాశం బ్యారేజ్ వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ

పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు మరికాసేపట్లో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, "కృష్ణా నదిలో వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో పరీవాహక ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదు. లోతట్టు ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు.



# మున్నేరు వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, ఎస్పీ రాజశేఖర్ బాబు

ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట

ముంధా తుఫాను కారణంగా తీవ్రంగా కురిసిన వర్షాలతో పైనుంచి ఉధృతంగా వస్తున్న వరదతో మున్నేరు ఉగ్రరూపం దాల్చింది. లింగాల కాజ్వేవే,పెనుగంచిప్రోలు కాజ్ వే లా పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండ టంతో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబులు పెనుగం చిప్రోలు వద్ద మున్నేరు వరద ఉధృతిని పరిశీ లించారు.

గురువారం పెనుగంచిప్రోలు వచ్చిన జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి మున్నేరు వరద ఉధృతిని పరిశీలించారు. కాజ్వేపైనుంచి వాహనాల రాకపోకలను నిలిపి వేయాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో బాలకృష్ణ, నందిగామ ఏసిపి తిలక్, పెనుగంచిప్రోలు తాసిల్దార్ శాంతి లక్ష్మి, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# తువ్వ కాలువ గండ్లను పూడ్చకపోవడం వల్లనే రైతులకు అపారమైన నష్టం



**వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పెనుగంచిప్రోలు మునేరు వద్ద జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ, విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు లను మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్ఆర్ సీపీ శ్రేణులు**

ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట

దువ్వ కాలువ కండ్లను పూర్చక పోవడం వలనే రైతులకు అపార నష్టం కలిగిందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబులను మర్యాదపూర్వకంగా కలిసి రైతులను ఆదుకోవా లని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపెనుగంచిప్రోలు మండల పరిధిలోని ముచ్చింతాల, అనిగండ్లపాడు, గుమ్మడిదుర్రు, వెల్దుర్తిపాడు గ్రామాల పరిధిలో గల తువ్వ కాలువ గత సంవత్సవం ఆగస్ట్ నెలలో వచ్చిన వరదలకు కోతకు గురై 45 చోట్ల గండి పడి పొలాలపై ఇసుక మేట వేసిన సంగతి తెలిసినదే, ఈ తువ్వ కాలువ గండ్లను ఇప్పటివరకు పూడ్చకపోవడం వల్లనే రైతులకు అపారమైన నష్టం వాటిల్లుతుందని వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. గురువారం పెనుగంచి ప్రోలు గ్రామంలో మునేరు వరద ప్రవాహ ప్రాంతా లను ఆయన స్థానిక వైయస్ఆర్ సీపీ నాయకులతో



కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా పెనుగంచిప్రోలు మునేరు వద్ద ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ, విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు లను వైయస్ఆర్ సీపీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు._ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తువ్వ కాలువ గండ్లను పూడ్చమని గతంలో కూటమి ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే లేడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తువ్వ కాలువ గండ్లను ఇప్పటికీ పూడ్చకపోవడం వల్లనే రైతులు నష్టపోతున్నారని అన్నారు. గత డిసెంబర్ నెలలో మచిలీపట్నంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పెనుగంచి ప్రోలు మండల జడ్పీటీసీ, ఎంపీపీ లు తువ్వ కాలువ సమస్య ను ప్రస్తావించగా సాక్షాత్తు ఏపీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారు రానున్న 2 నెలల్లో తువ్వ కాలువ గండ్లు పుడుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటికి సంవత్సరం కావొస్తున్న కూటమి ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైన తువ్వ కాలువ గండ్లను పూడ్చి రైతులను ఆదుకోవా లని, అదేవిధంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో మెంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి, మిర్చి, పత్తి పంటల రైతాంగాన్ని ఆదుకోవాలని అధికారులను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎం.పీ.పీ ల సంఘం అధ్యక్షులు మార్కపూడి గాంధీ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోనంగి ముక్కంటి , నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు డేంరగుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య, బొజ్జ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫానుకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**రబీ సీజన్ ప్రారంభమైన ఇప్పటికీ రైతులకు సబ్సిడీ శనగలు ఇవ్వలేదు**
**హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం**
**ప్రజాసమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం**
**ప్రజాదర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి**

ప్రజాభూమి పులివెందుల

మొంథాతుఫానుకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని,రబీ సీజన్ ప్రారంభమై న ఇప్పటికీ సబ్సిడీ కింద రైతులకు బుడ్డ శనగలు పంపిణీ చేయలేదని, రాష్ట్రంలో అన్నదాత ఆర్తనా దాలు ఎక్కువ య్యాయని, నిరుద్యోగ భృతి కోసం నిరు ద్యోగులు ఎదురుచూస్తున్నారని, కూటమి ప్రభు త్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిఅ న్నారు. గురువారం ఆయన జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజను మొదలైన రైతులకు సబ్సిడీ కింద బుడ్డ శనగ విత్తనాలు ప్రభుత్వం ఇంతవరకు అందజేయలేదని, వెంటనే బుడ్డ శనగ విత్తనాలు సబ్సిడీ కింద రైతు లకు అందజే యాల న్నారు. వర్షాలు తెరపై ఇవ్వడం తో రైతులు దుక్కులు దున్ని విత్తనాల కోసం ఎదురుచూస్తున్నా రు అన్నారు. రాష్ట్రంలో అన్నదా త ఆర్తనాదాలు ఎక్కువయ్యాయని, కూటమి ప్రభుత్వం రైతన్నను పట్టించుకోవడం లేదని, పండించిన పంటకు గిట్టు బాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. ఎర్ర గడ్డలు, చీని, టమోటా రైతులు పెట్టిన పెట్టుబడు లు కూడా రావ దంలేదని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం పట్టించుకో లేదని ఆయన అన్నారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చడం లో విఫలమైందన్నారు. నిరుద్యో గులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూ స్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 17నెలలు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో విఫల మైందన్నారు. అంతకు ముం దుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతి పత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్య లను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికా రులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.



# మా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మేమే స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నాం

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే విద్యార్థులు చాలా నష్టపోతాం

వైకాపా పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



వైకాపా అధినేత మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల మున్సిపాలిటీ డిగ్రీ కాలేజీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్ర మాన్ని వైయస్సార్సీపి పులివెందుల నియోజక వర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభా గం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి ల ఆధ్వర్యం లో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డిగ్రీ కాలేజీ లో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి వివరించి వారితో స్వచ్ఛందంగా సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుం దన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుంద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల కలల్ని ముంచేసిన తుఫాను

– ప్రభుత్వం నిద్రలోనేనా?

ప్రజాభూమి తొండూరు:



తుఫాను దెబ్బతో ఉల్లి రైతుల ఆశలు నీరైపోయిన కథతొండూరు మండ లంలోని ఉడవగండ్ల, సంతకోవూరు, ఇనగలూరు, కృష్ణంగారిపల్లె ప్రాంతాల రైతులు ఈసారి ప్రకృతి పీడనతో కుంగిపోయారు. గిట్టుబా టు ధర లేకపోయినా శ్రమించి పంట సాగు చేసిన ఉల్లి రైతుల ఆశలపై తుఫాను వర్షం నీరు చల్లింది. ఎకరానికి దాదాపు లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి, మధ్యలో ఆపలేక కష్టపడి పండించిన పంట నీళ్ల పాలైంది.గతంలో ప్రభుత్వం క్వింటాకు ₹1200 మద్దతు ధర ప్రకటించినా, జిల్లాలో ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో రైతులు అప్పుల్లో కూరుకుపోయి, తమ పెట్టుబడి తిరిగి రాని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. "ఇక మాకు మిగిలింది ఆత్మహత్యలే" అంటూ రైతులు వేదన వ్యక్తం చేస్తున్నారు.సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ —"ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని, నష్టపోయిన ఉల్లి రైతులకు ఎకరానికి లక్ష రూపా యల పంట నష్టం పరిహారం ప్రకటిం చాలి.



లేనిపక్షంలో సచివాలయం ముందు రైతులతో ఆందోళన చేపడతాం," అని హెచ్చరించారు. ప్రకృతి వైపరీత్యాలతో బాధప డుతున్న రైతుల పట్ల ప్రభుత్వం కనీసం కనికరం చూపాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.

# మునేరు వరద నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు చర్యలు తీసుకున్నాం

**- ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి & రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**
**- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, వసంత వెంకట కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్యలతో కలసి మునేరు పరిశీలన**
**- అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**
**- ప్రజలకు ఇబ్బందిలేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడి**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



మునేరుకు వరద ఉధృతి పెరుగుతున్నందున ఆస్తి ప్రాణ, నష్టాలు సంభవించకుండా అన్ని చర్యలు చేపట్టామని ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు & రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. గురువారం సాయంత్రం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ లతో కలసి కీసర బ్రిడ్జి వద్ద మునేరు ప్రవాహాన్ని పరిశీలించారు. వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున పరిసర గ్రామాలు.. ముఖ్యంగా కీసర, పెండ్యాల, ఎస్. అమరవరం, వేములపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ గ్రామాల్లో ఇప్పటికే పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. వరద కారణంగా ఆస్తి, ప్రాణనష్టాలు సంభవించకుండా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్ని చర్యలు చేపట్టారని, యంత్రాంగమంతా సన్నద్ధంగా ఉందని చెప్పారు. మొంథా తుపానును సమష్టి కృషితో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని.. తెలంగాణలో కురిసిన వర్షాల వల్ల దిగువకు వరదనీరు పోటెత్తుతోందని.. ముందస్తు జాగ్రత్తలతో ప్రజలకు ఇబ్బందిలేకుండా చూస్తున్నామని వివరించారు.ఈ కార్యక్ర మంలో కంచికచర్ల తహశీల్దార్ నరసింహారావు, డి.ఎస్.పి తిలక్, మండల వ్యవసాయ అధికారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలంపల్లి డ్యామును పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలకు అధికారులకు ఆదేశాలు

ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట

థా తుఫాన్ ప్రభావంతో మున్నేరు వరద ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో, జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పోలంపల్లి వద్ద మున్నేరు డ్యామ్‌ను కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ, వరద ప్రభావం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికా రులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. డ్యామ్ పైభాగంలో చిన్న బొంగ పడి కాల్వలోకి నీరు చేరుతున్న విషయాన్ని గమ నించిన స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు రైతులతో కలిసి ముందుగానే ట్రాక్టర్లు, జేసిబి లతో మట్టి తోలించి పూడ్చడం పట్ల ఎమ్మెల్యే



రాజగోపాల్ వారిని అభినందించారు.దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న మిరప ,పత్తితోటలను పరిశీలించి రైతులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలోని జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామ రైతులకు చెందిన 350 ఎకరాల పత్తి మరియు 100 ఎకరాల మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతిన్న అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ పరిశీలించారు. ప్రభుత్వ



నుండి అన్ని రకాలుగా సహాయ సహకా రాలు అందిస్తామని హామీ ఇచ్చారు.పెను గంచిప్రోలు కాజ్వే వద్ద వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ మొం థా తుఫాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రం లో కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చిన వరద ల కారణంగా పెనుగంచిప్రోలు గ్రామ పరిధి లోని మున్నేరు బ్రిడ్జి పై నుండి వరద ప్రవాహం ప్రవహిస్తూ ఉండటంతో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అధికారులతో కలిసి పరిశీలించారు. బ్రిడ్జి పైనుండి రాకపోకలను నిలిపివేసి అన్ని జాగ్రత్తలు తీసుకోవా లని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగు దేశం పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం లో అయ్యప్ప స్వామి భక్తులకు బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్, రాజేశ్వరి లు మధ్యాహ్నం బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గురు ప్రసాద్ ను దుశాలవాతో ఘనంగా సత్కరించారు. ముందు గా గురు ప్రసాద్ దంపతులు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాల ధరించిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కార్తీక మాసంలో కఠిన దీక్ష చేస్తున్న అయ్యప్ప,శివమాల ధరించిన భక్తులకు బిక్ష ఏర్పాటు చేయడం తమ అదృష్టంగా భావిస్తు న్నానని ఆయన తెలిపారు. అలాగే మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయం, పార్నపల్లి రోడ్డు లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయాలలో తుమ్మలపల్లె గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి కుమారుడు హేమంత్ రెడ్డి అయ్యప్ప, శివ భక్తులకు రాత్రి అల్పాహార భిక్ష ఏర్పాటు చేశారు.

# మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించిన పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్


ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలో 14 వ వార్డులోని కొత్త కుమ్మరి వీధిలో మోటర్ కాలిపోయి వార్డులోని ప్రజలకు నీటిసమస్య ఎక్కువ ఉండడంతో వార్డులోని ప్రజలు మేజర్ పంచాయతీ సర్పంచ్ య న మల సుధాకర్ దృష్టికి తీసుకు రావడంతో ఆయన వెంటనే స్పందించి కొత్త మోటరు కొత్త పంపు తెప్పించి నీటి సరఫరా పునరుద్ధించాడు, వార్డులోని ప్రతి కులాయికి నీరు రావడంతో,,సర్పంచ్ సుధాకర్ కివార్డులోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రజలు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

# నేడు మహాలక్ష్మి ఆలయంలో లక్ష దీపోత్సవం

ప్రజాభూమి,పులివెందుల



నేడు కొత్త ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వెలసిన శ్రీ చక్ర సహిత శ్రీ మహాలక్ష్మి దేవస్థానం లక్ష దీపోత్స వం కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు శ్రీ మహా లక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలియ జేశారు. శ్రీ మహాలక్ష్మి ఆలయంలో కార్తీక మాసం రెండవ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించను న్నామ ని, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని వారు కోరారు అలాగే భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- ఎన్ఎస్ఎస్ అధికారి డా.రవికుమార్

ప్రజాభూమి, వేంపల్లె

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ పరిపాలన అధి కారి, ఎన్ఎస్ఎస్ 7 విభాగం అధి కారి డా.రవికుమార్ పిలుపు నిచ్చారు. గురువారం మండ లంలోని ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి, చింతలమ డుగుపల్లి గ్రామాల్లో ప్రత్యేక



శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాల ద్వారా ప్రజల్లో సామాజిక బాధ్యతలు, వివిధ అంశాలపై చైతన్యం కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పకృతిలోని ప్రతి ఒక్కటి మానవ జీవితానికి ఒక అంతర్భాగమని, వీటిని సంరక్షించినప్పుడే భావితరాలకు ఉపయోగకరం ఏర్పడుతుందన్నారు. అలాగే మహిళా సాధికారత తోనే దేశాభివృద్ధి సాధిస్తుందని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాల అధికారులు రత్నకుమారి, కోనప్ప, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రజాభూమి


ఏలూరు, పశ్చిమగోదావరి
శుక్రవారం, అక్టోబరు 31, 2025




## గుంటుపల్లి బౌద్ధారామాల వద్ద వరద నీటి ప్రవాహం

### – ఆర్కియాలజీ శాఖ- తక్షణ చర్య అవసరం!

ప్రజాభూమి, కామవరపుకోట



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గుంటుపల్లి బౌద్ధారామాలకు ప్రమాదం పొంచి ఉందని పరిసర ప్రాంత ప్రజలు వాపోతున్నారు. కామవరపుకోట మండలంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గుంటుపల్లి బౌద్ధారామాల వద్ద ఇప్పుడు ప్రమాద సూచనలు కనిపిస్తున్నాయి.కొండ పైకి ఎక్కే మెట్ల మార్గంలో వరద నీరు ప్రవహిస్తూ ఉండటంతో పర్యాటకులు, భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం ఆ నీరు రాయి మీదుగా ప్రవహిస్తోందా లేక రాళ్ల మధ్య సందులు ఏర్పడి వస్తోందా అనేది ఇంకా స్పష్టంగా తెలియడం లేదు. ఏకధాటిగా గతవారం పది రోజుల నుండి పేరు పైభాగం నుండి దిగు ప్రాంతానికి ఉరుకుల పరుగుల పెడుతుంది. పర్యాటకులను ఆకర్షించు చేస్తుంది. ఈ నేపథ్యంలోనే ప్రమాదం పొంచి ఉందని పర్యాటకులలో భయం అవుతుంది. కార్తీకమాసం సందర్భంగా భక్తుల రద్దీ విపరీతంగా పెరుగుతుంది. పెరుగుతున్న తరుణంలో ప్రమాదములు ఏమైనా జరుగుతాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్కియాలజీ డిపార్ట్మెంట్, జిల్లాస్థాయి అధికారులు తక్షణమే స్పందించిఅవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. మొదటివారం వర్షార్పణం ఇవ్వడంతో పర్యాటకులు రెండోవారంపై మక్కువ చూపుతున్నారు. ఏది ఏమైనా బౌద్ధారామాల వద్ద పర్యాటకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో స్వాములు గుడికి వెళ్లి రావాలి!

-28వ రోజుకు చేరుకున్న బిక్షాలు-ఎంపీపీ మద్ది పోటీ సుబ్బలక్ష్మి, నాగేశ్వరరావు

ప్రజాభూమి, కామవరపుకోట



స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి ఆలయానికి వెళ్లి రావాలని మాజీ ఎంపీపీ మద్ది పోటి సుబ్బ లక్ష్మి నాగేశ్వరావు దంపతులన్నారు. కామవరపు కోట శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి ఆలయంలో శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న భిక్షా కార్యక్రమాలు గురువారం నాటికి 28వ రోజుకు చేరుకున్నాయి. 28వ రోజు బిక్షలను కామవరపుకోట మండలం మాజీ ఎంపీపీ మద్ది పోటి సుబ్బలక్ష్మి నాగేశ్వరరావు దంపతులు మరియు కలివేపాక శ్రీను గురు స్వాముల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దంపతులు స్వాములు వడ్డన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డన చేశారు. ఈ సందర్భంగా మద్ది పోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మాల ధారణ చేసిన స్వాములకు భిక్షలు ఏర్పాటు చేయటం పూర్వజన్మ సుకృతం అన్నారు. గతంలో మాల ధారణ చేసిన స్వాములు బిక్షలకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారని, కావున అప్పట్లో మాల ధారణ చేసిన స్వాముల సంఖ్య తక్కువగా ఉండేది గుర్తు చేశారు. కానీ అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో భిక్షలు ఏర్పాటు చేసిన( 9వ వార్షికోత్సవం ) నాటి నుండి ప్రతి ఏటా కామవరపుకోట పరిసర ప్రాంతాల్లో మాల ధారణ చేసిన స్వాముల సంఖ్య పెరుగుతుందన్నారు. దీనికి కారకులైన అన్నదాన కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి అన్నదాన కమిటీలో తాను కూడా సభ్యుడు అయినందుకు సంతోషకరంగా ఉందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కలివేపాక శ్రీను గురు స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న గున్నేరు వాగు!

### చుట్టుపక్కల ప్రాంత వాసులను అప్రమత్తం చేసిన పోలీసులు!

ప్రజాభూమి, కామవరపుకోట



చుట్టుపక్కల ప్రాంతాల వాసులను తడికలపూడి పోలీసులు అప్రమత్తం చేసి ఏ దంతో ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేసినట్లు అయింది.పొంగిపొర్లుతున్న గు న్నేరు వాగు-రక్షణ చర్యల్లో ఎస్సై చిన్నా రావు కామవరపుకోట మండలం కళ్లచె రువు సమీపంలోని గుండేరు వాగు ఈరో జు ఉధృతంగా ప్రవహిస్తోంది. మొంథా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకుగుంటుపల్లి, జీలకర్రగూడెం, కంఠమనేనివారిగూడెం, కొల్లివారిగూడెం గ్రామాల చెరువులు పూర్తిగా నిండిపోయాయి. చెరువుల పొంగిపొర్లడంతో వరద నీరు కేవీస్ రామవరం, గట్లవారిగూడెం, కళ్లచెరువు గ్రామాల వద్దకు చేరి గుండేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నీటి మట్టం పెరగడంతో స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.తడికలపూడి ఎస్ఐ చెన్నరావు సచివాలయ సిబ్బందితో కలిసి ప్రాంతాన్ని పర్యవేక్షిస్తున్నారు.

## ఐవిఎఫ్ రాష్ట్ర గౌరవ సలహాదారునిగా అంబికా రాజా నియామకం..

**అంబికా భవన్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు..**



ప్రజాభూమి ఏలూరు

ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, అంబికా గ్రూప్ సంస్థల డైరెక్టర్ అంబికా రాజా ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారునిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాస్ రావు ఆయనకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక అంబికా భవన్ లో గురువారం ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు అంబికా రాజా ని అభినందించి పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ అంబికా రాజా ఆర్యవైశ్యుల అభివృద్ధికి చేస్తున్న కృషికి దక్కిన గుర్తింపని పేర్కొన్నారు. అంబికా రాజా గారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి, ఆర్యవైశ్యులకు విశేష సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి ఓలేటిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా , పలువురు జనసేన నాయకులు, ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు



మొంథా తుఫాన్ ప్రభావంతో ఏలూరు పరిసర ప్రాంతాలు వరద ముప్పు చుట్టుముట్టిన నేపథ్యంలో బాధిత ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వరద ప్రభావిత ప్రాంతాల్లోని 47 డివిజన్ లో బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా ఇళ్లను విడిచి పునరావాస కేంద్రాలకు తరలించబడిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి బాధితునికి ₹1000 నగదు సహాయంతో పాటు బియ్యం, కూరగాయలు, నూనె, కొవ్వొత్తులు, తాగునీరు, మందులు వంటి నిత్యావసర సరుకులు అందజేస్తున్నట్లు తెలిపారు.ప్రజల ప్రాణ రక్షణే ప్రాధాన్యమని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని ఆయన అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన సహాయం అందించేందుకు అన్ని విభాగాలు కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు.

## కార్తీక మాస ప్రత్యేక అలంకరణలు





ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

పాలకొల్లు పట్టణం లో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం గురు వారం క్షీర రామలింగేశ్వర స్వామి వారు, పార్వతి దేవి అమ్మ వారు లను కార్తీమాసం తొమ్మిదో రోజు సంద ర్భంగా ప్రత్యేక అలంకారంలో భక్తుల కు దర్శనమిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్య లో స్వామి, అమ్మ వార్ల ను దర్శించు కున్నారు.

## రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలి

### ఆదివాసి గిరిజన సంఘం



ప్రజాభూమి,బుట్టాయగూడెం

రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక పత్రికలకు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రంపచోడవరం., చింతూరు డివిజన్, పోలవరం నియోజకవర్గం కలిపి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటుపై ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ. ఉపాధ్యక్షుడు పోలోజు నాగేశ్వరావు కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరుకు 180 కిలోమీటర్లు దూరం వస్తుందని. దీని దృష్టిలో పెట్టుకొని రంపచోడవరం చింతూరు డివిజన్ పోలవరం నియోజకవర్గాలు కలిపి రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసి ఉన్నారని. ఎన్నికలు హామీలు భాగంగా రంపచోడవరం కేంద్రంగా జిల్లా చేయాలని ఏజెన్సీ ప్రాంతం గిరిజనులు కోరుకుంటున్నారని చెప్పారు. ప్రజల ప్రజల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని రంపచోడవరం కేంద్రంగా మరో గిరిజన జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత సమస్యలు. ఏజెన్సీ ప్రాంత చట్టాలు రక్షణకై ఉండాలన్నా కూడా గిరిజనకు ప్రత్యేక జిల్లా అనేది అవసరమని గుర్తించాలని కోరారు. గత ప్రభుత్వం జిల్లా పునర్విభజన లో జరిగిన పొరపాట్లను సరిదిద్దు భాగంగా జరుగుతున్న జిల్లాల పెట్టుకుని రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు ప్రయత్నం చేయాలని కోరారు.

## రోడ్లు వేయండి మహాప్రభూ!

### జంగారెడ్డిగూడెం రూరల్ రోడ్ల అద్వానస్థితి ప్రజల విన్నపం

ప్రజాభూమి ప్రతినిధి జంగారెడ్డి



గూడెం పట్నంలోని మరియు మండల పరిధిలో రోడ్ల పరిస్థితి రోజురోజుకు అధ్వానంగా మారిపోతోంది రహదారులు గుంతలతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుప్రజలు పలుమార్లు తమ శాసనసభ్యులను రోడ్లు వేయండి మహాప్రభూ అంటూ విన్నవించినా స్పందన లభించకపోవడంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు ఇక ఇప్పుడు ప్రజలు పార్లమెంట్ సభ్యులవైపు మొగ్గుతున్నారుఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్ట మహేష్ స్వయంగా జంగారెడ్డిగూడెం రూరల్ ప్రాంతంలోని రోడ్లను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఇటీవల కాలంలో యూట్యూబర్లు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో సమావేశం నిర్వహించిన పుట్ట మహేష్ వారు ఇప్పుడు ప్రజల రోడ్ల సమస్యలపైనా దృష్టి సారించాలని స్థానికులు ఆశిస్తున్నారురహదారుల మరమ్మతులు చేసి ప్రజల రాకపోకలు సులభతరం చేయాలని జంగారెడ్డిగూడెం ప్రజలు ఏకస్వరంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

## అన్నదాతకు నష్టాలను మిగిల్చిన మొంథా..

**ఆహార పంటలకు ఎకరాకు రూ. 25 వేలు,ఉద్యాన, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు నష్ట పరిహారం చెల్లించాలి**

**పంట నష్టాల నమోదులో కౌలు రైతుల పేర్లునే నమోదు చేయాలి**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్.**



ప్రజాభూమి పెదపాడు ప్రతినిధి

మొంథా తుఫాను అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని, పంట నష్టాల నమోదు నిబంధనలు సడలించి వాస్తవ సాగుదారుల పేర్లను నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం పెదపాడు మండలంలోని వట్లూరు, పెదపాడు గ్రామాలలో పర్యటించి పంట నష్టాలను పరిశీలించారు. తాలు గింజలు తయారయ్యి దిగుబడులు తగ్గిపోతాయంటూ కౌలు రైతులు రైతు సంఘం నాయకులు ముందు వాపోయారు. తమను ఆదుకోకపోతే ఆత్మహత్యరే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ పంటలకు ఏ మేరకు నష్టం జరిగితే ఆ మేరకు పంట నష్టాలు నమోదు చేయాలని కోరారు. ఎన్యుమరేషన్ కు ప్రభుత్వం వెంటనే ఆదేశాలు జారీ చేయాలని, పంట నష్టాల నమోదు నిబంధనలు సడలించాలని కోరారు. కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. సిసిఆర్ సి కార్డులు, ఈ క్రాప్ తో నిమిత్తం లేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ఆధారంగా పంట నష్టాల నమోదులో కౌలు రైతుల పేర్లను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత నష్టాలను పరిశీలిస్తే కోత ఖర్చు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఆహార పంటలకు ఎకరాకు రూ. 25 వేలు,ఉద్యాన, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఉచిత పంటల బీమా పథకం అమలు చేసి, ప్రీమి యం చెల్లింపు నిమిత్తం లేకుండా పంటల బీమా నష్టపరిహారం అందించాలని కోరారు. తుఫాను వలన పంటల దెబ్బతిని నష్టపోయిన అన్నదాతలను అన్ని విధాల ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తుమ్మల ధన కోటేశ్వరరావు, కొమ్మన సాంబశివరావు, యాదాల అబ్రహం, నేర్సు కొండలరావు, నందివాడ స్వామి, పి. నాని, జి.కృష్ణారావు, చలమాల మంగేశ్వరరావు, పల్నాటి బాలు, జి.తంబి, పి. కిషోర్,పి.అగస్తిన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్సిపి జిల్లా నేత ఆళ్ల సతీష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:

వైఎస్ఆర్సిపి జిల్లా నేత ఆళ్ల సతీష్ చౌదరి పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి, రాష్ట్ర మాజీమంత్రి చెరుకువాడ రంగనాథరాజు ,పార్టీ సీనియర్ నేత కొఠారు రామచంద్రరావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. దెందులూరు నియోజకవర్గంతో పాటు చింతలపూడి ,ఏలూరు ,కైకలూరు, ఉంగుటూరు నియోజక వర్గం వైఎస్ఆర్సిపి జడ్పిటిసి, ఎంపీపీ ,ఎంపీటీసీ, సర్పంచ్ కోపరేటివ్ సొసైటీ చైర్మన్లు వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు విద్య, వైద్య ,ఆధ్యాత్మిక సేవ రంగాల ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## మడకశిర ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి!

### బహిరంగంగా హిందువులకు క్షమాపణ చెప్పాలి!

### వెంటనే టీటీడీ సభ్యత్వానికి రాజీనామా చేయాలి!

ప్రజాభూమి, జీలుగుమిల్లి

యావత్ సభ్య సమాజం తలదించుకునే విధంగా భగవద్గీత పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన మటుకు సెల్లు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు హిందువులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లమోతు లక్ష్మణ ఆధ్వర్యంలో జీలుగుమిల్లి జగదాంబ ఆలయం వద్ద ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సాక్షాత్తు హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి సాక్షిగా సనాతనం పైన ఆయన దండెత్తరు. సనాతన మూలాలు పైన, భగవద్గీత మీద ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన కోరారు. సనాతనం మీద ఆయనకు గౌరవం లేని పక్షంలో తిరుమల తిరుపతి దేవస్థానములు ఆయన సభ్యులుగా కొనసాగడం చాలా ప్రమాదకరమైన ఆయన అన్నారు. తక్షణమే తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యత్వానికి రాజీనామా చేసి, వైదెలుగాలని ఆయన డిమాండ్ చేశారు. భవద్గీత ఏ ఒక్కరిగా కాదని యావత్ హిందూ సమాజం అని ఆయన అన్నారు. భవద్గీత పుట్టుపూర్వోత్తరాలు తెలియకుండగా గౌరవ శాసనసభ్యులు అలా మాట్లాడటం శాసనసభ్యునికి సభ్యత్వానికి దిగజార్చే విధంగా ఉందని అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బ తినకుండా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలను తక్షణమే సంహరించుకోవాలని ఆయన అన్నారు. జగదాంబ అమ్మవారిని వేడుకుంటూ బుద్ధి ప్రసాదించి, బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరుకున్నారు. శ్యామల ప్రసాద్ రెడ్డి, రేపాక గోపాలరావు, దారా మధు, కక్కిరాల మురళి, పులి గళ్ళ దుర్గాప్రసాద్, పులిగల అనంతలక్ష్మి, లక్ష్మీపతి, ఎన్ హరీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుజాతీయ ఐక్యత దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు



పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు ముందస్తుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో చురుకుగా పాల్గొని భారతీయల హృదయాలలో ఒక ఆదర్శమూర్తిగా . మహా మేధావిగా. సహనశీలిగా. శాంతికాముకుడు గా . ఎంతటి విపత్తు వచ్చిన కొంచెం కూడా చెల్లించక ఆత్మవిశ్వాసంతో మనోధై ర్యంతో ముందుకు సాగి ఆ సమస్యను ఎదుర్కొనే మహా మేధావి సర్దార్ వల్లభాయ్ పటేల్ అనీ. 1875 సంవత్సరం అక్టోబర్ 31న గుజరాత్ లో జన్మించాడని. ఆర్థిక స్తోమత లేక స్నేహితుల వద్ద పుస్తకాలు తీసుకుని చదివేవాడనీ. స్వాతంత్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి హోం శాఖ మంత్రిగా పనిచేసే అనేక స్వదేశీయ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసినా డు. ఎంత గొప్ప విజయాలను సాధించడానికి ఇతడు ఉపయోగించిన గొప్ప ఆయుధం ధైర్యం. అందుకే ఈయనను ఉక్కుమనిషి అని పిలుస్తారని. ధైర్యంగా ముందుకు వెళుతుంటే ఎంతటి గొప్ప కష్టమైనా మనకు తలవంచుతుందని ఈయన జీవితం నేర్పుతుందని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించాము. భారత్ మాతాకీ జై.. అనే నినాదాలతో విద్యార్థులు హోరెత్తించారు. జాతీయ పతాకానికి వందనం సమర్పించారు విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు పంచడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. టీ. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాద స్థాయిలో ప్రవహించిన వాగులు

### రాకపోకలను నియంత్రించిన అధికారులు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



మొంథా తుఫాను కారణంగా బుధవారం రాత్రి మండలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా బుట్టాయగూడెం–కన్నాపురం (పడమర కాలువ), కన్నాపురం–పోలవరం(తూర్పు కాలువ) మధ్య ఉన్న కొండ కాలువలు ఉధృతంగా, ప్రమాదకర స్థాయిలో ప్రవహించాయి. దీనితో కోట రామచంద్రపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్ ప్రజల భద్రత దృష్ట్యా రెవెన్యూ, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో వాగులపై రాకపోకలను నియంత్రించారు. వాగుల వద్ద పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ, సంబంధిత విభాగాలతో సమన్వయం చేస్తూ, కొండ కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్న దృష్ట్యా వాహనాల రాకపోకలను పర్యవేక్షించారు. ప్రజలు జాగ్రత్తగా ఉండి, అధికారులు ఇచ్చే సూచనలను పాటించాల్సిందిగా సూచించారు. పిఓ తోపాటు గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎమ్మార్వో, ఎస్సై దుర్గా మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వాగుల వద్ద పరిస్థితిని సమీక్షించిన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు కొండ వాగులు పొంగి, ప్రవహించాయి. ఏజెన్సీ ప్రాంతంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు ప్రధాన రహదారులపై ఉన్న కల్వర్టులు, చిన్న వంతెనల పై నుండి కొండవాగులు ప్రమాదకరస్థాయిలో ప్రవహించాయి. పరిస్థితిని తెలుసుకున్న రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మోతెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, పోలీసు,రెవెన్యూ అధికారులతో పాటు పార్టీ నాయకుల, కార్యకర్తల సహకారంతో వాగులు వద్ద రాకపోకలను పర్యవేక్షించారు. రహదారుల పై పడిన చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రమాదభరితంగా మారిన వాగులను దాటువద్దని ప్రయాణికులను హెచ్చరిస్తూ, వాగులు వద్ద ప్రయాణికుల రాకపోకలను నియంత్రించారు.

## మొంథా తుఫాన్ సహాయ చర్యల్లో పాల్గొన్న అధికారులకు, నాయకులకు ఎంపీ అభినందనలు

**సమష్టి కృషితో నష్టాన్ని తగ్గించగలిగాం.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**తుఫాన్ సహాయ చర్యల్లో పాల్గొన్న ప్రభుత్వ సిబ్బంది, పార్టీల నాయకులు అందరికీ అభినందనలు**

**కలెక్టర్ నుంచి గ్రామ సచివాలయ సిబ్బంది వరకూ అప్రమత్తంగా వ్యవహరించడంతో నష్టం తగ్గింది**

ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



తుఫాన్ సహాయ చర్యల్లో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి, పార్టీ నేతలకు అభినందనలు తెలిపారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ప్రజలను, అధికారులను అప్రమత్తం చేస్తూ గత నాలుగు రోజులుగా జిల్లాలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈరోజు తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ..జిల్లా కలెక్టర్, ఎస్పీ దగ్గర నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల వరకూ అందరూ 24 గంటలూ పనిచేసి, ప్రజలకు సమాచారం అందించడంలో, సహాయ చర్యలు చేపట్టడంలో కీలక పాత్ర పోషించారన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ గారు దగ్గరుండి పర్యవేక్షించారని, అధికారులు, ప్రజాప్రతినిధులంతా కూడా క్షేత్ర స్థాయిలో సమష్టిగా పనిచేయడం వల్ల జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలందించి, నష్టాలు కలగకుండా చూడగలిగామన్నారు. సహాయం కోసం కొన్ని గ్రామాల నుంచి తనకు కూడా ఫోన్ కాల్స్ వచ్చాయని, వెంటనే అక్కడి అధికారులను, పార్టీ నాయకులను అప్రమత్తం చేసి బాధితులను ఆదుకోవడం తనకు సంతృప్తి కలిగించిందన్నారు. తాను ఏ సమయంలో ఫోన్ చేసినా, ఎక్కడకు వెళ్ళమన్నా వెళ్ళి సహాయ చర్యలు చేపట్టిన మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానన్నారు. ముఖ్యంగా ఈ మొంథా తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడంలో, సహాయక చర్యలు చేపట్టడంలో అందరూ సమష్టిగా, సమర్థవంతంగా పనిచేయడంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సైతం సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ..మొంథా తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులు



ఎంతో శ్రమించిన యంత్రాంగం, మరో రెండు రోజులు ఇదే స్ఫూర్తితో పని చేయాలన్న ఎంపీ, తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాలను పక్కాగా గుర్తించి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలన్నారు. తుఫాన్ సహాయక చర్యలలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి, గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, యువత సైతం సహాయక చర్యల్లో పాల్గొన్నారని, వారందరికీ కూడా మరోసారి అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ తెలిపారు.

## "మొంథా" తుఫాన పంట నష్టం అంచనాల రూపకల్పనపై జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సమీక్ష.

అమలాపురం ప్రజా భూమి ప్రతినిధి



మొంథా తుఫాన్ వల్ల పంట నష్టపోయిన వారికి తా త్కాలిక ఉపశమనంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం మరియు నిత్యవసర వస్తువులను రానున్న మూడు రోజులలో పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించా రు. గురువారం స్థానిక కలెక్ట రేట్ నందు జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి మొంథా తుఫాన్ ఉపశమన చర్యలు పంట నష్ట అంచనాలు రూపకల్పనపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పున రావాస కేంద్రాలలో నిత్యవసర వస్తువులైన ఉల్లిపాయలు బంగాళ దుంపలు కందిపప్పు, పామ్ ఆయిల్ పంచదార ప్యాక్ చేసి పంపిణీ చేయాలని 25 కేజీలు బియ్యం మాత్రం చౌక ధరల దుకాణాల వద్ద పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా గత ఐదు రోజులుగా చేపల వేట కోల్పోయిన మత్స్యకారులకు చేనేత రంగ కార్మికులకు 50 కేజీల చొప్పున బియ్యాన్ని ఈ పాస్ ఎనేబుల్ పద్ధతిలో ఉచితంగా సరఫరా చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా పునరావాస కేంద్రాలను ఆశ్రయం పొందిన వారు సుమారు 30 వేల మంది వరకు ఉన్నారని వీరందరికీ ఆర్థిక సహాయం కుటుంబానికి రూ 3 వేలు మించకుండా ఒంటరి వ్యక్తులకు వెయ్యి చొప్పున అందించాలన్నారు. తీర ప్రాంత వ్యాప్తంగా 45 గ్రామాలలో సుమారు 30 వేల మత్స్యకార కుటుంబాలకు 50 కేజీలు బియ్యం సంబంధిత మత్స్య అభివృద్ధికారుల జీవన భృతి కోల్పోయారనే ధ్రువీకరణతో అదేవిధంగా చేనేత జౌళిశాఖ ధ్రువీకరణతో చేనేత రంగ కార్మికులకు ఉచితంగా అందించాలన్నారు. మూడు రోజులలో తుఫాన్ ఉపశమన ప్రక్రియను సంబంధిత ప్రజాప్రతినిధుల భాగ స్వామ్యంతో ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఉపశమన పరిహారాలు అందించు ప్రక్రియలో స్థానిక తాసిల్దారు ఎంపీడీవో సమన్వయం సహ కారం పొంది పారదర్శకంగా బియ్యం నిత్య వసరాలు పంపిణీ చేయాలన్నారు. సముద్రపు తీర ప్రాంతంలో ఇతర జిల్లాల నుండి వలస వచ్చి తుఫాను మూలంగా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారుల జీవన భృతికి ఉచితంగా బియ్యం అందించాలన్నారు. వ్యవసాయ ఉద్యాన శాఖలు పంట నష్టాలను అంచనావేసి లెక్కించడానికి బృందాలను నియమించాలని ఆదేశించారు. పంట నష్ట అంచనాలు శాస్త్రయుక్తంగా వ్యవసాయ శాస్త్రజ్ఞుల నిబంధనలు పరిగణనలోకి తీసుకొని గణించాలన్నారు జిల్లావ్యాప్తంగా ప్రాథమిక అంచనాగా సుమారు 31 వేల ఎకరాలలో వరి పంట దెబ్బ తిందని గుర్తించినట్లు తెలిపారు రెవెన్యూ గ్రామ వ్యవసాయ సహాయకులు వ్యవసాయ అధికారులు శాస్త్రజ్ఞుల ద్వారా బృందాలు నియమించి పంట నష్ట అంచనాలను రూపొందిం చాలన్నారు. పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులు కౌలు దారులకు మాత్రమే పరిహారం అందేలా చూడాలన్నారు. తుఫాను నేపథ్యంలో పశుసంవర్ధక శాఖ 50% రాయితీతో పశుదాణా సరఫరా చేసేలా 800 టన్నులు సిద్ధం చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పశు వైద్యశాలల తుఫాన్ డామేజ్లను గణించాలన్నారు అలాగే పశు ఔషధాలను గణించాలన్నారు. మత్స్య శాఖ ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు జెట్టీలు, హర్బర్ల డామేజ్ లను గణించాలన్నారు. గృహ నిర్మాణ సంస్థ దెబ్బతిన్న గృహాల అంచనాలను లెక్కించాలని జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య విభాగం వారు సి పి డబ్ల్యూ ఎస్, సింగల్ విలేజ్ స్కీముల ఓవర్ హెడ్ ట్యాంకులు పైప్ లైన్లు, జనరేటర్లు వంటి నష్టాలను గణించాలన్నారు. పంచాయి తీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు డామేజ్ రోడ్లు వంతెనలు నిర్దేశిత ప్రొఫార్మాలో కిలోమీటర్ల వారీగా గణించాలన్నారు పాఠ శాల విద్యాశాఖ 47 పాఠశాలల్లో డ్యామేజీలను ఆటస్థలం కాం పౌండ్ వాల్ తో సహా ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఇంజనీర్ల ద్వారా అంచనాలు రూ పొందించాలన్నారు. అధికారులు తమ హెచ్ఓడీలకు జిల్లా కలెక్టర్ వారికి నివేదించే అంచనా లు ఒకే విధంగా ఎటువంటి వ్య త్యాసాలకు తావు లేకుండా సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఐదు రోజుల లో ఈ నివేదికలు రూపకల్పన చేసి సమర్పించాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కే మాధవి పి శ్రీకర్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు

## జ్యోతుల నవీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం నూతన కమిటీ

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జ గ్గ ం పే ట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ను జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు మీసాల చినబాబు ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులందరూ మర్యాదపూర్వంగా కలిశారు. వారిని జ్యోతుల నవీన్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, జగ్గంపేట మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు జీను పెద్దరాంబాబు,దవులూరి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు మారిశెట్టి రాధా, తులా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి తోలేటి సూర్యనారాయణ, కోశాధికారి భైరవ స్వామి, కార్యనిర్వాహక కార్యదర్శిపుర్రే సూరన్న, గేడ్డమూరి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

## జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో మండలానికి రెండు తాగునీటి పంపుసెట్లు వితరణ

కూనవరం ప్రజాభూమి ప్రతినిధి




మండలంలోని పంద్రాజు పల్లి గ్రామంలో బోరుగుంపు శబరి కొత్తగూడెం గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి ఉన్న కారణంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ టిడిపి చింతూరు మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ కి గ్రామస్తులు సమస్యను వివరించారు. తాను సానుకూలంగా స్పందిస్తూ శబరి కొత్తగూడెం బోరు గుంపు. పండరాజు పల్లి రెండు గ్రామాలకు 50 వేల రూపాయల విలువ గల రెండు బోరింగ్ హ్యాండిల్ సెట్లను గురువారం గ్రామస్తులకు ట్రస్ట్ సభ్యుల ద్వారా అందజేయడం జరిగింది. త్రాగునీటి సమస్య అగ్ని బాధితులకు వరద బాధిత నిర్వాసితులకు జమాల్ ఖాన్ ఎప్పుడు అండగా నిలిచి ఉంటారు. ప్రజల దాహార్తిని తీర్చుతూ ప్రకృతి వైపరీత్యాలనుండి బాధితులను ఆదుకుంటూ అపన్న హస్తం అందిస్తూ రోగులకు ఆయుర్వేదం ద్వారా ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ నిత్యం ప్రజా సేవలో అంకితమయ్యే వ్యక్తిగా విలీన మండలాల్లో ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఈ కార్యక్రమంలో చింతూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, ఎండి రియాజ్, పంద్రాజు పల్లి గ్రామస్తులు సోడే ముత్తయ్య కుడియం శేఖర్, తుష్టి రమేష్ లు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పన కార్యాలయం నందు ఈ నెల 31వ తేదీ న జాబ్ మేళా

అమలాపురం, ప్రజా భూమి ప్రతినిధి.

స్థానిక యువతకు పారిశ్రా మిక సేవా రంగాలలో ఉపాధి, ఉద్యో గావకాశాలను కల్పించే లక్ష్యంతో ఈ నెల 31వ తేదీ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి యీ వసంత లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రముఖ ప్రవేట్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పనే ధ్యేయంగా ఈనెల 31వ తేదీ ఉదయం 10:30 గం నుండి స్థానిక ఉపాధి కల్పనా కార్యాల యం నందు జాబ్ మేళా నిర్వ హించనున్నట్లు తెలిపారు. విద్యా ర్హతలు కలిగి ఆసక్తి గల అభ్యర్థులు తమ సర్టిఫికెట్ల, బయోడేటా జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కార్యాలయం, అమలాపురం నందు హాజరు కావలసినదిగా ఆమె స్పష్టం చేశారు సహాయం కొరకు 8978 905032 నెంబర్ సంప్రదించగలరన్నారు..ఈ మేళాలో ప్రైవేట్ రంగ సంస్థల్లోని అనేక ఖాళీల భర్తీకి నేరుగా ఇంటర్వ్యూ లు నిర్వహించబడతాయన్నారు.పదో తరగతి /ఐటిఐ, ఇంటర్మీ డియట్ / డిగ్రీ / ఐటీఐ / డిప్లొమా / బీటెక్ మరియు సమాన విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువత, యువతులు అర్హులన్నారు ఫ్రెషర్స్ మరియు అనుభ వజ్ఞులిద్దరూ పాల్గొన వచ్చునన్నారు.ప్రఖ్యాత ప్రైవేట్ సంస్థలు ప్రాతినిధ్యం వహించనున్నాయన్నారుఅభ్యర్థులు విద్యా ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, బయోడాటా మరియు ఆధార్ కార్డ్‌తో హాజరైఈ అవకాశాన్ని విని యోగించుకుని భవిష్యత్తుని ఉత్తమంగా తీర్చిదిద్దుకోగలరని ఆమె ఆకాంక్షించారు

## సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో తుఫాన్ కు నేలనంటిన వరిచేలు పరిశీలన

### రైతులు అధైర్య పడవద్దని సర్పంచ్ భరోసా.

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో గ్రామ రెవిన్యూ అధికారి నరహరశెట్టి సత్తిబాబు,పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, ఉద్యావన సహాయకారిణి గీతాశ్రీ,వార్డు సభ్యులు వీరబాబు, పాండురంగారావు,రెవిన్యూ సిబ్బంది తదితరులుతో కలిసి మొంథా తుఫాన్ వలన నీటమునిగి పాడైన గ్రామ



పరిధిలో పంటపొలాలను రాష్ట్ర ఎన్.డి.ఏ.కూటమి ప్రభుత్వం,వ్యవసాయ శాఖ వారి ఆదేశానుసారం పరిశీలించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందని,తదనుగుణంగాస్థానిక ఎంఎల్ఏ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారని కావున రైతులు ఆందోళన చెందనవసరం లేదని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు స్థానిక రైతులు,కౌలుదారులకు తెలియజేశారు.పంట నష్టపోయిన రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బంది సూచన మేరకు మీ పొలానికి సంబంధిత ఆధార కాపీలతో రైతు సేవాకేంద్రం వద్ద సంప్రదించాలని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు కౌలు రైతులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## నిర్వాసితులు కోరుకున్నచోటే పునరావాసం కల్పించాలి

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.



పోలవరం నిర్వాసితుల సమస్యలు, వడ్డీగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పోలవరం నిర్వాసితులు కోరుకున్నచోటే పునరావాసం కల్పించాలని, అలానే వడ్డీగూడెం పంచాయతీ పరిధిలో లోని బీసి కాలనీ కి సంబందించిన కుటుంబాలను ఆర్ అండ్ ఆర్ లో చేర్చి నష్టపరిహారం ఇవ్వాలని చింతూరులోని ఐటిడిఏ పీవో శుభమ్ నొక్వాల్ కు వడ్డిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ సోడి నరసమ్మ, వైస్ ఎంపీపీ ముత్యాల భవాని, ఈ సందర్భంగా ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులు కొంతమంది తిరువూరు పరిసర ప్రాంతం కోరుతున్నారని, మరి కొంతమంది నిర్వాసితులు తాడువాయి, మరియు కొయ్యలగూడెం పరిసర ప్రాంతాలు కోరుతున్నారని, మెజారిటీ నిర్వాసితులు కోరుకునే చోటన పునరావాసం కల్పించాలని, చాల మంది నిర్వశితులు కొయ్యలగూడెం పరిసర ప్రాంతం లో పునరావాసం కోరుకుంటున్నారని ఐటీడీఏ పిఓ నీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. ఈ సందర్భంగా స్పందించిన ప్రాజెక్టు అధికారి వారు కొయ్యలగూడెం పరిసర ప్రాంతంకి వెళ్లే వారి జాబితా రెడీ చేసుకొని ఉంచండి మేము అడిగిన్నప్పుడు మాకు ఇవ్వాలి అని అన్నారని తెలిపారు. మీకు అనువుగా ఉంటుంది అని మీరు భావిస్తే ఆ ప్రాంతంలో ప్రభుత్వం కొనే రేటుకు భూమి వస్తే కోరుకున్నచోట పునరావాసం ఇవ్వటానికి ప్రభుత్వం వారికీ ఎటువంటి అభ్యంతరం లేదని ప్రాజెక్టు అధికారి వారు తెలియజేశారని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు నాయకులు ముత్యాల గౌతం ప్రభాకర్, లొల్లా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వరి వంగడాలపై రైతులు దృష్టి సారించాలి

### మొంథా తుఫాన్ ప్రభావంతో రైతులకు 80 శాతం నష్టం

### ప్రకృతి వైపరీత్యాలు తట్టుకునే వంగడాల ఎంచుకోవాలి

### జూన్లో వరినాట్లు వేస్తే రబీలో ఇబ్బందులు తగ్గుతాయి

### మొంథా తుఫాన్తో రైతులకు అపార నష్టం

### మార్టేరు వరి పరిశోదన కేంద్ర డైరెక్టర్ సత్యనారాయణ.

కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.



ప్రతి రైతు నూతన వరి వంగడాలపై దృష్టి సారించి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సేద్యం చేయాలని మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్ర డైరెక్టర్ పీఎం సత్యనారాయణ కోరారు. ఈమేరకు గురువారం కాజులూరు మండల పరిధిలో మొంథాతుఫాన్ కారణంగా నేలనంటిన వరిచేలను నామవానిపాలెం ,కోలంక గ్రామాల్లో కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఎన్.విజయ కుమార్, మార్టేరు , పెద్దాపురం వరి పరిశోధన కేంద్రాల సైంటిస్టులతో కలిసి సంయుక్తంగా పరిశీలించారు. ఈసందర్భంగా మార్టేరు వరి పరిశోధన కేంద్ర డైరెక్టర్ సత్యనారాయణ స్థానిక రైతులతో మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావంతో రైతులకు అపారం నష్టం కలిగిందని అన్నారు. ఉభయగోదారి ప్రాంతాల్లో వరి అధిక దిగుబడిన సాధించే అవకాశం ఉందని అయితే వాతావరణ పరిస్థితులు తట్టుకునే వరి వంగడాలను తాము అందిస్తున్నామని పేర్కొన్నారు.గోదావరి కృష్ణా డెల్టాలో సుమారు ఐదు లక్షల 50వేల ఎకరాలలో నూతనంగా రూపొందించిన ఎంటియు 1318 రకాన్ని సాగు చేస్తున్నారన్నారు. ఉభయగోదావరి జిల్లాలో అధికంగా స్వర్ణ రకాల సాగు చేయడం వల్ల ప్రస్తుతం గింజ తోడుకునే దశలో ఉండడంతో అకాల వర్షాల కారణంగా కొద్ది రోజుల్లోనే పంట చేతికి వచ్చే సమయానికి తుఫాన్ ప్రభావంతో వరిచేలు నేలమట్టం అయ్యాయని అన్నారు.దీంతో సుమారు 75 శాతం నుండి 80 శాతం వరకు నష్టం కలిగిందన్నారు. స్థానిక అధికారులు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు వ్యవసాయ శాఖ కమిషనర్ సంయుక్తంగా రైతులకు అధిక ఆదాయం ఇచ్చే సన్న రకాలపై దృష్టి సారించి నూతన వంగడాల సృష్టించాలని కోరారన్నారు. ఈ ప్రాంతంలో అధిక దిగుబడిన సాధించే అవకాశం ఉందని ప్రతి రైతు నూతన వంగడాలపై దృష్టి సాధించి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సేద్యం చేయాలన్నారు. ప్రస్తుతం రైతులు ప్రకృతి వైపరీత్యాలుతో అధికంగా నష్టపోతున్నారన్నారు. ఈ ప్రకృతి వైపరీత్యాల నుండి తప్పించుకోవడానికి ప్రతి రైతు జూన్ నెలలో ఖరీఫ్ పనులు ప్రారంభించినట్లయితే నవంబర్ నెలలో కోతలు పూర్తవుతాయన్నారు. తదనంతరం రబీలో ఇబ్బందులు తగ్గుతాయని రైతులకు సూచించారు. ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలు తట్టుకునే విత్తనాలను ఎంచుకోవాలని ఈసందర్భంగా సూచించారు.ఈ పరిశీలనలో మార్టేరు వరి పరిశోధన కేంద్ర డాక్టర్ శ్రీనివాస్ , వరి పరిశోధన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గిరిజా రాణి, డాక్టర్ దయల్ ప్రసాద్ బాబు , డాక్టర్ సీతారాం శర్మ , డాక్టర్ రామభద్రరాజు , డాక్టర్ సుధీర్ కుమార్ కరప ఏడిఏ బాబురావు మండల వ్యవసాయ అధికారి అశోక్ ,జనసేన పార్టీ కాజులూరు మండల అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సహకార సంఘం అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు,కోటిపల్లి డిసి దాట్ల విజయ గోపాలరాజు మాజీ సహకార సంఘాల అధ్యక్షులు దంతులూరి వెంకట నరసింహ రాజు భూపతి రాజు రామచంద్ర రాజు , పలువురు రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

( ఎంపీపీ కారం.లక్ష్మి )

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.



విద్యార్థినిలు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా మాకు తెలియచేయాలని ఎంపీపీ కారం లక్ష్మి అన్నారు. గురువారం ఎంపీపీ కారం లక్ష్మి మండల పరిధిలోని సోములగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మెనూ వాటి వివరాలు వారి సమస్యలు గురించి నేరుగా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకొన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చు అని విద్యార్థులకు చెప్పడంతో పాటుగా, కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని, కూలి పనులు చేసి కష్టపడి చదివించే తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఎంపీపీ కారం లక్ష్మి తో పాటుగా సోడి రమాదేవి, దారమ్మ, భద్రమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలిపోయిన బాధితులకి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన తుమ్మలపల్లి రమేష్




ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.

మొంథా తుపాను ప్రభావం కారణంగా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం పాలెం గ్రామంనికి చిక్కిరెడ్డి సోమరాజు ఇల్లు కూలిపోవడంతో ఈరోజు జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పడిపోయిన ఇంటికి వెళ్లి పరిశీలించి వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేశారు. అలాగే ప్రభుత్వం నుంచి తగిన సాయం అందజేసేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాలెం బాబి, ధర్మపురి,గన్నిరాజు అడబాల నల్లబాబ,వర్రె శివ రామ కృష్ణ,అడబాల ఉషా కిరణ్,సమ్మిటి అయ్యప్ప,సిద్ధ తులసీరామ్ దాడి ధర్మ తదితరులు పాల్గొన్నారు

## మండల అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపీడీవోతో చర్చించిన నాయకులు

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.




మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల పై స్తానిక ఎంపీడీవో ఇమ్మానియల్ తో జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, పలువురు టీడీపీ నాయకులు గురువారం చర్చించారు. ముఖంగం మెంతా తుఫాన్ ప్రభావం తగ్గినందున రోడ్లు దెబ్బతిని ఉంటే ఆ రోడ్లను తిరిగి మరమ్మతులు చేయడం, తుఫాన్ వలన ఎఫెక్టెడ్ గ్రామాలను శానిటేషన్ చేయించడం, కార్తీక మాసం ప్రారంభం అయినందునా భక్తులకు ఇబ్బంది లేకుండా గోదావరి స్నానాల రేవులను సుబ్రపర్చి లైట్లు ఏర్పాటు చేయడం వంటి అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, వడ్డిగూడెం శివాలయం చైర్మన్ బొర్రా ఆది, ముత్యాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి అండగా ఉంటాం

### - శాసన సభ్యులు దేవ వరప్రసాద్

రాజోలు, ప్రజా భూమి ప్రతినిధి.

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లిలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మృతి చెందిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యడ్ల శంకర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం అని శాసన సభ్యులు దేవ వరప్రసాద్ తెలిపారు."మొంథా" తుఫాన్ కారణంగా సఖినేటిపల్లి సబ్ స్టేషను దగ్గరలో ఎలక్ట్రికల్ పనులు చేస్తుండగా జరిగిన ఈ ఘటన నన్ను కలిచి వేసిందని అన్నారు. అంతా సజావుగా జరుగుతుంది అనుకున్న తరుణంలో ఇలా జరగడం దురదృష్టం అని అన్నారు.రాజోలు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు యడ్ల శంకర్ పార్థివ దేహానికి



నివాళులు అర్పించారు. ఎల్ట్రికల్ డిపార్ట్మెంట్ తరుపున 5 లక్షల నష్ట పరిహారం అదే విధంగా యూనియన్ తరపున 3 లక్షల రూపాయలు అదే విధంగా వారి సతీమణికి ఉద్యోగ్య అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇటువంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# జిల్లా స్థాయి యోగా పోటీలకు కార్తికేయ ఎంపిక



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలంలోని దొరిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.కార్తికేయ జిల్లా స్థాయి యోగా పోటీలకు ఎంపికై విశేషంగా నిలిచాడు. ఇటీవల బత్తలపల్లి



ఆర్డిటి ప్రాంగణంలో నిర్వహించిన డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో అండర్-14 విభాగంలో తన ప్రతిభను చాటాడు. అద్భుతమైన యోగా ప్రదర్శనతో ఉపాధ్యాయులను, క్రీడా న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్న కార్తికేయను అధికారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసి మెడల్ ప్రదానం చేశారు. డివిజన్ స్థాయిలో కార్తికేయ చూపిన కృషి, నిబద్ధత, పట్టుదల పాఠశాలకు గర్వకారణంగా నిలిచాయి. జిల్లా స్థాయిలో చోటు దక్కించుకోవడం పాఠశాల చరిత్రలో మరొక మైలురాయిగా నిలుస్తుందని ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయణ, పిఈటి జగదీష్ హర్షం వ్యక్తం చేశారు. "కార్తికేయ తన ప్రతిభతో పాఠశాల పేరు ప్రతిష్ఠలను పెంచాడు. భవిష్యత్తులో జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్తికేయ విజయానికి పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. "జిల్లా స్థాయిలో గెలిచి పాఠశాలకే కాదు, ముదిగుబ్బ మండలానికీ కీర్తి తీసుకురావాలి" అని కమిటీ సభ్యులు తెలియజేశారు. గత సంవత్సరమే ప్రభుత్వం దొరిగల్లు యూపీ స్కూల్ ను హై స్కూల్ గా మార్చారని మొదటి సంవత్సరమే 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. అదే స్థాయిలో ఏడు విద్యార్థులు పట్టుదలతో చదువుతోపాటు క్రీడలలోనూ రాణిస్తుండడం ఆనందదాయకమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సూర్యనారాయణ చారి,గోపాల్, పొన్నూరు నారపరెడ్డి, నాగేంద్ర ప్రసాద్, విరూపాక్షి, శ్రీలక్ష్మి, బాబు, చంద్రకళ, ఖాదర్బాషా, కుల్లాయప్ప తదితరులు కార్తికేయను అభినందించారు. "జిల్లా స్థాయిలోనూ విజయం సాధించి రాష్ట్ర స్థాయికి చేరుకోవడం నా లక్ష్యం"ు కార్తికేయ యోగా అంటే కేవలం వ్యాయామం కాదని, అది మనసు-శరీరాన్ని క్రమబద్ధం చేసే జీవనశైలి అని చెప్పిన కార్తికేయ, తాను రోజూ సాధన కొనసాగిస్తూ పెద్దస్థాయిలో మెరగాలని సంకల్పించాడు.

# అంగరంగ వైభవంగా కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో రాజగోపుర కలశ ప్రతిష్టాపన

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈనెల 29వ తేదీ బుధవారం నుండి రాజగోపుర కలశ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈనెల 30వ తేదీ గురువారం ఉదయం యాగశాలలో చతుర్వేద పారాయణం, నిత్యారాధన, సేవకాలం, ద్వార తోరణ పూజ, ఉపకుంభారాధన, రామాయణ పారాయణం, నవ కలశ స్వపనం, అగ్ని ముఖం, మూలమంత్ర హవనము, మన్యు సూక్త హవనము, సుదర్శన హోవనము, సుదర్శన అభిషేకము, పంచసూక్త హవనము, పరివార ప్రాయశ్చిత్త హవనము, పూర్ణహుతి, తీర్థప్రద గోష్టి తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి మేడిరాజు విజయరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు, గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, ఆలయ ఏఈఓ ఓంకారేశ్వరుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు విక్రయాలపై ప్రత్యేక నిఘా

**-టిసిఎస్, టీ ఎఫ్ టి లు మాత్రమే కల్లు విక్రయించాలి**

**-ఎక్సైజ్ జిల్లా సూపరిటెండెంట్ గోవింద నాయక్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జిల్లా వ్యాప్తంగా కల్తీ కల్లు విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎక్సైజ్ జిల్లా సూపరిటెండెంట్ గోవింద నాయక్ పేర్కొన్నారు. బుధవారం హిందూపురం రూరల్ మండలంతో పాటు మండలంలో పలువురు కల్తీ కల్లు సేవించి అస్వస్థతకు గురైన విషయం విదితమే. దీనిపై గురువారం పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ లో సీఐ లక్ష్మీ దుర్గయ్య తో కలిసి ఎక్సైజ్ జిల్లా సూపరిటెండెంట్ గోవింద నాయక్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. తొలుత హిందూపురం ప్రాంతంలో ఇటీవల కల్తీకల్లు సేవించి కొంతమంది అనారోగ్యానికి గురైనట్లు వస్తున్న వార్తలను వారు ఖండించారు. హిందూపురం రూరల్ మండలం చౌళూరు, పరిగి మండలంలో గల కొన్ని గ్రామాలలో కల్తీ కల్లు సేవించి ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందుతున్నది అవాస్తవమన్నారు. ఏదైనా ఒక వ్యసనానికి అలవాటు పడి ఒక్కసారిగా దానిని మానేస్తే అనర్థాలు వస్తాయన్నారు. ఎక్సైజ్ నిబంధనల మేరకు పిసిఎస్ టిఎఫ్ టి అనుమతులు ఉన్నవారు మాత్రమే కల్లును విక్రయించాల్సి ఉందన్నారు. అందులో కూడా ఎలాంటి మత్తు పదార్థాలు వాడకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛమైన కల్లును విక్రయించాల్సి ఉందన్నారు.కల్తీ కల్లులుఅరికట్టడానికి నిత్యం ఎన్ ఫోర్స్ మెంట్, స్పెషల్ టీం, ఎక్సైజ్ అధికారులు కల్లు దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపడం జరుగుతుందన్నారు.కొంతమంది ఉద్దేశపూర్వకంగా కల్తీ కల్లు సేవించి అనారోగ్యానికి గురైనట్లు దుష్ప్రచారం చేస్తున్నారని వివరించారు. కొన్ని సంవత్సరాలుగా బ్రాందీ, విస్కీ, కల్లు సేవిస్తూ మధ్యలో మానుకుంటే కాస్తా అనారోగ్యానికి గురికావడం, మతిస్థిమితం కోల్పోయినట్లు వ్యవహరిస్తారని పట్టణంలో మహిళా వైద్యురాలు పేర్కొన్నట్లు వివరించారు. భవిష్యత్తులో కల్లు దుకాణాల పట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. కల్తీ కల్లు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి తీసుకువస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# జిల్లాపై గళం విప్పిన వైకాపా -నోరు మెదపని టిడిపి

**-సచివాలయాల్లో అస్తవ్యస్తంగా రెవెన్యూ సేవలు - కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల వాగ్వివాదం**





ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం కేంద్రంగా సత్య సాయి జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కౌన్సిల్ లో తీర్మానం పెట్టాలని ప్రతిపక్షంలో ఉన్న వైకాపా వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, ప్రతిపక్ష నేత అసిఫుల్లా తోపాటు వైకాపా కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ హాలులో కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు 19 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. సభ ప్రారంభంలోనే వైకాపా కౌన్సిలర్లు శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని సౌకర్యాలు ఉన్న ఏకైక పట్టణం హిందూపురం అన్నారు. హిందూపురం కేంద్రంగా సత్య సాయి జిల్లాను ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై కౌన్సిల్ లో ఉన్న ప్రతి ఒక్కరూ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని పట్టుబట్టారు. అధికారంలో ఉన్న టీడీపీ దీనిపై నోరు మెదపకపోవడంతో కనీసం చేతులెత్తి మద్దతు పలకాలని వైకాపా కౌన్సిలర్లు కోరినప్పటికీ టిడిపి కౌన్సిలర్లు ఏ ఒక్కరూ కూడా కనీసం చేతులు ఎత్తి మద్దతు పలకలేదు. దీంతో వైకాపా కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా విషయంలో గతంలో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. దీనికి ఇప్పుడు బాలకృష్ణ సిద్ధంగా ఉన్నారా అని బలరామిరెడ్డి అన్నారు. దీంతో కొద్దిసేపు టిడిపి వైకాపా కౌన్సిలర్ల మధ్య మాటల యుద్ధం జరిగింది. చివరకు మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మరో వారం రోజుల్లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి హిందూపురం కేంద్రంగా సత్య సాయి జిల్లాలో ఏర్పాటు చేయాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుదామని చెప్పడంతో వైకాపా కౌన్సిలర్లు శాంతించి వారి సీట్లలో కూర్చున్నారు. అనంతరం అజెండాపై చర్చలు జరిపి 19 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అజెండా అనంతరం ప్రజా సమస్యలపై సభ్యులు చర్చించారు. పట్టణంలో పురపాలక సంఘ ఆధీనంలో వాణిజ్య భవనాలు ఉన్నాయని, చాలా కాలంగా కొంతమంది పురపాలక సంఘానికి చెల్లించాల్సిన అద్దెలను చెల్లించడం లేదు. అయినప్పటికీ వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనిపై రెవెన్యూ అధికారి రామాంజి మాట్లాడుతూ, ఇప్పటికే బకాయి ఉన్న వారి వివరాలను సిద్ధం చేశామని, అన్ని బకాయిలు రాబట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఖాళీగా ఉన్న గదులను నిబంధనల మేరకు బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో కార్మికుల సంఖ్య తక్కువగా ఉండడంతో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. కార్మికుల సంఖ్యను పెంచి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చైర్మన్ రమేష్ కుమార్ పేర్కొన్నారు. 31వ వార్డు పరిధిలో ఉన్న సచివాలయాన్ని 32 వ వార్డు లో నిర్వహించడం వల్ల వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. దీనిపై స్పందించిన మున్సిపల్ మల్లికార్జున మాట్లాడుతూ, పరిగి బస్టాండ్ ఆవరణంలో ప్రజారోగ్య శాఖ కేటాయించిన స్థలంలో ఉన్న భవనాలను మరమ్మత్తులు చేయించి త్వరలో ఆ ప్రాంతానికి సచివాలయాన్ని తరలిస్తామన్నారు. ముద్దిరెడ్డిపల్లి లో లీకేజీల కారణంగా నీటి సమస్య ఏర్పడిందని, లీకేజీలు లేకుండా చేస్తే అందరికీ నీటిని అందించడానికి సాధ్యమవుతుందని కౌన్సిలర్ మహాలక్ష్మి సభ దృష్టికి తీసుకువచ్చారు. 14వ వార్డు పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో టీ బంకులు నిర్వహిస్తున్న వారు కనీస అనుమతులు తీసుకోవడం లేదని, దీంతోపాటు స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి పేర్కొన్నారు. పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని చైర్మన్ వివరించారు. పురపాలక సంఘంలో 43 సచివాలయాలు ఉన్నప్పటికీ ఏ ఒక్క సచివాలయంలోనూ పూర్తిస్థాయిలో రెవెన్యూ సేవలు అందడం లేదని కౌన్సిల్ ప్రతిపక్ష నేత ఆసిఫుల్లా ఆరోపించారు. వి ఆర్ ఓ లు ఏ ఒక్కరూ కూడా అందుబాటులో ఉండడం లేదన్నారు. పారిశుద్ధ్య విభాగంలో మేస్త్రీలు, కార్యదర్శులు ఉన్నప్పటికీ కనీస పర్యవేక్షణ కనిపించడం లేదన్నారు. సచివాలయాల్లో ఫిర్యాదుల కోసం ప్రత్యేక రిజిస్టర్ ను ఏర్పాటుచేసి వచ్చిన ఫిర్యాదులను ఆ రిజిస్టర్ లో నమోదు చేసే విధంగా సచివాలయ సిబ్బందికి ఆదేశించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. మరి కొంతమంది కౌన్సిలర్లు వార్డుల్లో మురుగు కాలువలు, రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, పురపాలక సంఘ అభివృద్ధికి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని రూ. 92.5 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందని, దీంతోపాటు అహుడా నిధులతో పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. మరో పక్షం రోజుల్లో పనులను ప్రారంభిస్తామన్నారు. అనంతరం అజెండాలోని అంశాలను అందరూ ఆమోదించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ హాల్లో అజెండా ను కౌన్సిలర్లు తీర్మానించక, బాయ్ కాట్

**కుక్కల ఆపరేషన్లపై కౌన్సిల్ హాల్లో వాడిగా వేడిగా మాటల యుద్ధముతో ముగిసిన కౌన్సిల్ సమావేశం**

ప్రజాభూమి, ధర్మవరం






ధర్మవరం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో అజెండాకు సంబంధించిన 23 అంశాలను చదవక ముందే, కౌన్సిలర్లు అడ్డుకొని, తొలుత టేబుల్ అజెండాను పై చర్చ జరపాలని మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణను కోరగా, కూడదు మొదట 23 అంశాలపై చర్చ జరగాలని, ఆ తర్వాతనే చట్టం ప్రకారం చర్యలు తీసుకొని న్యాయం చేస్తామన్న తెలపడంతో, అజెండాను తాము తీర్మానించాము అని కౌన్సిలర్లు తెలపడంతో, మున్సిపల్ కమిషనర్ తో పాటు అధికారులు కూడా బాయ్ కాట్ చేసి వెళ్లిపోవడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి మాట్లాడుతూ.. కౌన్సిల్ సమాచారాన్ని మూడు రోజులు ముందుగా తెలపాలని ఎన్నో సమావేశాల్లో తెలిపిన కూడా అధికారులుగా ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. అంతేకాకుండా తాము ఇచ్చిన టేబుల్ అజెండాను చర్చించాలని, ఇది ప్రజలకు సంబంధించిన విషయం అని తెలిపిన కూడా అధికారులు ఎందుకు స్పందించడం లేదని, దీని వెనుక ఎన్డీఏ కూటమి నాయకుల అస్తముందా?? అని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అజెండా ఆమోదముకు తాము అడ్డు కాదని, పట్టణ అభివృద్ధికి, అజెండాకు ముందు పట్టణ సమస్యలు గురించి మాట్లాడితే తప్పు?? అని అధికారులను వారు నిలదీశారు. అంతేకాకుండా చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ జయరాం రెడ్డి, కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి, కౌన్సిలర్ లు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. పట్టణంలో కుక్కల ఆపరేషన్ కొరకు 18 లక్షలు ఖర్చు చేశారని, ఆ ఖర్చుకు లెక్క చెప్పరా?? ఎన్ని కుక్కలకు వైద్యం చేశారు. అన్న వివరాలును తెలపాలన్నారు. ఇకపోతే పట్టణంలో వీధి లైట్లు, తాగునీటి సమస్య,, రోడ్డు సమస్యల పై చర్చించిన దానికి పరిష్కారం ఎందుకు అధికారులు చూపడం లేదో అని వారు అధికారులను ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరమును ఎంతగానో అభివృద్ధి చేసి మంచి గుర్తింపును ప్రజల వద్ద పొందారని, అటువంటి మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతులు తీసుకున్నాం. కానీ ఫ్లెక్సీలను ఎందుకు మీరు తొలగించారని వారు ప్రశ్నించారు. మరి టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఫ్లెక్సీలు సమయం అయిపోయినా కూడా ఫ్లెక్సీలు ఎలా కొనసాగుతున్నాయని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడబడితే అక్కడ అతి పెద్ద ఫ్లెక్సీలు పెట్టడం మీకు సమంజసమేనా? ఆ ఫ్లెక్సీలు కట్టినవాళ్లు మున్సిపల్ కార్యాలయానికి చలానా కట్టారా? ఎంత కట్టారు అన్న వివరాలను అధికారులు అడిగినా కూడా వారి నుండి సమాధానం లేకపోయింది అని వారు తెలిపారు. ఇక టేబుల్ అజెండాలో ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో 12,000 మందికి ఇంటి స్థలము మంజూరు చేయడం జరిగిందని, కొనుతురు లేఔట్ లో 1834, రేగాటిపల్లి లేఔట్ లో 2905, పోతుల నాగేపల్లి లేఅవుట్ లో 6494 మందికి ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగిందని వారు గుర్తు చేశారు. కానీ వారికి కావలసిన గ్యాస్ సర్వీస్ కొరకు పిల్లల చదువులకు అవసరమైన ఆధార్ లో చిరునామా ఒక అడ్రస్ కావాలి అంటే ఆ కాలనీలను మన మునిసిపల్ పరిధిలోనికి కలుపుకొని, అన్ని వార్డులతో సమానంగా ఓటర్లు ఉండే విధంగా అవసరమైతే వార్డులతో సమానంగా వార్డుల సంఖ్య పెంచాలని తెలిపారు. డి లిమిటేషన్ చేసి ఆ ప్రాంతాలకు మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. ఇటువంటి ఈ టేబుల్ అజెండాను చైర్మన్గా, కౌన్సిలర్లుగా మేము అడగడం తప్పు? ప్రజలకు మేము ఏం సమాధానం చెప్పాలి అని అడిగారు. మొత్తం మీద కౌన్సిలర్లకు కమిషనర్లకు మాటల యుద్ధం అధికం కావడంతో అధికారులు తయారుచేసిన అజెండాను మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు తిరస్కరించారు. మున్సిపల్ అధికారులు తాము బాయ్ కాట్ చేస్తున్నామని వారు వెళ్ళిపోయారు. కౌన్సిల్ సమావేశానికి ముందే కమిషనర్ను అధికారులను చైర్మన్ ను కౌన్సిలర్లు చైర్మన్ ఛాంబర్ లోకి పిలిపించుకొని పోతుల నాగేపల్లి, కొనుతురు, రేగాటిపల్లి కాలనీలను మున్సిపాలిటీ లోకి చేర్చేలా అజెండాలో ఎందుకు పొందుపరిచారని వారు అడిగారు. కౌన్సిల్ సమావేశంలో టిపిఓ ఎందుకు హాజరు తెలిపారు. ప్రతి కౌన్సిల్ సమావేశానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరైనప్పుడే పట్టణములోని సమస్యలు సులభతరంగా చర్చించే అవకాశం ఉంటుందని తెలిపారు. 11 గంటలకు సమావేశం కావలసిన కౌన్సిల్ సమావేశం 12 గంటలకు మొదలైంది. కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని కౌన్సిలర్లు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ విభాగంలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో గిర్రాజు కాలనీ సందర్శించిన బిజెపి నేత హరీష్ బాబు

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని గిర్రాజు కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానిక బీజేపీ నాయకులు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో, మంత్రి ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆ కాలనీని సందర్శించారు. హరీష్ బాబు స్థానిక ప్రజలతో సమీక్ష జరిపి, వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సవివరంగా తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో నిల్వవుతున్న నీటి సమస్య, పాడైపోయిన రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ లోపం, అలాగే కాలనీలో పెరిగిపోయిన జంగిల్ , దాని వలన వ్యాపిస్తున్న దోమల సమస్యలపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన హరీష్ బాబు వెంటనే మునిసిపల్ అధికారులతో అక్కడికక్కడే సమావేశం నిర్వహించారు. కాలనీలోని రహదారుల మరమ్మత్తు, డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, జంగిల్ క్లియరెన్స్ పనులను అత్యవసరంగా ప్రారంభించాలంటూ అధికారులకు



సూచించారు.ప్రజల ఇబ్బందులు, సమస్యలు తక్షణమే పరిష్కరించడం మన ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి సమస్యకు సమర్థమైన పరిష్కారం చూపించేందుకు కృషి కొనసాగుతుంది తెలిపారు. ఈ సందర్శనలో బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగ్గురు నిందితులు అరెస్ట్ -11 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను దొంగలించే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి మహేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని అప్ గ్రేడ్ స్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కేసుకు సంబంధించిన వివరాలను సీఐలతో కలిసి డిఎస్ పి వివరించారు. జిల్లా ఎస్పీ సూచనల మేరకు గురువారం హిందూపురం రూరల్ మండలం తూమకుంట చెక్ పోస్టులో అప్ గ్రేడ్ స్టేషన్ సీఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఒక వాహనంలో ముగ్గురు వెళుతుండగా వారిని ఆపి వాహనానికి సంబంధించి రికార్డులను చూపించాలని కోరారు. వారు చూపించకపోవడంతో అనుమానం వచ్చి వారిని విచారణ చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన యువకులలో హిందూపురం రూరల్ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన మోక్షిత్ ఇంటి సమీపంలో 10 ద్విచక్ర వాహనాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. దీంతో సమగ్ర విచారణ జరిపితే మోక్షిత్ తో పాటు కర్ణాటక రాష్ట్రం గౌరిబిదనూరు కు చెందిన ఉమర్ ఫరూక్, హిందూపురం పట్టణంలోని ఆటో నగర్ కు చెందిన జమీర్ ఖాన్ ముగ్గురు కలిసి ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. దీంతో వాహనాలను సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తున్నట్లు వివరించారు. ముద్దాయిలను రిమాండ్ కు తరలించిన అనంతరం విచారణ నిమిత్తం వారిని పోలీసులు అధీనంలో తీసుకొని మరింత లోతుగా విచారణ చేస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనాల దొంగలను పట్టుకోవడానికి శ్రమించిన పోలీసులను డిఎస్పీ అభినందించి రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, రూరల్ సీఐ జనార్ధన్, ఎస్ ఐ లు పాల్గొన్నారు.

# దేవాలయ వ్యవస్థ - భారత సంస్కృతికి ప్రాణాధారం

- శ్రీ ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయ ప్రధానార్చకులు వీణా రాఘవాచార్యులు
- ఆకాశవాణి కడప కేంద్రం నుండి - సూక్తి రత్నావళి శ్రీ వీణ రాఘవ స్వామి ప్రసంగం






ప్రజాభూమి ఒంటిమిట్ట:
భారతదేశంలో ఉన్న దేవాలయాల వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శమని ఆకాశవాణి కడప కేంద్రం 'సూక్తి రత్నావళి' కార్యక్రమంలో ప్రసంగించిన శ్రీ ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వీణా రాఘవాచార్యులు తెలిపారు. దేవాలయాలు కేవలం భక్తి, ఆరాధన కేంద్రాలు మాత్రమే కాకుండా, సమాజ నిర్మాణం, సాంస్కృతిక పరిరక్షణ, ఆర్థిక సమన్వయానికి కేంద్ర బిందువులుగా నిలిచాయని ఆయన వివరించారు ప్రాచీన కాలంలో రాజులు దేవాలయాల ద్వారా వివిధ వృత్తులకు మాన్యాలు, ఇనాములు ప్రసాదించేవారని రాఘవాచార్యులు చెప్పారు. అర్చకులు, వేదపారాయణకులు, నాయీ బ్రాహ్మణులు, వడ్రంగులు, కంసాలలు, దివిటీ పట్టేవారు, మోదగాళ్లు మొదలైన ప్రతి వృత్తి దేవాలయ వ్యవస్థలో ఒక భాగంగా జీవనోపాధి పొందిందని పేర్కొన్నారు. ఆ విధంగా దేవాలయాలు సమాజానికి ఉపాధి, విద్య, సాంస్కృతిక వారసత్వం కల్పించే కేంద్రాలుగా పనిచేశాయని ఆయన అభిప్రాయపడ్డారు."దేవాలయాలు వేదపారాయణం, సంగీతం, నృత్యం, శిల్పకళలతో కూడిన సంప్రదాయ విద్యాలయాలుగా నిలిచాయి. బ్రాహ్మణులు వేదాలను నేర్పగా, వడ్రంగులు, కంసాలలు శిల్పశాస్త్రాన్ని, నాయీ బ్రాహ్మణులు భక్తి సంగీతాన్ని తరతరాలుగా పంచారు," అని రాఘవాచార్యులు వివరించారు ఇప్పటికీ ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం వంటి సంస్థలు సంగీతం, నృత్యం, వైద్యశాస్త్రం, శిల్పశాస్త్రం వంటి రంగాల్లో విద్యా సంస్థలను నిర్వహిస్తున్నాయని ఆయన తెలిపారు. తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాదం, వనరక్షణ కార్యక్రమాలు, 'నక్షత్రవనం', 'రాశివనం' వంటి పర్యావరణ ప్రాజెక్టులు చేపట్టడం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతోందని చెప్పారు దేవాలయాలు పర్యావరణ పరిరక్షణకు మాత్రమే కాకుండా, సమగ్ర మానవతా విలువలకు ప్రతీకలని రాఘవాచార్యులు అభిప్రాయపడ్డారు. "అహింసా పరమో ధర్మః అనే సూత్రంతో ప్రతి ప్రాణిని దైవంగా చూసే సంస్కారాన్ని దేవాలయాలు పెంపొందించాయి. గణపతికి మూషిక వాహనం, విష్ణువుకు గరుత్మంతుడు, కుమారస్వామికి నెమలి వాహనం ం ఈ విధంగా ప్రతి జంతువు దేవుని అవిభాజ్య భాగమని మన సంస్కృతి నేర్పింది," అని ఆయన వ్యాఖ్యానించారు వొంటిమిట్ట రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రోజూ జరిగే ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అథర్వవేద, ప్రబంధ పారాయణాలు గ్రామానికి సానుకూల వైబ్రేషన్ కలిగిస్తాయని రాఘవాచార్యులు పేర్కొన్నారు. అక్కడ ప్రతిసాయంత్రం జరిగే హరికథలు, అన్నమాచార్య సంకీర్తనలు యాత్రికులను ఆకట్టుకుని, భారతీయ సంస్కృతిపై గర్వాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు దేవాలయాల్లో జరిగే ప్రవచనాలు, పండుగ వేడుకలు, సంగీత కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మికతతో పాటు నైతిక విలువలను పెంపొందిస్తాయని రాఘవాచార్యులు వివరించారు. "దేవాలయాలు కేవలం పూజా స్థలాలు కాదు, మన జీవన విధానానికి మార్గదర్శకాలు. ఇవి మనకు సత్ప్రవర్తన, ఋజుమార్గం నేర్పి సమాజాన్ని సమగ్రంగా మలుస్తాయి," అని ఆయన అన్నారు భారత దేవాలయ వ్యవస్థ మత పరిమితులకు అతీతమై, మానవతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని రాఘవాచార్యులు చివరగా వ్యాఖ్యానించారు. విదేశాల్లోనూ హిందూ దేవాలయాలు నిర్మించబడుతున్నాయంటే, దానికి కారణం మత ప్రబోధం కాదు - జీవన విలువలను, సద్భావహారాన్ని నేర్పే విశిష్ట సంప్రదాయమని ఆయన వివరించారు."ఓం నమో నారాయణాయ" అంటూ రాఘవాచార్యుల ప్రసంగం ముగిసింది.

# భాగవత సప్తాహం మోక్షప్రాప్తికి సోపానం

- ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు.
- భాగవత సప్తాహ భాగవతులకు ప్రభుత్వం కళాకారుల పెన్షన్ ఇవ్వాలి
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని భాగవత సప్తాహం లో పాల్గొంటున్న భాగవతులకు ప్రభుత్వం కళాకారుల పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం పులివెందు ల మండలం ఎర్రబల్లె కొత్తపల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో భాగవత సప్తాహం కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు ,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతి తో అలమటిస్తున్నాడని అన్నారు. ఈ నేపథ్యంలో ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగించే ప్రశాంతి నిలయాలు ఆధ్యాత్మిక క్షేత్రాలు అన్నారు. పురాణ ఇతిహాసాలైనరామాయణం ,మహాభారతం ,మహాభాగవతం భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని ,నిత్య చైతన్య దిక్సూచికలని అన్నారు. ఒక ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో రామాయణము ద్వారా వాల్మీకి మహర్షి సమాజాని కి చూపించాడు. ధర్మార్థ కామ మోక్షాలను మానవు నికి బోధించే నీతి శాస్త్రమే మహాభారతం అన్నారు. సంస్కృతంలో వ్యాసమహర్షి ,తెలుగులో మహాకవి బమ్మెర పోతనామాత్యుడు రచించిన మహాభాగవ తం మోక్షశాస్త్రమని తులసి రెడ్డిఅన్నారు.ధృవుడు, ప్రహ్లాదుడు, అంబరీష్యుడు, ముచి కుందుడు , కుచేలుడు మొదలగు భాగవతోత్తముల కథల ద్వారా ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని అందించే మోక్ష శాస్త్రమే శ్రీమద్భాగవతం. శ్రీమన్నారాయనుని దశావతారాల గాథా వర్ణన వైభవమే భాగవతం అన్నారు.ఈ కార్యక్రమంలో భాగవతులు తేరా పుల్లారెడ్డి, యాగంటి బాలకృష్ణారెడ్డి , నాగ సుందర్ రెడ్డి, బాల గంగిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి,చిన్న శివారెడ్డి పాపిరెడ్డి ,నారాయణరెడ్డి ,గంగిరెడ్డి ,బి నారాయణ రెడ్డి ,రంగనాథం ,రామ సుబ్బారెడ్డి,అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, చిన్నకోట్ల నాగరాజు , ఐచర్ రమణ, ఇతర భాగవతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో జరిగిన విషాదం ఒక్క నిర్లక్ష్యం వందల కుటుంబాల కన్నీళ్లు

### తల్లిదండ్రులు బిడ్డలకు చిన్నప్పటి నుండే క్రమశిక్షణ నేర్పండి
### చిన్న వయసులో వ్యసనాలకు బానిస అయితే కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం ఒంటిమిట్ట సీఐ టి బాబు



ప్రజాభూమి ఒంటిమిట్ట:
ఒకరి నిర్లక్ష్యం వందల కుటుంబాల జీవనాన్ని చిద్రము చేసిన దారుణ ఘటన ఇటీవల కర్నూలు వద్ద చోటుచేసుకుంది. మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి కారణంగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 20మంది ప్రాణాలు కోల్పోయారు అని ఈ ఘటన ప్రతి ఒక్కరిని కలిసి వేసేలా హృదయ విదారకమైందని ఒం టిమిట్ట సిఐటి బాబు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క క్షణిక తప్పిదం, అనేక జీవితాలను చీకటిలో ముంచేసింది ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిలో మద్యం అతిగా సేవించి పల్సర్ బైక్ నడిపిన శంకర్ కుటుంబం కూడా ఉంది. అతని కుటుంబం ఇప్పుడు ఆర్థికంగా, మానసికంగా పూర్తిగా కూలిపోయింది. అంతే కాదు, ఈ ప్రమాదానికి సంబంధించిన బస్ డ్రైవర్, క్లీనర్, బస్సు యజమాని ం ముగ్గురూ జైలు శిక్షకు గురయ్యారు దీంతో ట్రావెల్స్ సంస్థ కార్యాలయాలు మూసివేయబడ్డాయి, వందల ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. ఈ ఒక్క సంఘటన వల్ల దాదాపు 250 కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోయాయి. అప్పులు, ఇఎంఐలు, అద్దెల భారం తాళలేక అనేక కుటుంబాలు కష్టాల్లో మునిగిపోయాయి ఈ సంఘటన సమాజానికి గట్టి హెచ్చరికగా నిలిచింది -ఒక్కరి నిర్లక్ష్యం వందల మంది జీవితాలను నాశనం చేయగలదని మరోసారి మనకు బోధిస్తోంది. తల్లిదండ్రులకు పిలుపు తల్లిదండ్రులారా, మీ పిల్లలు రాత్రి 10 గంటల తర్వాత ఎక్కడ ఉన్నారో తెలుసుకోండి. "నా పిల్లాడు అలాంటివాడు కాదు" అనే నమ్మకాన్ని మించి,"నా పిల్లాడికి జాగ్రత్తగా ఉండమని నేర్పాలి" చిన్నతనం నుండే క్రమశిక్షణ అనే బాధ్యతతో ముందుకు సాగాలి ప్రతి తల్లిదండ్రి, ప్రతి పౌరుడు ఈ సంఘటనను పాఠంగా తీసుకోవాలి. రోడ్డు భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్ట విరుద్ధమే కాదు - అది వందల ప్రాణాలపై పాపభారం మోపే పని. మన సమాజం కోసం, మన కుటుంబాల కోసం- జాగ్రత్తగా ఉండటం మనందరి కర్తవ్యం.

# పేదప్రజల గుండె చప్పుడే - మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం

**వాడ వాడలా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం యజ్ఞంలా కొనసాగుతుంది**

**వైయస్ మనోహర్ రెడ్డి**



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని బేతేల్ చేర్చి వీధి, 20 వార్డులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకర ణ కార్యక్రమాన్ని కౌన్సిలర్, శ్యామల,వైకాపా నాయ కులు నరసారెడ్డి, అంబక పల్లె నారాయణస్వామి, వీరారెడ్డి, పెనుగొండ చిన్న, ప్రదీప్ రెడ్డి, విజయ్, అర్జున్, వీరాంజనేయులు, మల్లేష్ ,ల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, మాజీ చైర్మన్ చిన్నప్ప, నూర్ భాషా సంఘ అధ్యక్షుడు ఓ రసూల్, లు హాజరై వార్డు ప్రజలతో సంతకాలు చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజా ఉద్యమం కోసం కోటి సంతకాల సేకరణకు కార్యకరణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేయడం జరుగుతుందని వారన్నారు.కూటమి ప్రభుత్వం అరాచక పాలన, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతి రేకంగా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. నవంబర్ నాలుగోవతేదీ నిర్వహించబో యే ప్రజా ఉద్యమం ర్యాలీలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన పర్యావరణమే గొప్ప వారసత్వపు ఆస్తి




ప్రజాభూమి,పులివెందుల
రాబోయే తరానికి స్వచ్ఛమైన పర్యావరణమే గొప్ప వారసత్వపు ఆస్తి అని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక ఇస్లాంపు రంలోని ఉర్దూ పాఠశాలలో మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యు.శ్రీనిత ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును నిర్వ హించారు ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సేవ విద్యతోపాటు చేయాలని పిలుపునిచ్చారు.వార్డ్ కౌన్సిలర్ హాఫీజ్ మాట్లాడుతూ యువతరం దేశానికి వెన్నెముక వంటి వారిని,భారతదేశపు పర్యావరణాన్ని కాపాడాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు బి.సుధాకర్ రెడ్డి మాట్లాడు తూ సామాజిక సేవ మానవుని విలువలను పెంపొందింప చేస్తుంది. ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివా సులు మాట్లాడుతూ వాలంటీర్లు స్వచ్ఛందంగా సమాజానికి ఉపయోగపడాలని తెలియజేశారు. స్వచ్ఛత భారత్ కార్యక్రమంలో భాగంగా స్కూలు ఆవరణంలోని గడ్డి మొక్కలు, మురికిని,రాళ్లను వాలంటీర్లు తొలగించారు. చుట్టుపక్కల ప్రజలలో స్వచ్ఛమైన పర్యావరణం కొరకు అందరూ కృషి చేయాలని,ఇంటి ఆవరణ వ్యక్తిగత పరిశుభ్రతను కాపాడుకున్నప్పుడే దేశము పరిశుభ్రంగా ఉంటుంద ని తెలియచేశారు. పర్యావరణం వేగవంతమైన క్షీణతను తగ్గించడానికి ప్రపంచ నాయకులు, ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు ఎంతో కృషి చేస్తున్నారు వారితో కలసి మేము మా వంతు బాధ్యత నిర్వహిస్తామని వాలంటీర్లు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి. బాల నారాయణ,యూనస్,సువర్ణ అధ్యాపక, అధ్యాపకేతర బృందం, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి లు పాల్గొన్నారు.

# ఎన్.ఎం.ఎం.ఎస్ పుస్తక ఆవిష్కరణ




ప్రజాభూమి ఒంటిమిట్ట:
జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, మాజీ శాసన మండలి సభ్యులు గౌరవనీయులు కే.ఎస్. లక్ష్మణరావు రూపొందించిన (ఎన్.ఎం.ఎం.ఎస్) పరీక్షా స్టడీ మెటీరియల్‌ను ఆర్జెడీ శామ్యూల్ మరియు కడప జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ సంయుక్తంగా ఆర్జెడీ కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆర్జెడీ శామ్యూల్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్ష ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ పరీక్ష కోసం రూపొందించిన ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండి, పరీక్షా సిద్ధతలో వారికి తోడ్పడుతుందని అన్నారు. ఇలాంటి విద్యా సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు డీఈఓ షంషుద్దీన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే ఈ ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థుల ప్రేరణ కోసం ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేస్తున్న జన విజ్ఞాన వేదిక (జె వి వి), యుటిఎఫ్ నాయకులను అభినందించారు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు రాహుల్ మాట్లాడుతూ, లక్ష్మణరావు రూపొందించిన ఈ పుస్తకం విద్యార్థుల పరీక్షా సిద్ధతకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. పుస్తకంలోని పార్ట్-1 మెంటల్ ఎబిలిటీ టెస్ట్ భాగాన్ని విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా రూపొందించారని, దీన్ని సద్వినియోగం చేసుకుని ప్రతిభను నిరూపించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షులు సమీర్ బాష, ప్రధాన కార్యదర్శి శివరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు సరస్వతి, జి.సి.డిఓ దార్ల రుతు ఆరోగ్య మేరీ, కడప నగర ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణతోనైనా కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి

### వైసీపీ నేతలు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బాబు రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల (లింగాల)
వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంతో కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ బాబు రెడ్డిలు అన్నారు. లింగాల లో గురువారం వైసీపీ అధినేత వైయస్ జగన్, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిల ఆదేశాల మేరకు కోటిసంతకాల సేకరణ కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే పేద విద్యా ర్థులకు వైద్య విద్య దూరమవుతుందన్నారు. పేదలకు అందాల్సిన వైద్యాన్ని అందని ద్రాక్షలా మార్చేందుకు చంద్రబాబు కుట్రపన్నారన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు.ప్రజలే స్వచ్ఛందం గా వచ్చి సంతకాలు చేయడం సంతోషంగా ఉంద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ హయాంలో నిర్మించిన వైద్య కళాశాలలను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం పేరిట నీరుగారిచ్చేందుకు చంద్రబాబు దుస్సాహ సానికి వడిగట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్రలను కుతంత్రాలను కోటి సంతకాల ఉద్యమంతో తిప్పికొడతామన్నారు. చంద్రబాబు తీరు పట్ల ప్రజలు కూడా ఆగ్రహిస్తున్నారని వెల్లడిం చారు. ఇప్పటికైనా చంద్రబాబు వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అగ్రహారం రవి, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, పెద్దకూడాల శ్రీనివా సులు రెడ్డి, చిన్న కూడల నాగేంద్ర రెడ్డి, అలవలపా టి విజయ్ కుమార్ రెడ్డి, రామచంద్రారెడ్డి, లోకేష్ రెడ్డి, నీలకంఠారెడ్డి, శివశంకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, బాల చిన్నారెడ్డి, పెద్ద తిరుపాల్ రెడ్డి, రాము, అన్నవరం రాజేశ్వర్ రెడ్డి, గోపాలు, విజయ్ కుమార్ రెడ్డి, విశ్వరూప రెడ్డి, మహేంద్ర, రాములయ్య, అరుణ్ గణేష్, చిన్న పుల్లయ్య, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఆరోగ్యాధికారి ఆకస్మిక తనిఖీ



ప్రజాభూమి ఒంటిమిట్ట:
ఒంటిమిట్ట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్యాధికారి డా. నాగరాజు గారు గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన ముందుగా ఒంటిమిట్ట ఉన్నత పాఠశాలలో జరుగుతున్న రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్య పరీక్షల తీరును, నిర్వహణ విధానాన్ని సమీక్షించారు. అనంతరం పాఠశాలలో ఉన్న నీటి శుద్ధి ప్లాంట్, మధ్యాహ్న భోజన పథకం అమలు పరిస్థితులను కూడా పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్య రక్షణలో పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను అభినందించారు తరువాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డా. నాగరాజు గారు అక్కడి రోగులను పరామర్శించి, చికిత్సా సదుపాయాలను పరిశీలించారు. వైద్యాధికారి మరియు సిబ్బందికి తగిన సూచనలు, మార్గదర్శకాలు ఇచ్చి, సేవా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్కే, ఎన్సీడీడీసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ప్రవీణ్‌కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. భావన, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సీ. రవీంద్రకుమార్, ఐడిఎస్పీ ఖాజా, ఆర్బీఎస్కే జిల్లా మేనేజర్ రమేష్, సూపర్వైజర్లు భాస్కర్‌రెడ్డి, లక్ష్మీనరసమ్మ, ఏఎన్ఎంలు నాగభూషణమ్మ, నాగమణి, అలాగే ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# యూరియా గోదామును తనిఖీ చేసిన ఏఎంసీ చైర్మన్- ఉయ్యాల

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



నాయుడుపేట మండల పరిధి లోని, పెళ్లకూరు, చిల్లకూరు పి ఎ సి ఎస్ గోదామును సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ, యూరియా సరఫరా గూర్చి చిల్లకూరు సొసైటీ చైర్మన్ కేవీ నాయుడు మరియు వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. మండలాల్లో ఉన్న ఏరైతు ఇబ్బందులు పడకుండా సరఫరా చేయాలనిసలహాలు ఇవ్వడం జరిగింది. యూరియాను పంపిణీ చేసే సమయంలో తారతమ్మితి లేకుండా ప్రతి ఒక్కరికి యూరియా అందే విధముగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రైతుకి మూడు విడతలగా యూరియా అందరు చేయడం జరుగుతుంది.కూటమి ప్రభుత్వం వారికి సకాలంలో యూరియా సరఫరా చేస్తుందని తెలిపారు. యూరియా విషయంలో రైతులు భయపడాల్సిన అవసరం లేదు మీకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. యూరియా సరఫరా విషయంలో ఏవైనా అవకతవకులు జరిగినట్లయితే నేరుగా జనసేన పార్టీ కార్యాలనుకొచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# మోహన్ బాబు విశ్వవిద్యాలయానికి ఘనత..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

మోహన్ బాబు విశ్వవిద్యాలయం విద్యార్థులకు మరో గర్వకారణమైన విజయాన్ని అందించింది. మొత్తం 253 మంది విద్యార్థులు కాగ్నిజెంట్ టెక్నాలజీ సర్వీసెస్ లో ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ"4 లక్షల నుండి రూ"6.75 లక్షల వరకు జీత ప్యాకేజీ లభించింది. ఈ విషయాన్ని కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ డా. కె. ఢిల్లీబాబు ప్రకటించారు. చాన్సలర్ పద్మశ్రీ డా. ఎం. మోహన్ బాబు , ప్రో-చాన్సలర్ విష్ణు వర్ధన్ బాబు , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వైస్ చాన్సలర్ డా. నాగరాజ్ రామ్ రావు ఎంపికైన విద్యార్థులనుహృదయపూర్వకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. సారది , ఫైనాన్స్ డైరెక్టర్ రవి శేఖర్ పాల్గొన్నారు.

# శంఖంపల్లిలో ఇంటి కిటికీ కమ్ములు కోసి పది సవరాల బంగారుచోరి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం, శంఖంపల్లిలో నివాసం ఉంటున్న బి.వసంతమ్మ ఇంట్లో గురువారం మధ్యాహ్నం చోరీ జరిగింది.గుర్తు తెలియని వ్యక్తులు బి.వసంతమ్మ ఇంటి కిటికీ కమ్ములు కోసి ఎనిమిది లక్షలు విలువ చేసే బంగారు చోరీ చేశారు.వసంతమ్మ ఉదయం తిరుపతిలో ఓ హాస్పిటల్ కి వెళ్లి తిరిగి





వచ్చి చూడగా ఇంట్లో చోరీ జరిగిందని గమనించి, విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తుఫాన్ బాధితులకు నష్టపరిహారం అందిందా..?

## - ఎమ్మెల్యే బొజ్జల ఆరా

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :





మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందిందా లేదా అన్న విషయంపై శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పార్టీ నాయకుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, తేదేపా నాయకులు నిర్వాసితుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి అధికారులు స్పందించారా, ఆర్థిక సహాయం అందిందా అని విచారించారు. బాధితుల వేదనను అర్థం చేసుకున్న నాయకులు, వెంటనే రెవెన్యూ శాఖ అధికారులతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడి కూలిపోయిన ఇళ్లకు త్వరితగతిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి పలు అంశాలను తీసుకువచ్చారు. ముఖ్యంగా కోర్టు సమీపంలోని ప్రహరీ గోడ పూర్తిగా కూలిపోయే ప్రమాదంలో ఉందని, ఆ ప్రాంతం గుండా ప్రతిరోజు వృద్ధులు, పిల్లలు, పాదచారులు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఏదైనా ప్రాణ నష్టం జరగకముందే గోడ మరమ్మతులు చేపట్టాలని కోరారు. పై కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ, రాకేష్, నవీన్, వివేక్, తుమ్మ బాల తదితరులు పాల్గొన్నారు.

# ఓజిలి పోలీస్ స్టేషన్లో అమరవీరుల వారోత్సవాలు

- న్యాయానికి బంధువు అన్యాయానికి శత్రువు ఈ పోలీస్
- బంధాలు బంధుత్వాలు కాదు ధర్మం ఎటువైపు ఉంటే అటువైపు ఈ పోలీస్
- సుమారు 100 మంది పైచిలుకు రక్తదానం
- మానవసేవే మాధవ సేవ అని నిరూపించిన ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్
- డిఎస్పి చెంచుబాబు, సిఐ సంగమేశ్వర రావులచే శభాష్ అనిపించిన ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్
- రక్త దాన శిబిరంలో తమ పాత్ర పోషించినా ఎస్సైలు అజయ్, నాగరాజులు



ప్రజాభూమిప్రతినిధి(సన్ని) - ఓజిలి




తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఓజిలి పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు ఆదేశాలతో నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు అధ్వర్యంలో ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్ ఆధ్వర్యంలో దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్, పెళ్లకూరు ఎస్సై నాగరాజు సహకారంతో సుమారు 100 మంది పైచిలుకు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి పోలీస్ వారి సేవలు మెచ్చి ఎంతోమంది యువకులు నాయుడుపేట రూరల్ సర్కిల్ పరిధిలో ఓజిలి, దొరవారిసత్రం, పెళ్లకూరు మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.పోలిస్ అమరవీరుల త్యాగ ఫలం చాలా గొప్పది. ఈరోజులలో భారత స్వతంత్ర దేశంలో పోలీస్ శాఖ పాత్ర గణనీయం పోలీస్ కి పండగ లేదు పబ్బం లేదు ప్రజల ధనమాన ప్రాణాలను కాపాడడం కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టే ఒకే ఒక వ్యక్తి పోలీస్. విధి నిర్వహణలో ఎంతోమంది పోలీస్ అధికారులు ప్రాణాలు అర్పించారు. అలాంటి మన రక్షక బట్టల కోసం ఒక రక్త దానం ఏమిటి ఎంత చేసినా వాళ్ల రుణం తీర్చుకోలేము ఎండైనా వానైనా కఠోరంగ ప్రజల శాంతి భద్రతల కోసం తన కుటుంబానికి దూరంగా ఉండే శక్తి ఈ పోలీస్. అటువంటి పోలీసు కోసం రక్తదానం ఇవ్వడానికి స్వచ్ఛందంగా ఎందరో యువకులు ముందుకు వచ్చి వాళ్ళ సేవకు చిన్నపాటి ప్రతిఫలంగా రక్త దానం ఇవ్వడం ఎంతో సంతోషకరం. ఇలాంటి మహోన్నత కార్యక్రమం ఓజిలి ఎస్సై కూర్ర శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఓజిలి పోలీస్ స్టేషన్ నందు జరగడం అది ముఖ్యంగా నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు, నాయుడుపేటరూరల్ సిఐ సంగమేశ్వర రావు మెచ్చుకునేలా రక్తదాన శిబిరం నిర్వహించడంతో నాయుడుపేట రూరల్ సర్కిల్ పరిధిలో పోలీసులు ఘన విజయం సాధించారు. అందుకు ఓజలి ఎస్సై కూర్ర శ్రీకాంత్ కు దొరవారి సత్రం ఎస్సై అజయ్ కుమార్, పెళ్లకూరు ఎస్సై నాగరాజు పూర్తి సహకారంతో పోలీస్ అమరవీరులను గుర్తు చేసుకుంటూ రక్తదాన శిబిరాన్ని ఓజిలి పోలీసులు ఘనంగా నిర్వహించారు.

# బాధితులను ఆదుకుంటున్న ప్రభుత్వం

- వరద బాధితులను అన్నీ విధాలుగా ఆదుకుంటాం : ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- వరద బాధితులకు నగదు, నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



వరద బాధితులను అన్నీ విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది అని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. గురువారం సత్యవేడు మండలం దాస్ కుప్పం ఉన్నత పాఠశాల ఆవరణంలోని సచివాలయం వరద బాధితులకు ప్రభుత్వ సాయం రూ.1000లు, 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ప్రభుత్వ సాయం అందుకున్న వారంతా ఎస్టీ కుటుంబాలకు చెందిన వారని, వారి ఇళ్లలోని నీరు చేరడంతో ప్రభుత్వం ద్వారా సాయం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో తుఫాను బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడం హర్షనీయమన్నారు. సత్యవేడు మండలంలో తుఫాన్ వల్ల నివాసమున్న ఇండ్లలోకి నీరు చేరిన కుటుంబాలను వెంటనే గుర్తించామన్నారు. మండలంలో రెవెన్యూ, ఇతర అధికార యంత్రాంగం చక్కని పనితీరు కనపరిచిందన్నారు. త్వరలో ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం ద్వారా గృహంలేని ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. అనంతరం దాసు కుప్పం గిరిజన కాలనీకి చెందిన ఐదుగురు గిరిజనులకు, వెంకట రాజుల కండ్రిగ గిరిజన కాలనీకి చెందిన ఐదు కుటుంబాలకు ప్రభుత్వ నష్టపరిహారం అందించారన్నారు. ఇందులో భాగంగా ఒక్కో కుటుంబానికి 1000 రూపాయలు నగదు, బియ్యము, కూరగాయల సంచి అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇళంగోవన్ రెడ్డి, డివిఎంసి సభ్యులు గుత్తి త్యాగరాజు పలువురు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నవజీవన్ ఆర్గనైజేషన్ ద్వారా హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై అవగాహనలిసదస్సు

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో ఈరోజు నవజీవన్ ఆర్గనైజేషన్ - సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో "ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును నాయుడుపేట మండలం లోని పుదూరు గ్రామంలో ఉన్న " జెడ్.పి. హైస్కూల్" నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె. బాలాజి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు టి. శివప్రసాద్, ఉపాధ్యాయులు కె. శ్రీ నివాసులు, యస్.కె. ముస్తఫా, ఓ.ఆర్.డబ్ల్యూలు యమ్. సాయి లక్ష్మి, టి. శ్రావణి, పి.ఇ లు మరియు 110 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.తదుపరి విద్యార్థులుతో కలిసి పుదూరు గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. తదుపరి ఇందిరా కాలనీ ఏరియాలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం మీటింగ్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో 60 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 10 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ జి.శ్రీలత ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.

# నిర్లక్ష్యానికి భాద్యులేవరు


## ప్రమాదం పొంచివున్నా.. స్పందించారా..

## చల్లకాలువ వద్ద కేబుల్ కోసం తవ్విన గుంతల పై స్పందించిన వైకాపా యువజన నాయకులు చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం కోట పట్టణంలోని చల్ల కాలువ వద్ద అండర్ కేబుల్ కోసం తవ్విన భారీ గుంతలు కారణంగా ప్రమాదాలు సంభవిస్తున్నా..సంబంధిత అధికారుల్లో స్పందన ఎందుకు కలగడం లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన



నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల ఓ నెట్వర్క్ నిర్వహకులు అండర్ కేబుల్ కోసం కోట క్రాస్ రోడ్డు నుంచి పెట్రోల్ బంకు వరకు భారీ గుంతలను తవ్వి కేబుల్ అమర్చుకున్నారు. గుంతలను పూడ్చడంలో నిర్లక్ష్యం కనబరిచారు. దీంతో రోడ్డు మార్జిన్ దిగుతున్న భారీ వాహనాలు అందులో కూరుకుపోతున్నాయి. ఆ మార్గంలో నిత్యం పాఠశాలకు వెళ్లే వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు బాధ్యత ఎవరు తీసుకుంటారని సాయిరెడ్డి అధికారుల తీరును ప్రశ్నించారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు చొరవ చూపి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి కోరారు...

# ఏకలవ్య పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టు కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో గురువారం ఉదయం సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల



ప్రిన్సిపాల్ ధర్మేంద్ర సింగ్ ఆధ్వర్యంలో జరిపించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ లు హాజరయ్యారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమం సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు రకరకాల సైన్స్ కు సంబంధించిన పరికరాలను తయారు చేసి సైన్స్ పేరు ద్వారా చూపించడం జరిగినది. విద్యార్థులు తయారు చేసిన పరికరాలను చూసి అధికారులు సంతోషం వ్యక్తం చేశారుసర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎంతో దూరం నుండి వచ్చారని వారు చదువులోనే కాకుండా ఆటల పోటీలు కూడా చాలా చురుగ్గా ఉన్నారని గతంలో కూడా జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించాలని అంతేకాకుండా చదువులో కూడా నాణ్యతమైన చదువులు చదివి గొప్ప ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు అనంతరం విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ మాట్లాడుతూ మండలంలో ఏకలవ్య పాఠశాల ఉండడం మనకు చాలా గర్వకారణం ఎందుకంటే ఎస్టి విద్యార్థులు చదువుకోలేని స్థితిలో ఉండడం చూసి ప్రభుత్వం ఈ పాఠశాలలను ప్రారంభించారని ఈ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారని పెద్దపెద్ద ఉద్యోగాలు చేసుకుంటూ పాఠశాల గర్వించదగ్గ స్థాయిలో ఉన్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధర్మేంద్ర సింగ్, ఉప ప్రిన్సిపాల్ గోపాల్, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# నేషనల్ అట్మాస్ఫిరిక్ రీసెర్చ్ లాబొరేటరీను సందర్శించిన జిల్లా కలెక్టర్

- రిసెర్చ్ స్కాలర్లు, పోస్ట్-డాక్టరల్ పరిశోధకులు దేశాభివృద్ధికి తోడ్పడాలి
- అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 విజిలెన్స్ అవగాహన వారం కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్









ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
దేశంలో వాతావరణ, అంతరిక్ష పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి పరిశోధన అభివృద్ధి కార్యకలాపాలను, సాంకేతికత అభివృద్ధి, జాతీయ అభివృద్ధికి ఉపయోగపడుతుందని, పరిశోధన అవకాశాలను రీసెర్చ్ స్కాలర్లు, పోస్ట్ డాక్టర్ పరిశోధకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం గాదంకి దగ్గర గల జాతీయ వాయు మండలీయ పరిశోధన ప్రయోగశాల కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 (ఒక వారం) విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో జాతీయ వాయు మండలీయ పరిశోధన ప్రయోగశాల డైరెక్టర్ డా. అమిత్ కుమార్ పాత్రో , విజిలెన్స్ అధికారి రఘునాథ్, విజిలెన్స్ అవేర్నెస్ కమిటీ చైర్మన్ డా. చైతన్య జైన్, ఎన్ ఎ ఆర్ ఎల్ ఏవో మల్లిక మాధురి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్. ఈ సమావేశం అనంతరం ఎన్ఏఆర్ఎల్ లో వాతావరణ పరిశోధన, రాడార్ పనిచేయు విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజిలెన్స్ ప్రాముఖ్యత మరియు కార్యాలయ పనుల్లో జాగ్రత్త, పారదర్శకత అవసరమని తెలిపారు. ఎన్ఏఆర్ఎల్ లో జరుగుతున్న పరిశోధన ముఖ్యంగా వాతావరణ అంచనా, తుఫానులు, పిడుగులు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులు వంటి సామాజిక ప్రయోజనాలకు సంబంధించిన పరిశోధనలను చేయడం అభినందనీయమన్నారు. దేశంలో వాతావరణ మరియు అంతరిక్ష పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను, సాంకేతికత అభివృద్ధి చెంది జాతీయ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్ఏఆర్ఎల్ పనులలో నిఘా మరియు అవగాహన యొక్క ప్రాముఖ్యత గురించి వివరంగా తెలపడం జరిగింది. ఎన్ఏఆర్ఎల్ కార్యకలాపాలు మరియు సామాజిక అనువర్తనాల కోసం ప్రయోగాత్మక మరియు గణన సౌకర్యాల వినియోగంపై, ముఖ్యంగా తీవ్రమైన వాతావరణం, తుఫాను, ఉరుములు, మెరుపులతో సహా వాతావరణ అంచనాలను డైరెక్ట్ తో కలిసి అక్కడ పరిసరాలను అడిగి తెలుసుకుని ఆసక్తిగా పరిశీలించడం జరిగింది. ఎన్ఏఆర్ఎల్ ప్రధాన ప్రయోగాత్మక మరియు గణన సౌకర్యాలను సందర్శించడం జరిగింది. ఎన్ఏఆర్ఎల్ హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వ్యవస్థను సందర్శించినప్పుడు, వాతావరణం మరియు తీవ్రమైన వాతావరణ సూచనపై పరిశోధన ఫలితాలు తిరుపతి జిల్లాలోని వ్యవసాయం అభివృద్ధి కార్యక్రమాలకు వాతావరణ అంచనాల పరిశోధన ఫలితాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. మొంథా తుఫాన్ వలన జిల్లాలో పెద్దగా నష్టం జరగలేదని, తుఫాన్ ప్రభావత విషయాల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేంతగా అవకాశం ఇలాంటి వాతావరణ పరిశోధన రీసెర్చ్ కేంద్రాల వల్లనే సాధ్యమైందని తెలిపారు. రీసెర్చ్ స్కాలర్లు తో మాట్లాడుతూ పరిశోధనలో ఆసక్తి చూపి దేశాభివృద్ధికి తోడ్పడాలని కేంద్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశోధనా పరంగా అందిస్తున్న అవకాశాలను ప్రోత్సాహక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఏఆర్ఎల్ రీసెర్చ్ స్కాలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ



ప్రజా భూమి ప్రతినిధి – తిరుచానూరు
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌తో కలిసి ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం సాయంత్రం టీటీడీ బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు, శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలో శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నవంబరు 11వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుందన్నారు. నవంబరు 16వ తేదీన లక్షకుంకుమార్చన అంకురార్పణ నిర్వహిస్తారని చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా నవంబరు 17న ధ్వజారోహణం, 21న గజ వాహనం, 22న స్వర్ణరథం, గరుడ వాహనం, 24న రథోత్సవం, 25న పంచమితీర్థం, 26న పుష్పయాగం నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాధ్ తదితరులు పాల్గొన్నారు...

# వైభవోపేతం..శ్రీ కల్యాణ వెంకన్న పుష్పయాగం..!

- వివిధ రకాల పుష్ప, పత్రాలతో స్వామికి నివేదన
- ఊరేగింపుగా తీసుకువచ్చిన చెవిరెడ్డి కుటుంబీకులు
- శాస్త్రోక్తంగా స్వామి, అమ్మవార్లకు జరిగిన పుష్పయాగం





ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి రూరల్
పరమ పవిత్రమైన కార్తీక మాసంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం పుష్ప యాగ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. పరిమళ భరిత సువాసనలు వెదజల్లే 14 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు. రంగు రంగుల పుష్పాలు, పత్రాల మధ్యన కొలువుదీరిన స్వామి, అమ్మవార్ల వైభవం భక్తులకు కనువిందు చేసింది. గత నెలలో నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాల్లో అర్చకులు, ఉద్యోగులు, భక్తుల వల్ల తెలియక జరిగిన తప్పులు, దోషాల నివారణకై ఆలయంలో పుష్ప యాగం నిర్వహించడం ఆనవాయితీ. ఆలయంలోని%వా% కల్యాణ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారికి పుష్ప యాగ మహోత్సవంను కన్నుల పండువుగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను పట్టు వస్త్ర స్వర్ణాభరణాలతో అందంగా అలంకరించి వేద మంత్రాల నడుమ పుష్ప కైంకర్యం చేశారు. చామంతి, వృక్షి, సంపంగి, సెంటు జాజులు, పొగడ, రోజా, గన్నేరు, మల్లె, మొల్లలు, కనకాంబరం, తామర, కలువ, మొగలి రేకులు వంటి పుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ తదితర పత్రాలతో స్వామి, అమ్మవార్లను అర్చించారు. ఈ సందర్భంగా వేదపండితులు రుగ్వేదం, శుక్లయజుర్వేదం, కృష్ణ యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాలను పఠించి స్వామి, అమ్మవార్లకు సాంత్వన కలిగింప చేశారు. ఆలయ అర్చక స్వాములు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో 20 సార్లు స్వామి, అమ్మవార్లను అర్చించారు. ఉత్సవమూర్తులకు నిండుగా పుష్ప, పత్రాలతో ముంచెత్తి నివేదన చేపట్టారు. ఆ తరువాత ఆలయ మాడ వీధులలో ఊరేగింపుగా బయలుదేరిన స్వామి, అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. ఈ పుష్పయాగంకు దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి రక, రకాల పుష్పాలు, పత్రాలను తీసుకు వచ్చి యాగానికి వినియోగించారు. కల్యాణ వెంకన్న పుష్పయాగ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**ఊరేగింపుగా తీసుకువచ్చిన చెవిరెడ్డి కుటుంబీకులు**

శ్రీ కల్యాణ వెంకన్న ఆలయంలో జరిగే పుష్ప యాగానికి వినియోగించే వివిధ రకాల పుష్ప, పత్రాలను ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబీకులు గ్రామస్తులతో కలసి ఊరేగింపుగా తీసుకువచ్చారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డిలక్ష్మి, సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, మంజుల దంపతులతో పాటు గ్రామపెద్దలు, ఆలయ అధికారులు, సిబ్బంది పుష్పాలు, పత్రాలను గ్రామంలో ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చి స్వామి, అమ్మ వార్లకు నివేదించారు.





## వికాస్ జూనియర్ కాలేజ్ ని సందర్శించిన ఎంఈఓ ముని సుబ్రహ్మణ్యం



ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ
బి.ఎన్ కండ్రిగ మండల కేంద్రంలో ఉన్న వికాస్ జూనియర్ కాలేజీలో బాలురకు మరియు బాలికలకు ప్రత్యేకమైన టాయిలెట్ సదు పాయాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల తరగతి గదులు తనిఖీ చేయడం చేశారు. విద్యార్థుల యొక్క అభ్యున్నతి గురించి వారి యొక్క చదువు వివరాలు తెలుసుకోవడం జరిగింది. ప్రత్యేకంగా సైన్స్ విద్యార్థులకి ఎంతో అమూల్యమైన సూచనలు చేయడం జరిగింది నీట్, ఎంసెట్, ఐ.ఎస్.ఎస్.ఆర్ గురించి ఉన్నత విద్యని ఎలా అధిరోహించాలి కృషి పట్టుదల శ్రమతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వికాస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఉగుమూడి మనోహర్ ప్రిన్సిపల్ కత్తి.హేమచంద్ర కళాశాల అకాడమిక్ కో – ఆర్డినేటర్ వెంకటరమణ, అధ్యాపకులు బృందం పాల్గొన్నారు...

## చిట్టమూరు పి ఎ సి ఎస్ కార్యాలయంలో రైతులకు యూరియా పంపిణీ

### రైతులకు యూరియా కొరత రానివ్వం
### మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు
చిట్టమూరు మండలంలో ఉన్న రైతులు యూరియా కొరత లేకుండా ఉండాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు పాలనలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సహకారంతో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండు బోయిన కస్తూరయ్య రైతులకు యూరియాను అందజేయడం జరిగింది. కిషోర్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సహకారంతో చిట్టమూరు మండలంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ఉద్దేశంతో వ్యవసాయ కమిటీ చైర్మన్ కస్తూరయ్య ఆధ్వర్యంలో యూరియాను అవసరమైన రైతులందరికీ యూరియా కార్డుల ద్వారా యూరియాను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపర్తి బాబు నాయుడు, నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి, రషీద్, కాపులూరు చెంచురామాచారి ,మేరగాల మధు యాదవ్ గ సీఈఓ లక్ష్మీప్రసాద్ రావు,అగ్రికల్చర్ సిబ్బంది పాల్గున్నారు.



భారత ప్రభుత్వం సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో

# విక్రమ్ జూనియర్ కళాశాలలో స్వచ్ఛోత్సవ్ నిర్వహణ




ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్
నాయుడుపేట, అక్టోబర్ 30 – యువత స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో నాయకత్వ పాత్ర పోషించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రతినిది శ్రీ పి హరికృష్ణ పిలుపునిచ్చారు. పి హరికృష్ణ మాట్లాడుతూ, స్వచ్ఛత హీ సేవా 2.0 కార్యక్రమంలో యువత ప్రముఖపాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గంచడం లో విద్యార్థులు ఒక్క అడుగు ముందుకు వేసి ప్లాస్టిక్ రహిత భారతదేశం నిర్మిచడం లో తమదైనా పాత్ర పోషించాలన్నారు, ఇందుకు పునాదిగా కళాశాల నుండే ప్రారంభించాలని తెలియజేసారు.. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని శ్రీ హరికృష్ణ పేర్కొన్నారు. పలు కేంద్ర ప్రభుత్వ పథకాలు స్వచ్ఛ భారత్ అభియాన్ తో అనుసంధానమై, దేశంలోని యువత ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని ఆయన వివరించారు. గత దశాబ్ద కాలంలో స్వచ్ఛ భారత్ అమలుతో దేశంలో పారిశుధ్య మౌలిక సదుపాయాలు, యువతల భద్రత, పరిశుభ్రత గణనీయంగా మెరుగుపడ్డాయని ఆయన అన్నారు. సీడీపీఓ నాయిడుపేట శ్రీమతి ఉమామహేశ్వరి మాట్లాడుతూ విద్యార్థినులు పౌష్టిక ఆహారం తీసుకుని జంక్ ఫుడ్ ని బహిష్కరించి ఆరోగ్యవంతమైన వికసిత్ భారతదేశం వైపు అడుగులు వేయాలని తెలిపారు,స్వచ్ఛతని ప్రజలకి చేరువచ్చేయడంలో అంగన్వాడీ కేంద్రాలు ముందంజలో ఉంటాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హీ సేవా అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కామిరెడ్డి సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ యమ్ నరేంద్ర మరియు విద్యార్థినులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నవంబర్ 3న సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి ఆత్మీయ సమావేశం

## - ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పద్మనాభరాజు

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల ఆత్మీయ సమావేశం నవంబర్ మూడవ తేదీన నిర్వహిస్తున్నట్టు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పద్మనాభరాజు పేర్కొన్నారు. నవంబర్ 3వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12:00 వరకు ధర్మకర్తల మండలి సభ్యుల ఆత్మీయ సమావేశం జరగనుంది. సమావేశానికి నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని చైర్మన్ పద్మనాభ రాజు తెలిపారు.ఆయనతోపాటు జిల్లా టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్, డిసిసిబి అధ్యక్షులు అమాస రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హేమలత, డాక్టర్ చందన స్రవంతి, పార్లమెంటు ఉపాధ్యక్షులు సతీష్ నాయుడు, పలువురు ప్రముఖులు, నియోజకవర్గంలోని ఏడు మండలాల టిడిపి మండల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, నాబినేటెడ్ పదవులు పొందిన వారు, ద్వితీయ శ్రేణి నాయకులు, పార్టీ శ్రేయోభిలాషులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ



నేపథ్యంలో ఆత్మీయ సమావేశం సంబంధించి అవసరమైన ఏర్పాట్లలో ఆలయ చైర్మన్ పద్మనాభరాజు నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పద్మనాభరాజు నవంబర్ మూడో తేదీన ఉదయం ఎనిమిది గంటలకు పిచ్చాటూరు నుంచి పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులతో కలిసి ర్యాలీగా బయలుదేరి నాగలాపురం మీదుగా సురుటుపల్లి ఆలయానికి చేరుకుంటారు. అనంతరం నియోజవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి అధ్యక్షతన ధర్మకర్తల మండల సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలోనే సురుటుపల్లి ఆలయ అభివృద్ధికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఆలయ మాడవీధుల్లో సిమెంటు రోడ్డు నిర్మాణం, ప్రారంభ దశలో ఉన్న కోనేరు నిర్మాణం దాతల సహకారంతో పూర్తి చేయడం, భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించి ఇందుకు సంబంధించిన పలు తీర్మానాలు కూడా ఆలయ ట్రస్ట్ బోర్డు ఆమోదించే అవకాశాలు ఉన్నాయని చైర్మన్ పద్మనాభ రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

## -ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాంక్ష

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన ఆడిటోరియం ను ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందు పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో తామంతా పాఠశాలల్లో నేలపై కూర్చొని చదివామని, కిరోసిన్ దీపాలు, వీధి దీపాలు వెలుతురులతో విద్యను అభ్యసించామని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. అయితే ప్రస్తుతం విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతోపాటు, ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని, చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే అభిలషించారు. ఈ క్రమంలో పాఠశాల విద్యార్థులు నిర్వహించిన యోగ విన్యాసాలు అందరిని ఆకట్టుకుంది. యోగ విన్యాసాలు నిర్వహించిన విద్యార్థులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం కస్తూరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఏపీఎన్జీవో తాలూకాల ఎన్నికలు

- సత్యవేడులో ప్రారంభించిన నూతన తిరుపతి జిల్లా ఏపీఎన్జీవో ఎన్నికలు
- కార్యక్రమంలో సురేష్ బాబు, బొప్పన లలిత్ కుమార్
- 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

నూతన తిరుపతి జిల్లా ఏపీఎన్జీవో ఎన్నికల సందర్బంగా గురువారం సత్యవేడులో తాలూకాల ఎన్నికలతో ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా ఏపీఎన్జీవో చైర్మన్ సురేష్ బాబు, జిల్లా ట్రెజరర్ బొప్పన లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై, కొత్తగా ఎన్నిక కాబడిన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన్నారు. ఈ సందర్బంగా సురేష్ బాబు, బొప్పన లలిత్ కుమార్ మాట్లాడుతూ ఏపీఎన్జీవో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు సత్యవేడులో తాలూకాల ఎన్నికలతో ప్రారంభించడం జరిగినదన్నారు. ఇదే ఉత్సాహం తో దశల వారిగా అన్ని తాలూకాలు ఎన్నికలకు సిద్ధం చేస్తూ ముందుకు సాగుతామన్నారు. ఏపీ ఎన్జీ జిఓ అసోసియేషన్ సత్యవేడు ఎన్నికల అధికారిగా ఎస్. జనార్ధన్, తిరుపతి జిల్లా ఎన్నికల షెడ్యూల్ ప్రకారము, నామినేషన్లు స్వీకరించుటం జరిగినదన్నారు. నామినేషన్ కార్యక్రమంలో పి.యూసఫ్ ఖాన్, సామ్యూల్ ప్యానల్ తరపున 11 పోస్టులకు గాను, 11 నామినేషన్ మాత్రమే సమర్పించుట జరిగినదన్నారు. మధ్యానం 2 గంటల వరకు ఏ ఇతర నామినేషన్లు, రానందువలన ఎన్నికల అధికారి ప్యానల్ సభ్యులను ఏకగ్రీవం చేస్తున్నట్లు తెలిపారన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారు సత్యవేడు తాలూకా అధ్యక్షులుగా యూసఫ్ ఖాన్, కార్యదర్శిగా సామ్యూల్, కోశాధికారిగా మల్లికార్జున, సహ అధ్యక్షులుగా లీలామాధవ్ తో సహా ప్యానల్ 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు, ప్రకటించడమైనదన్నారు. ఈ ప్యానల్ సభ్యులు గురువారం నుండి మూడు సంవత్సరములు లేదా తదుపరి ఎన్నికలు జరుగువరకు కొనసాగింపబడుదురన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారిగా కే .గిరిబాబు, పరిశీలకులుగా రఘు, వ్యవహరించడం జరిగినదన్నారు.



# అధిక వర్షాలు - వరి నాట్లు పొలాలను కాపాడుకోండి

## బి డా. వి. సుమతి, సహ పరిశోధన సంచాలకులు

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

తిరుపతి జిల్లాలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల వల్ల వరి పంటల పరిస్థితిని పరిశీలించుటకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, సహ పరిశోధన సంచాలకులు, తిరుపతి, డా. వి సుమతి, ప్రధాన శాస్త్రవేత్తలు, డాక్టర్ పి మహేశ్వరరెడ్డి, డాక్టర్ కె. విశ్వనాథ్ , డా. పి.ఎన్. హారతి, జిల్లా ఏరువాక కేంద్రం చిత్తూరు, (డాట్ సెంటర్), కోఆర్డినేటర్ డా. ఎ. రామకృష్ణా రావ్, మండల వ్యవసాయ అధికారి, నాగలా పురం, కే. చిట్టిబాబు మరియు రైతు సేవ కేంద్రా%శీ%, ఏ.ఈ.ఓ, భరత్ కుమార్ సంయుక్తంగా కలిసి నాగలాపురం మండలం లోని కొట్టకాడు, వేంబాకం గ్రామాలలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించారు. ప్రస్తుతం వరి నాట్లు వేసి 15 నుంచి 20 రోజులు అయినట్లు గుర్తించారు. అధిక వర్షాలకు లోతట్టు ప్రాంతాలలో వరి పంటలు ముంపుకు గురైనట్లు గమనించారు. అధిక వర్షాల వల్ల వరి నాట్లు ముంపుకు గురైన పొలాలలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి డా. వి. సుమతి, సహ పరిశోధన సంచాలకులు, తిరుపతి వారు మాట్లాడుతూ రైతులు ఈ క్రింది పనులు వెంటనే చేపట్టాలని కోరారు. నీటి పారుదల సదుపాయం కల్పించాలి: పొలంలో వర్షపు నీరు నిల్వ నీటిని వెంటనే బయటకు పంపే రీతిలో కాలువలు ఏర్పాట్లు చేయాలి. పోషకాల సరఫరా: వర్షాలు ఆగిపోయిన తర్వాత ఎకరానికి యూరియా 10 కిలోలు, జింక్ సల్ఫేట్ 5 కిలోలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 20 కిలోలు/ఎకరానికి వేసుకోవాలి. అధిక తేమ కారణంగా అగ్గి తెగుల, పొడ తెగులు వచ్చే అవకాశం ఉంది. కావున తెగుళ్ళు నివారణకు గాను ట్రైసైక్లోజోల్ లేదా



కార్బెండజిమ్ 1 గ్రాం/లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆకుముడుత మరియు కాండం తొలిచే పురుగు ఆశించి నష్టం కలిగజేయడానికి అవకాశం ఉంది కావున క్లోరాన్ ట్రానిలిప్రోల్: 0.3 మి

# భగవద్గీత పై హిందువుల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు చేసిన మడకశిర ఎమ్మెల్యే-ఎం.ఎస్ రాజును టిటిడి బోర్డు నుండి తొలగించాలి

ప్రజా భూమి ప్రతినిధి – తిరుచానూరు

హిందూ జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు మునిరామ్ రెడ్డి ఈ భగవద్గీత పట్ల కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు వెంటనే క్షమాపణలు చెప్పాలి. అదే విధంగా టిటిడి బోర్డు నుండి వెంటనే తొలగించాలని హిందూ జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు మునిరామ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రపంచానికి మార్గదర్శన మైనటువంటి భగవద్గీత పట్ల ఇంత దారుణంగా మాట్లాడిన వ్యక్తి పట్ల సి.యం చంద్రబాబు నాయుడు, టిటిడి చైర్మన్, ఈవో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. బిజెపి నాయకులు, టిటిడి బోర్డు సభ్యులు బానుప్రకాష్ రెడ్డి కూడా వెంటనే హిందువులకు క్షమాపణలు చెప్పాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులంతా ఆగ్రహించకముందే పార్టీ, టిటిడి తగిన చర్యలు తీసుకుంటే మంచిదని చేతులు కాలాక ఆకులు పట్టుకున్న విదంగా కాకుండా తక్షణమే చర్యలు తీసుకుంటే మరొకరు ఇలా మాట్లాడారని మునిరామ్ రెడ్డి సూచించారు...



# జాతీయ స్థాయి కరాటే పోటీలలో విజేతగా నిలిచిన శ్రీ చైతన్య విద్యార్థిని

ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్




తిరుపతి జిల్లా స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న ఎన్.ప్రజ్ఞశ్రీ అనే విద్యార్థిని సెకండ్ డ్రీమ్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పుదుచ్చేరిలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని మూడవ స్థానాన్ని గెలుపొంది కాంస్య పతకాన్ని చేజిక్కించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రూపాదేవి మాట్లాడుతూ.. నిరాయుధంగా శత్రువుని ఎదురించడంలో కరాటేకి మించిన విద్య లేదని, శారీరక, మానసిక దృఢత్వానికి కరాటే చాలా అవసరం అని తెలుపుతూ గెలుపు పొందిన విద్యార్థినిని అభినందించారు. ఏజిఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి విద్యతో పాటుగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా వారిలో క్రమశిక్షణ పెంపొందుతుందని తెలిపి చిన్న వయసులోనే ఇంతటి గొప్ప విజయాన్ని పొందిన ప్రజ్ఞశ్రీ ని అభినందించారు...

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు :.ఎన్. కండ్రిగ ఎస్సై

ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బియన్ కండ్రిగ మండలంలో ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారి పై కఠిన చర్యలు తప్పవని ఎస్సై హరిప్రసాద్ హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రత కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియ మాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచిం చారు. వాహనదారులు వాహనానికి సంబంధించిన ఆర్సి ఇన్సూరెన్స్ పొల్యూషన్ డ్రైవింగ్ లైసెన్స్ ధ్రువ పత్రాలను వాహనంలో తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, వేగంగా వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనల పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ట్రాఫిక్ భద్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని ఎవరూ చట్టాన్ని తేలికగా తీసుకోరాదని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్ఐ, సుధీర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# పాపా నాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ



ప్రజా భూమి ప్రతినిధి – ఏర్పేడు

పాపా నాయుడుపేట పాఠశాలకి ఎస్ ఎస్ సి 1974 –75 పూర్వ విద్యార్థుల బృందం తమ వంతు పాఠశాల అభివృద్ధిలో భాగంగా పాఠశాలలో జరిపే ముఖ్యమైన దినోత్సవాలు ప్రతి రోజు పాఠశాలలో జరిగే ప్రార్థన నిర్వహించడానికి 41 వేల రూపాయల విలువైనటువంటి రెండు స్పీకర్ బాక్స్ లు ఒక మైకు ఒక ఆంప్లిఫైర్ ను ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల బృందం తరపున తంబా సుబ్రహ్మణ్యం ఎక్స్ సర్పంచ్ మరియు వి.లక్ష్మీపతి, పి.చెంచు కృష్ణ పిళ్లై, ఏ.దామోదర రెడ్డి, పీఎం సుబ్రహ్మణ్యం ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మారయ్యకి అందివ్వడం జరిగింది...

# జంగాలపల్లి మాజీ సర్పంచ్ జె.యర్ కృష్ణయ్య కర్మక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కుమారుడు

ప్రజా భూమి ప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం జంగాలపల్లి మాజీ సర్పంచ్ జె.ఆర్ కృష్ణయ్య ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. వారి కర్మ క్రియల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ, వెంకటేశ్వర్లు, శేష చలం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు...



## సబ్‌డివిజన్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం







ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు

తిరుపతి జిల్లా గూడూరు స్థానిక పోలీస్ సబ్‌డివిజన్ శాఖ ఆధ్వర్యంలో అత్యవసర సేవల కోసం భారీ రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర విభాగాలు భాగస్వామ్యంగా పాల్గొన్నారు. పోలీసులు, షీ.టీం సభ్యులు, రెడ్ క్రాస్, రొటరీ క్లబ్ వంటి సంస్థలు సంయుక్తంగా ముందుండి నడిపించారు. రక్తదానం ప్రాధాన్యతను వివరిస్తూ..పోలీస్ అధికారులు యువతను చైతన్యం చేయడంతో పాటు, రక్తదానం చేయడం ద్వారా జీవితాలను ఎలా రక్షించవచ్చో వివరించారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఇవ్వాళ సమాజానికి తాము గర్వంగా నిలబడినట్లు తెలిపారు. నిర్వహకులు మాట్లాడుతూ..ఈ కార్యక్రమం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రక్తం కల్పించడం ఎంత ముఖ్యమో ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, మీడియా, స్వచ్ఛంద సంస్థలు, ముదస్తిథులు సహకారం వల్ల కార్యక్రమం ఎంతో విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. రక్తదానంలో ముందుకు వచ్చిన ప్రతి దాతకు కృతజ్ఞతలు తెలిపి అందరూ సామాజిక సేవ కార్యక్రమాల్లోనూ రక్తదానం వంటి కార్యక్రమాల్లోనూ మందుగా పాల్గొనాలని అభిప్రాయపడ్డారు. గతంలో కూడా పోలీస్ శాఖ, ఇతర సంస్థల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇకపైనూ ప్రజాసేవలో ముందుండే కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు పేర్కొంది. ప్రజల్లో సేవా ఉత్సాహాన్ని మరింతగా పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గూడూరు ప్రాంత ప్రజలకు గొప్ప సందేశం నింపబడింది. రక్తదానానికి ప్రజలు ముందుకు రావడమే కాకుండా ఏర్పడిన అవగాహనతో అత్యవసర సన్నద్ధత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు...

## వాకాడులో ప్రత్యేక ఆధార్ సెంటర్ ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రంలో ఉన్న ఎస్ ఏ ఎల్ సి ఇ ఎఫ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గురువారం ఉదయం ప్రత్యేక ఆధార్ సెంటర్ ను తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్,ఎంపీడీవో సాయి ప్రసాద్ లు ప్రారంభించారు.విద్యార్థుల సౌకర్యార్థం ప్రారంభిస్తున్న ఈ ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని వారు సంయుక్తంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు,ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


### -మరో పోరాటానికి సిద్ధం: సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి వైద్యం:

స్విమ్స్ కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సమస్య పరిష్కరించకపోతే మరో పోరాటానికి సిద్ధం అవుతామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి హెచ్చరించారు. అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గురువారం స్విమ్స్ కార్మికులు స్విమ్స్ ఎన్టీఆర్ విగ్రహం నుండి టీటీడీ పరిపాలన భవనం వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు జి బాలసుబ్రమణ్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ జయచంద్ర ప్రసంగించారు. ఈ సందర్భంగా కందారపు మురళి మాట్లాడుతూ స్విమ్స్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని గత మూడు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న పరిష్కారం కాని నేపథ్యంలో గత జూన్ నెలలో పది రోజులు పాటు నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, టీటీడీ స్విమ్స్ సమన్వయంతో యాక్సి అనే కమిటీ ఏర్పాటు చేసి మూడు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. స్విమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఏళ్ల తరబడి అధికారులను వేడుకుంటున్న కార్మికుల పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారని ఇదిగో చేస్తాం అదిగో చేస్తాం మీరందరూ మా కుటుంబ సభ్యులే అని చెబుతూ సమస్యను మాత్రం పరిష్కరించడం లేదనిన్నారు. కార్మికులపై విపరీతమైన పని భారం మోపుతున్నారు. అన్ని రకాల పనులు కార్మికుల దగ్గరే చేయించడం రోడ్లు ఊడ్చడం దగ్గర నుంచి రోగులకు శాంపుల్స్ తీసుకోవడం వరకు బెడ్లు మార్చడం నుంచి ఆపరేషన్ థియేటర్లో రోగులకు అన్ని రకాల టెస్టులు సౌకర్యాలు కల్పించే వరకు అన్ని పనులు కార్మికుల దగ్గర చేయించడం పేరు మాత్రం శానిటేషన్ అని పెట్టడం ఇది ఎంతవరకు న్యాయమన్నారు. అధికారులు మూడు మాసాల గడువులో సమస్య పరిష్కారం చేస్తామని సమ్మె కాలంలో కార్మికులకు హామీ ఇవ్వడం జరిగిందని ఆ హామీ ప్రకారం వెంటనే సమస్యను పరిష్కరించాలని లేదంటే ఎనిమిది వందల మంది కార్మికులు శానిటేషన్ పేరు మార్చకుండా మొండిగా వ్యవహరిస్తున్నారు కనుక పేరుకు తగ్గ విధంగానే శానిటేషన్ సంబంధించిన పనులు ఊడ్చడం కడగడం మాపు వేయడం లాంటి పనులు మాత్రమే చేయాలి. మిగిలిన అన్ని రకాల పనులు కార్మికులు ఆపేసి వర్క్ టూ రూల్' పాటించాల్సిందని హెచ్చరిస్తున్నామన్నారు. అధికారులు మాట తప్పి కార్మికులకు మాయమాటలు చెప్పి సమస్యను దాటవేస్తూనే ఉన్నారు తప్ప పరిష్కరించడం లేదని తక్షణం సమస్య పరిష్కారం కాకపోతే జరిగే పరిణామాలు అన్నిటికీ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆ పరిస్థితి తెచ్చుకోకుండా వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ధర్నా అనంతరం టీటీడీ జేఈవో వీర బ్రహ్మంగారికి కార్మిక బృందం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించి సమస్యను తెలియజేయడం జరిగింది. జేఈవో మాట్లాడుతూ ఈ సమస్యల పట్ల వెంటనే స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి కుమార్ ను పిలిచి చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే వేణుగోపాల్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం మాధవ్, సిఐటియు నగర అధ్యక్షురాలు పి బుజ్జి, స్విమ్స్ కార్మికులు రవి సూరి ముత్తు వెంకటేష్ గోపి భాష మునికృష్ణ వెంకటేష్ , మునేంద్ర జయమ్మ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ సమయంలో అధికారుల చాకచక్యానికి పని తీరుకు హృదయపూర్వక అభినందనలు



ప్రజాభూమి ప్రతినిధి - చంద్రగిరి

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావంతో పలు గ్రామాల ప్రజలు తీవ్రమైన వర్షాలు గాలి వానలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తుఫాన్ ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి గ్రామాల వారీగా ప్రమాద ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయడం. సహాయక బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా అధికారులు సమర్థవంతంగా వ్యవహరించారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా గాలి వానల నడుమ కూడా విధుల్లో నిబద్ధతతో పని చేసిన అధికారుల తీరు నిజంగా ప్రశంసనీయం. ప్రజల ప్రాణ నష్టం జరగకుండా ఆస్తి నష్టం తగ్గించే దిశగా వేగంగా చర్యలు తీసుకున్నారు. క్షేత్ర స్థాయిలో పహారా కాస్తూ..ప్రజలతో నిరంతర పర్యవేక్షణ కొనసాగించిన అధికారుల సేవాభావం ప్రభుత్వ పరిపాలనకు ఆదర్శంగా నిలిచింది. తుఫాన్ సమయంలో సహకరించిన పాత్రికేయ మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తుఫాన్ ప్రభావంతో చంద్రగిరి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో క్షేత్ర స్థాయి పరిస్థితులను సోషల్ మీడియా ద్వారా..ఫోన్ ద్వారా పాత్రికేయ మిత్రులు ఎప్పటికప్పుడు తెలియజేశారు. పాత్రికేయులు ప్రజల సమస్యలను వేగంగా పంచుకోవడం ద్వారా అధికారులతో సమన్వయం చేసుకొని తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లభించింది. మీరు అందించిన విలువైన సమాచారంతో పెద్ద ప్రమాదాలను అరికట్ట గలిగాము. ఇటువంటి సంక్షోభ సమయంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించిన పాత్రికేయ మిత్రుల సేవ నిజంగా ప్రశంసనీయం. నియోజకవర్గ అభివృద్ధి దిశగా కూడా ఇదేవిధంగా సహకారం కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రజల రక్షణ కోసం పగలు, రాత్రి తేడా లేకుండా కృషి చేసిన ప్రతి అధికారికి, సిబ్బందికి మరియు పాత్రికేయ మిత్రులకు పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు...

## ఎస్సై అజయ్ అధ్వర్యంలో రక్తదాన శిబిరంకు కదిలిన దొరవారిసత్రం యువకులు

### -ఎస్సై పిలుపుతో ఏకోల్లు మాజి ఎంపిటిసి ఉదయకుమార్, ప్రజాభూమి రీజనల్ బ్యూరో విద్యాసాగర్ అధ్వర్యంలో యువకులు రక్తదానం





ప్రజాభూమిప్రతినిధి - దొరవారిసత్రం

తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలతో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నాయుడుపేట రూరల్ సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులు ఓజిలి పోలీస్ స్టేషన్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు ఆదేశాలతో నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు ఆధ్వర్యంలో దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్ తన మండలం నుండి అధిక సంఖ్యలో రక్తదానం చేయడానికి యువకులను తరలించారు. దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్ పిలుపుమేరకు మండల తెలుగుదేశం సీనియర్ నాయకులు ఏకోల్లు మాజీ ఎంపీటీసీ సీనియర్ పాత్రికేయులు బందెల ఉదయ్ కుమార్, మాజి భారతీయ జనతా పార్టీ ఓబిసి జిల్లా కార్యదర్శి ప్రజాభూమి రీజనల్ బ్యూరో వల్లిపి విద్యాసాగర్ అధిక సంఖ్యలో యువకులను రక్తదాన శిబిరానికి ఎస్సై అజయ్ కుమార్ ఆధ్వర్యంలో తీసుకొని వెళ్లి రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఓజిలి పోలీస్ స్టేషన్ నందు ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో రూరల్ సర్కిల్ పరిధిలోని పోలీసుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. రక్తదాన శిబిరం విజయవంతం అవడంతో నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు సర్కిల్ పరిధిలోని ఎస్సైలు అజయ్ కుమార్, శ్రీకాంత్ , నాగరాజుకు వారి సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో ఆనం గోపి, జి రామయ్య(ప్రభ దొరవారిసత్రం రిపోర్టర్), వి శశి, హరీష్, బాబి, చందు, ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలోనే అధిక సంఖ్యలో ఏకోల్లు గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

## కోట-విద్యానగర్ ప్రాంతాల్లో రోడ్లు ప్రజలకు నరకం చూపిస్తున్నాయి

- ఇష్టారాజ్యంగా రహదారులను తవ్వేస్తున్నారు
- కేబుల్ కాంట్రాక్ట్ ర్ అధికారుల మధ్య కానరాని సమన్వయం
- పైపు లైన్లు, భూగర్భ కేబుళ్ల కోసం యథేచ్ఛగా రోడ్ల తవ్వకం
- ఒక వైపు నుంచి కొత్త రోడ్డ వేస్తే మరో వైపు నుంచి తవ్వేస్తున్న వైనం
- తిరిగి రోడ్లను పూడ్చడంలో అంతులేని నిర్లక్ష్యం
- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు
- నిర్లక్ష్యానికి భాద్యులేవరు.. చెప్పాలంటూ ప్రజలు ఆగ్రహం
- వాహనాలు ఇరుక్కొని పోతూ ప్రమాదం పొంచివున్నా.. అధికారులు స్పందించారా...
- కోట పట్టణంలోని చల్ల కాలువ వద్ద కేబుల్ కోసం తవ్విన గుంతల పై ప్రజా ఆగ్రహం
- నిద్రవస్థలో ఆర్ అండ్ భి శాఖ అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట పట్టణంలోని చల్ల కాలువ వద్ద అండర్ కేబుల్ కోసం తవ్విన భారీ గుంతలు కారణంగా ప్రమాదాలు సంభవిస్తున్నా సంబంధిత అధికారుల్లో స్పందన రావడం లేదు. ఇటీవల ఓ నెట్వర్క్ నిర్వహకులు అండర్ కేబుల్ కోసం కోట క్రాస్ రోడ్డు నుంచి పెట్రోల్ బంకు వరకు భారీ గుంతలను తవ్వి కేబుల్ అమర్చుకున్నారు. గుంతలను పూడ్చడంలో నిర్లక్ష్యం కనబరిచారు. దీంతో రోడ్డు మార్జిన్ దిగుతున్న భారీ వాహనాలు అందులో కూరుకుపోతున్నాయి. ఆ మార్గంలో నిత్యం పాఠశాలకు వెళ్లే వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు బాధ్యత ఎవరు తీసుకుంటారో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. కేబుల్ వేసే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల బాగున్నా రోడ్లను ధ్వంసం చేస్తున్నారు. కేబుల్ కోసం తవ్విన గుంతలు సక్రమంగా పూడ్చితే ఈ పరిస్థితులు వచ్చేవి కావు అనేది సత్యం. కార్పొరేట్ అనే గర్వం ఉందా..అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కోట మండలంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లు ప్రజలకు నరకం చూపిస్తున్నాయి. ఒక వైపు కొత్త రోడ్ల నిర్మాణంచేస్తుంటే మరో వైపు నుంచి నీటి సరఫరా భూగర్భ మురుగు నీటి వ్యవస్థ భూగర్భ కేబుల్ వ్యవస్థ కోసం తవ్వకాలు జరుపుతున్నారు. దీని వల్ల రహదారులన్నీ చిందరవందరగా తయారవ్వడంతో పాటు కోట్ల రూపాయలు ప్రజా ధనం వృథాగా మారుతోంది. ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఇతర విభాగాలు, శాఖల అధికారుల మధ్య సమన్వయం లేకపోవడమే దీనికి ప్రధాన కారణమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భూ గర్భం కేబుల్ వైర్లు వేసేటప్పుడు ఆర్ అండ్ భి అధికారులు ఉండాలి. రెవిన్యూ అధికారులు మార్కింగ్ ఇవ్వాలి రోడ్డు ప్రక్కన తవ్వి భూ గర్భ కేబుల్ వేసిన వెంటనే జెసీబి లతో గుంటలు బాగా పూడ్చి గ్రావెల్ పోసి చదును చేసి వాహనాలు దిగపడకుండ తగు చర్యలు చేపట్టాలి. కానీ కాంట్రాక్టు కు తమ ఇష్టా రాజ్యంగా రోడ్ల ను తవ్వేసి భూ గర్భ కేబుల్ వేసి పైనె పూడ్చి చేతులు దులుపు కుంటున్నారు. దింతో వాహనాలు గుంటల్లో ఇరుక్కొని పోయి ఇబ్బంది పడుతున్నారు. ప్రజల సంక్షేమం కోసం పని చేయాల్సిన అధికారులు నిద్రవస్థలో ఉన్నారు. వెంటనే జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన ట్రైనీ ఐఏఎస్ అధికారి



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా వేమూరు గ్రామంలోని అయ్యప్ప నాయుడు రైతు ప్రకృతి వ్యవసాయ పొలాలను ట్రైనీ ఐఏఎస్ అధికారి సందీప్ రఘువంశి పరిశీలించడం జరిగింది. తక్కువ పెట్టుబడితో పలు రకాల పంటలతో నిరంతరం ఉత్పత్తినిస్తూ రైతుకు నిరంతరం ఆదాయం వచ్చేటు వంటి ఏటీఎం మోడల్ జరిగింది. జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి డిపిఎం షణ్ముఖం వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలోని ఏటీఎం మోడల్ లో వేసిన ఆకుకూరలు, కూరగాయలు, తీగజాతి పండ్ల మొక్కలను చూపిస్తూ భూమిని తక్కువ దుక్కు దున్నకుండా పంటలు ఏ విధంగా పండించవచ్చు భూమిని దున్నకుండా ఉండడం వల్ల 365 రోజులు పచ్చని పంటలతో ఉండడం వల్ల భూమి ఎలా సారవంతమవుతుందో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని చూపిస్తూ వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో ఉన్నటువంటి తొమ్మిది సార్వత్రిక సూత్రాలను చక్రం రూపంలో చూపించి తొమ్మిది సార్వత్రిక సూత్రాల యొక్క ప్రాముఖ్యతను డిపిఎం షణ్ముగం వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో ప్రధానమైనటువంటి ప్రీ మాన్సూన్ డ్రై సోనింగ్ పి.ఎం.డి.ఎస్ 30 రకాల విత్తనాలతో పంటలను ముందుగా ఏ విధంగా చల్లుకొని పశుగ్రాసంగా వినియోగించాలో వివరించారు...

## పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం





ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా తొట్టంబేడు మండలం చిట్టతూరు పంచాయతీ గణపతి పురం గిరిజన కాలనీ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 66 వ వారం శ్రీమతి డొక్కా.సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా. సీతమ్మ అన్నదాన కార్యక్రమం పేట.చంద్రశేఖర్, పేట.చిరంజీవి, గంధం. శీను, కల్లిపూడి వెంకటేష్, ప్రదీప్ కుమార్, తేజ, మనీ, దినేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు...

ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

శుక్రవారం , 31 అక్టోబర్, 2025

# నాణ్యతలోపం ఉంటే ఉపేక్షించేది లేదు

## -రోడ్ల నిర్మాణాల నాణ్యతను పరిశీలించిన కమిషనర్ రాహుల్ మీనా



రాజమహేంద్రవరం ప్రజా భూమి ప్రతినిధి

రోడ్ల నిర్మాణంలో నాణ్యతా లోపం ఉంటే ఉపేక్షించేది లేదని కమిషనర్ రాహుల్ మీనా హెచ్చరించారు. దానవాయిపేట, పప్పుల వీధి, పందిరి వారి వీధి, సాయికృష్ణ థియేటర్ రోడ్డు, కంచుమర్తి వారి వీధులలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల నిర్మించిన రోడ్ల నాణ్యతను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యమైన మౌలిక వసతులు అందించడంలో ఎలాంటి రాజీపడవద్దని.. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఈఈ మాధవి, ఏఈలు, ఇతర సిబ్బంది ఉన్నారు.

# పిఠాపురం ముప్పు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్సీ హరిప్రసాద్, ఎంపీ ఉదయ శ్రీనివాస్





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం మొంథా తుఫాన్ కారణంగా పిఠాపురం పట్టణం ఉన్న ముంపు ప్రాంతాలను జనసేన పార్టీ రాష్ట్ర మీడియా హెడ్ మరియు




శాసనమండలి సభ్యులు ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ మరియు కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ పర్యటించి ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పిడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవంతంగా ఎదుర్కొన్నామని ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలగకుండా ఇటువంటి విపత్తును అధికమించడం ఇదే మొదటిసారి అని దీనికి సహకరించిన అధికారులకు జనసేన నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్క ప్రజానీకానికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. అలాగే పిఠాపురం పట్టణంలో ఎంతవరకు పంట నష్టం జరిగింది. ఏ ఏ ప్రాంతాలు నీట మునిగాయో ఆ ప్రాంతాలను పరిశీలించి వారికి అందవలసిన నష్టపరిహారంనీ అంచనా వేసి త్వరలోనే వాళ్లకు అందజేయడం జరుగుతుందని ఎవరైనా ఇళ్లను కోల్పోయిన వారికి వేరొక చోట స్థలం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ అడుగడుగునా తుఫాను బాధితులకు పునరావస్ కేంద్రాల ఏర్పాటు చేశామని వారికి కావాల్సిన మూడు పూటల ఆహారం మరియు పాలు తినుబండారాలు వాటి ఏర్పాటు చేసి ఎవరికీ ఎటువంటి లోటు లేకుండా ఈ తుఫాను సమయంలో వారిని ఆదుకున్నామని మొట్టమొదటిసారిగా తుపానుని ఎదుర్కొని ఎటువంటి ప్రాణాన్ని నష్టం జరగకుండా చూసుకున్నది కూటం ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, గోదావరి ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన మొరాలశెట్టి సునీల్, నీటిపారుదల శాఖ ఊట రామకృష్ణ, జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

# పిఠాపురం పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో నో డ్రగ్స్ బ్రో అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలోని ఉప్పాడ రోడ్ సెంటర్ వద్ద కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిఠాపురం టౌన్ పోలీస్ ఎస్సైలు మణికుమార్ . భాష, వెంకటేష్, సిబ్బంది మరియు ఈగలు టీమ్ సభ్యులు కలిసి నో డ్రగ్స్ బ్రో పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించడం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక అనర్ధాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వల్ల కుటుంబాలపై, పిల్లల భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలపై చర్చించి, యువతను సరైన దిశలో నడిపించేందుకు తల్లిదండ్రులు మరియు సమాజం కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఒక వ్యక్తి జీవితాన్నే కాకుండా, ఒక కుటుంబం భవిష్యత్తును కూడా నాశనం చేస్తాయి. యువతను ఈ మత్తు వ్యసనాల నుంచి దూరంగా ఉంచడమే మనందరి బాధ్యత. మన పిల్లల భవిష్యత్తు మంచి మార్గంలో సాగాలని, సమాజం మత్తు పదార్థాల రహితంగా ఉండాలని అందరం కృషి చేయాలి" అని తెలిపారు.ఈ సందర్భంగా ఈగలు టీమ్ సభ్యులు కూడా డ్రగ్స్‌కి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేకంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.చివరిగా, పోలీసులు ప్రజలను తమ పరిసరాల్లో ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నారో, విక్రయిస్తున్నారో గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.డ్రగ్స్ వ్యసనం నుండి దూరంగా ఉండి, మత్తు రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.





# మొంథా తుఫాన్ వల్ల అన్నదాతలకు తీరని నష్టం

## ముందస్తు చర్యలతో సామాన్య ప్రజలకు ఇక్కట్లు తప్పాయి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో ముప్పు తగ్గింది.

## రైతులను ప్రభుత్వం తరపున ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాం - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో తీసుకున్న ముందస్తు జాగ్రత్తలతో మొంథా తుఫాను వల్ల సామాన్య ప్రజలకు ఇక్కట్లు తప్పాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పూరి గుడిసెలు, రేకుల షెడ్లు, శిథిల భవనాలలో నివాసం ఉంటున్నవారినందరినీ పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పరిపాలనాదక్షతతో చేసిన ఏర్పాట్ల వల్ల ప్రాణనష్టం గానీ, గాయపడటం గానీ లేకుండా తుఫాను నుంచి ప్రజలంతా బయటపడటం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉంటున్నవారికి పరిశుభ్రమైన తాగునీరు, భోజనం అందించడం జరిగిందన్నారు. అధికారులను సమాయత్తం చేయడం, ప్రజలందరినీ అప్రమత్తం చేయడంతో యంత్రాంగం చురుకుగా పనిచేసి ప్రజల్ని చైతన్యవంతం చేసిందన్నారు. తుఫాను గాలుల వల్ల దెబ్బతిన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులు వెంటనే తొలగించి విద్యుత్ పునరుద్ధరించడం జరిగిందన్నారు. అయితే ఈ తుఫాను వల్ల రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. కొత్తపేట నియోజకవర్గంలో పదివేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిందని తెలిపారు. మరో 1500 ఎకరాల నుంచి 2 వేల ఎకరాల్లో అరటి, బొప్పాయి, కూరగాయలు, పూలతోటలు దెబ్బతిన్నట్లు అంచనా వేయడం జరిగిందని తెలియజేశారు. వరి ఎకరానికి రూ.8వేలు, అరటికి రూ.14వేలు, పూలు, కూరగాయల పంటలకు ఎకరానికి రూ.10వేలు నష్ట పరిహారంగా అందించడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మంగళవారం తుఫాను వస్తే బుధవారం ఉదయాన్నే ముఖ్యమంత్రి స్వయంగా ఓడలరేవు వచ్చి పునరావాస కేంద్రాన్ని పరిశీలించి అక్కడి వారితో మాట్లాడటం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, మనిషికి రూ.1వెయ్యి, కుటుంబానికి రూ.3వేలు పంపిణీ ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఎన్నో ప్రకృతి విపత్తులు సంభవించాయని, ప్రభుత్వం ఈ తుపాను సందర్భంలో అధికార యంత్రాంగాన్నంతా సమాయత్తం చేసి సామాజిక బాధ్యతతో కలిసి పనిచేయడం జరిగిందన్నారు. తుఫాను నుంచి ప్రజలను రక్షించడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సహకారం అందించిన ప్రధాని మోదీలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సేవలో ముందున్న ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలకు సైతం కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తపేట నియోజకవర్గంలోని రైతాంగాన్ని ఆదుకునేందుకు విస్తృతంగా కృషి చేస్తామని తెలిపారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, పల్లి యేసు, జక్కంపూడి బాలాజీ, కొప్పిశెట్టి ప్రసాద్, కాసా సాగర్ పాల్గొన్నారు.

# అరటి, వరి రైతులను ఆదుకుంటాం

## రావులపాడులో పంట నష్టాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజా భూమి , కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం - మొంథా తుఫానుతో దెబ్బతిన్న అరటి, వరి, ఉద్యాన, కూరగాయల పంటల రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు. రావులపాలెం మండలం రావులపాడులో గురువారం ఆయన తుఫాను కారణంగా నష్టపోయిన అరటి తోటలను



పరిశీలించారు. అరటి రైతులతో మాట్లాడారు. వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క అరటి చెట్టుకు రూ.200 వరకు పెట్టుబడి ఖర్చులు అవుతున్నాయని వారు ఎమ్మెల్యేకు తెలిపారు. చెట్లు పడిపోవడంతో పూర్తిగా నష్టపోయామన్నారు. వారి ఆవేదన విని ఎమ్మెల్యే బండారు చలించిపోయారు. తక్షణమే నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందే విధంగా నమోదు కార్యక్రమం చేపట్టాలని వ్యవసాయ అధికారులను, సిబ్బందిని ఆయన ఆదేశించారు. అరటికి ఎకరాకు రూ.14వేలు, వరికి ఎకరాకు రూ.8వేలు, కూరగాయల పంటలకు రూ.10వేలు నష్టపరిహారంగా ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన రైతులకు తెలియజేశారు. నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం తుఫాను గాలులకు పడిపోయిన వరి పొలాలను పరిశీలించారు.

# మొంథా తుపాను ప్రభావం వలన నష్టపోయిన బాధిత పత్తి రైతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం లో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ను పార్టీ ఆదేశాలు మేరకు వర్మ గురువారం ఉదయం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో ఉద్యానవనం పంటలను సందర్శించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ గొల్లప్రోలు మండలంలో దుర్గాడ, తాటిపర్తి, చెందుర్తి మరియు చేబ్రోలు గ్రామాల్లో ఎక్కువగా ఆరితేరి పంటలు వేయడం జరుగుతుంది. అదే విధంగా ఉద్యానవన పంటలు పత్తి, మిరప, అరటి, బొప్పాయి, మొక్కజొన్న మరియు టమోటా పంటలు మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్నాయనీ అన్నారు, అయితే కూటమి ప్రభుత్వం రైతులను తక్షణమే ఆదుకుంటుంది అని రైతుల పక్ష పార్టీ గౌరవ చంద్రబాబు గారు ఇప్పటికే నష్టపోయిన ప్రతీ రైతుకి నష్టపరిహారం అందించే ప్రయత్నంలో భాగంగా అధికారులను, అగ్రికల్చర్, హార్టికల్చర్ మరియు రెవిన్యూ అధికారులను పంట నష్ట నివేదికను అంచనా వేసి రైతులను ఆదుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ అధికారులను నష్టపోయిన ప్రతీ రైతును కలిసి, ఫీల్డ్ కి వెళ్ళి, రైతు ఫోటో తీసుకోని, అప్లోడ్ చేసి ఎన్రోల్ చేయాలనీ మరియు సచివాలయ సిబ్బందులు పంట నష్ట సర్వే భాధ్యతగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పిఠాపురం నియోజకవర్గంలో కొత్తపల్లి, పిఠాపురం మండలాలలో పంట చేతికి వచ్చే దశలో పండిన వరి చేను తుఫాన్ వల్ల పడిపోయింది. అయితే వరద నీరు మళ్ళించడం వల్లన పూర్తిగా మునగలేదనీ, ఎగువ ప్రాంతం నుండి వరద నీరు ఎక్కువగా ప్రవహించే అవకాసం ఉందని, ఏది ఏమైనా కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందన్నారు. గత ప్రభుత్వంలో ఇదే దుర్గాడ గ్రామంలో మిరప రైతు, పత్తి చేనుమరియు అరటి చేనులు దెబ్బతిన్న, వరదకు మునిగితే కనీసం ఎన్రోల్ చేయలేని, రెన్యువేషన్ పంపలేని సంధర్భంలో రైతులు తరుపున ధర్నాలు నిర్వహించిన గత పాలకులు రైతులనీ పట్టించుకోలేని వ్యక్తీ, ఇప్పుడు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, అటువంటి మాటలు పట్టించుకోలేనవసరం లేదని ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తూము బాబు, మడికి ప్రసాద్, పెనుగొండ లక్ష్మీపతి, బుద్ధరాజు సాయి, బేతా సత్యనారాయణ, మాడెం సతీష్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జనార్దనస్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం

## వైజాగ్, విజయనగరం నుంచి తరలివచ్చిన భక్తులు





ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

ఆలమూరు - కార్తిక మాసం శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణానక్షత్రంతో కూడిన గురువారం నాడు నవజనార్ధన ఆలయాలను దర్శించడం తమ పూర్వ జన్మ సుకృతంగా వైజాగ్, విజయనగరం తదితర జిల్లాల నుంచి వచ్చిన భక్తులు తెలియజేశారు. నాలుగు బస్సుల్లో సుమారు 300 మంది భక్తులు ఆలయానికి విచ్చేశారు.నారద మహాముని ప్రతిష్ఠిత నవ జనార్ధన ఆలయాల సందర్శనలో ఉదయం 2 గంటలకు వైజాగ్ లో బయల్దేరి ధవళేశ్వరం, మడికి, జొన్నాడలను దర్శించుకుని ఆలమూరు వచ్చామన్నారు. వారికి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులకి సాదర స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం చేయించి క్షేత్ర విశిష్టతను తెలియజేశారు. అర్చకులు అంగర సాయి భగవానాచార్యులు వారందరి గోత్రనామాలతో స్వామివారికి అర్చన జరిపారు. తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్దింటి విశ్వనాథ శాస్త్రి వారికి ప్రసాదం అందజేశారు. ఆలమూరు జనార్ధన స్వామి వారి ఆలయంలో నాలుగు శనివారాలు నాలుగు ప్రదక్షిణలు చేసి, నాలుగు వారాలు స్వామిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరతాయని ఇక్కడకు వచ్చాక తెలిసిందన్నారు. స్వామి వారి దర్శనం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కలగజేసిందన్నారు.

# అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయమునకు రెండు వీల్ చైర్ల బహుకరణ



సఖినేటిపల్లి, ప్రజాభూమి ప్రతినిధి.


సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంనకు విజయవాడ వాస్తవ్యులు శ్రీ భాష్యకర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సుమారు 20,000/- వేల రూపాయలు విలువ గల రెండు వీల్ చైర్స్ విరాళముగా అందించియున్నారు. వారికి శ్రీ స్వామి వారి దర్శనానంతరము, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎం. కె. టి. ఎన్.ప్రసాద్ శ్రీ స్వామి వారి ప్రసాదముల అందజేయుట జరిగినది.

# మోంథా తుపాన్ వల్ల నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన కేటీసీ విద్యా సంస్థ చైర్మన్ రమ్య

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం మరియు ఉప్పాడ పరిసర ప్రాంతాల్లో సముద్ర కోతకు గురైన సుమారు 150 కుటుంబాలకు కేటీసీ విద్యాసంస్థ ద్వారా నిత్యవసర సరుకులను అందించటం జరిగింది. కేటీసీ అధినేత డాక్టర్ ప్రవీణ్ చక్రవర్తి సోదరీమణి రమ్య సోదరులు సోని ఈ కార్యక్రమంలో పాల్గొని తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రమ్య మాట్లాడుతూ కే టి సి విద్యాసంస్థ ద్వారా మోంథా తుపాన్ వల్ల నష్టపోయిన వరద బాధితులకు మా వంతు సహకారంగా వారికి నిత్యవసర సరుకులు అందించామని ఎవరు ఆపదలో ఉన్న మా సంస్థ ద్వారా వారికి అండగా ఉండడానికి వారిని అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఇదే కాకుండా కరోనా సమయంలో ఎన్నో గ్రామాలకు ఎంతో మందికి సహాయం చేయటం జరిగిందని పేద ప్రజలను వారి కష్టాలను తొలగించడానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. సోనీ మాట్లాడుతూ కరోనా సమయంలో ఎన్నో కుటుంబాలకు ఎంతో మందికి నిత్యావసర సరుకులు వారికి కావాల్సిన సదుపాయాలను కేటీసీ విద్యాసంస్థల ద్వారా అందించామని సేవా కార్యక్రమంలో మా సంస్థ ఎప్పుడు ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కె టి సి విద్యాసంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు



# కర్నూలు బస్సు ప్రమాదంలో మృతి చెందిన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటాం

## శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - కర్నూలు వద్ద కావేరి బస్సు దగ్ధమైన ఘటనలో మృతి చెందిన రావులపాలెం కి చెందిన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం పరామర్శించారు. శ్రీనివాసరెడ్డి భార్య, కుమారుడు, కుమార్తెలను ఓదార్చి తన





ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

## ఉత్తమ తపాలా సూపరింటెండెంట్ గా విజయ్ కుమార్

-రాష్ట్ర ఉన్నతాధికారి నుండి ప్రశంసాపత్రం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంతో పాటు వ్యాపార పరంగా లక్ష్యాన్ని సాధించిన హిందూపురం తపాలా సూపరింటెండెంట్ విజయ్ కుమార్ కు ఉత్తమ అవార్డు దక్కింది. తపాలా ఇన్సూరెన్స్, బాల ఆధార్, ఆధార్ కు మొబైల్ అనుసంధానం వంటి సేవలు అందించడంలో శ్రీ సత్య సాయి జిల్లా తపాలా ఉద్యోగులు అత్యుత్తమ సేవలందించారని రాష్ట్ర ఉన్నతాధికారి ప్రశంసించారు. ఈ మేరకు తపాలా శాఖ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీదేవి, కర్నూలు పోస్ట్మాస్టర్ జనరల్ ఉపేంద్ర హిందూపురం తపాలా సూపరింటెండెంట్ విజయ్ కుమార్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో పనితీరును కొనసాగించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఉన్నతాధికారులు సూచించారు. కాగా విజయ్ కుమార్ ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల స్థానిక తపాలా ఉద్యోగులు వర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## కొనసాగుతున్న ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పరిధిలో పట్టణంలోని ఎన్ ఎస్ పి ఆర్, బాల యేసు డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరాలు గురువారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా బాలయేసు డిగ్రీ కళాశాల ఎన్. ఎస్.ఎస్. యూనిట్ 2 ఆధ్వర్యంలో బేవిన హళ్లి పంచాయితీ సంజీవరాయుని పల్లెలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో పాఠశాల వాలంటీర్లు ఆవరణంలో ఉన్న గడ్డిని, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి హరీష్ మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రం చేయడం వల్ల రోగకారక క్రిములు అభివృద్ధి చెందకుండా, ఆరోగ్య రక్షణకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందులో ప్రధానోపాధ్యాయురాలు దేవి ప్రసన్న, ఉపాధ్యాయురాలు రజని, అధ్యాపకులు షాషావలి విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

-బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలి

-రాజకీయ ఐక్య పార్టీల నాయకుల డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రాంతంలో కల్తీకల్లు విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రాజకీయ ఐక్య పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. అలాగే కల్తీ కల్లు సేవించి అనారోగ్యానికి గురైన బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. ఈ మేరకు గురువారం ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ, హిందూపురం మండలం చౌళూరు, పరిగి మండలం శ్రీరంగరాజు పల్లి, మోదా గొలపల్లి, కొడిగెనహళ్లి శాసనకోట ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కల్తీకల్లు సేవించి అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు. బాధితులకు ఆయా కల్లు దుకాణాల నిర్వాహకులు నష్టపరిహారం చెల్లించి, సరైన వైద్యం అందించేందుకు సహకరించాలన్నారు. అదే విధంగా నిన్న అయితే ఆయా ప్రాంతాలకు కల్లు సరఫరా చేశారు ఆ డిపో పై అధికారులు తక్షణమే కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరగకపోతే ప్రత్యక్ష పోరాటం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పీ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాసులు, దళిత సమైక్య నాయకులు ఎస్.నారాయణ, ఎరుకల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు కే. శంకరయ్య, జై భారత్ భీమారావు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజ్, ఏపీ ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి కోడమూరు నౌషాద్, ఆర్ వై ఎఫ్ అధ్యక్షులు ఊటుకూరు నరసింహామూర్తి, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వల్ల ఏర్పడ్డ గుంతలు

ప్రమాధాల భారిన పడుతున్న వాహన చోదకులు తక్షణమే పూడ్చాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు



మొంథా తుఫాన్ కారణంగా రహదారులన్నీ గుంతలమయం అయి పోయాయి. దీంతో వాహన చోదకులు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు ఆ గోతుల్లో పడి సైకిల్లు, ద్విచక్ర వాహనాలు తిరగబడి పోతున్నాయి.కార్లు, బస్సులు, లారీ లు కూడా తిరగ పడి పోతున్నా యి.దీంతో వాహన చాలకులు గాయాల పాలవుతున్నారు. ఈ గుంతలు లో పడడంతో కాళ్లు చేతులు విరిగిపోయే పరిస్థితి ఏర్పడింది అని పలువురు విమర్శిస్తున్నారు. కొందరు అయితే ఇప్పటికే ఆసుపత్రిలో పాలు అయ్యామని మరికొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ హైవే, ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ రహదారులన్నీ గుంతలమయం అయిపోయాయని పలువురు అంటున్నారు. యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఈ గోతులు పూడి పించాలని, రహదారులు మరమ్మతులు వెంటనే చేపట్టాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను ప్రజలు కోరుతున్నారు.

## పంట నష్టం పై అవగాహన సదస్సు..

ప్రజా భూమి ప్రతినిధి, పోలవరం :



పోలవరం మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మొంథా తుఫాన్ కి సంబంధించి పంట నష్టపరిహారం ఎమ్యూనిరేషన్ కోసం పోలవరం తాసిల్దార్ బి.సాయిరాజ్, ఎంపీడీవో శ్రీనివాస్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి కె. రాంబాబు ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తుఫాను వల్ల నష్టపోయిన రైతుల పంట పొలాలను లెక్కించి తక్షణమే నివేదిక ఇవ్వాలని అన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత రైతులు మిగిలిన పంటను జాగ్రత్తగా పరుచుకోవడానికి తగు సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారి రాంబాబు మాట్లాడుతు పంట నష్టపరిహారం లెక్కించుటకు వాస్తవ సాగుదారులను గుర్తించుటకు ప్రామాణికంగా ఈ పంట ఖరీఫ్ 2025 ను తీసుకొనవలసిందిగా సూచించారు. పంట నష్టం కలిగి ఎవరైనా రైతులు ఈ పంట నమోదు కాని యెడల ఒకేసారి పంట నమోదు, పంట నష్ట పరిహారం లెక్కించాలని సూచించారు. ఏమ్యూనిరేషన్ జాబితాను ఈనెల 31వ తారీకు లోపు పూర్తి చేసి సోషల్ ఆడిట్ కోసం రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించి, వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి నవంబర్ 1 నాటికి జాబితాను మండల స్థాయి కమిటీకి పంపించాలని అన్నారు. తదుపరి అదే రోజు జిల్లా స్థాయి కమిటీకి కూడా సిఫార్సు చేయడం జరుగుతుందని అన్నారుఒక సీజనకు సంబంధించి ఒక రైతుకు రెండు హెక్టార్లు మించి ఎమ్యూనిరేషన్ చేయకూడదని అన్నారు భూమి ధర, భూ యజమాని పేరు మీద, పంట నష్టం సాగుదారుడు పేరు మీద విడివిడిగా నమోదు చేయవలెనని అన్నారు. పంట నష్టం నమోదు చేసిన రైతులు యొక్క ఆధార్ లింక్ అయినా ఖాతాలకు నేరుగా డిపిటి ద్వారా మాత్రమే నగదు బదిలీ చేయబడుతుందని అన్నారు.రైతు సేవా కేంద్రం సిబ్బంది నష్టపోయిన రైతులు క్షేత్రస్థాయిలో లొకేషన్ తో ఫోటోలు తీసిన ఎడల మాత్రమే యాప్ లో సబ్మిట్ అవుతుందని, రైతులందరి ఆధార్ కార్డు తీసుకుని నేరుగా క్షేత్రస్థాయిలో మాత్రమే పేర్లను నమోదు చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంపీ చొరవతో కదిలిన రైల్వే శాఖ... ఆర్వోబీల కోసం భూసేకరణ నోటిఫికేషన్ జారీ

కైకరం, దెందులూరు ఆర్వోబీలకు భూసేకరణ నోటిఫికేషన్ జారీ...

త్వరలోనే మరికొన్ని నోటిఫికేషన్లు... రైల్వే గేట్ల వద్ద తీరనున్న ట్రాఫిక్ కష్టాలు...

ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



ఏలూరు పార్లమెంట్ పరిధిలో పలు రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఎంపీ మహేష్ కేంద్రంతో మాట్లాడి ఇటీవల 13 ఆర్వోబీలు మంజూరు చేయించిన సంగతి తెలిసిందే. తాజా గా, ఉంగుటూరు మండలం కైకరం, దెం దు లూరు మండలం కొత్తగూడెంలలో ఆర్వోబీ (రోడ్డు ఓవర్ బ్రిడ్జి)ల నిర్మాణం కోసం భూసేకరణకు రైల్వే శాఖ ప్రిలిమినరీ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కైకరం ఎల్సీ నెంబర్ 364 వద్ద 19 సర్వే నెంబర్లలో6.875 ఎకరాలు, కొత్తగూడెం ఎల్సీ నెంబర్ 355 వద్ద 18 సర్వే నెంబర్లలో 5.314 ఎకరాల భూమి సేకరణ కోసం ప్రకటన జారీ అయింది. ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత భూయజమానులు 30 రోజుల్లో తెలియజేయాలని రైల్వే శాఖ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఆర్వోబీల కోసం ఎంపీ మహేష్ యాదవ్ రైల్వే అధికారులను, కేంద్ర రైల్వే మంత్రిని కలిసి అనుమతులు సాధించడమే కాకుండా, భూ సమస్యలు ఉన్న చోట రైల్వే, నేషనల్ హైవే అధారిటీ, రెవెన్యూ అధికారులను తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడంతో ఆర్వోబీల నిర్మాణానికి ముందడుగు పడింది. జిల్లాలో ఎంతోకాలంగా రైల్వే గేట్ ల వద్ద ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతూ వంతెనల నిర్మాణకోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కల త్వరలో నెరవేర బోతుంది.

## చదువుతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

పెదపాడు ఎస్ఐ శారద సతీష్



ప్రజాభూమి, పెదపాడు ప్రతినిధి

సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలి అంటే చదువు ఒక్కటే మార్గం అని కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికీ వెళ్లవచ్చుని పెదపాడు ఎస్ఐ శారద సతీష్ అన్నారు. పెదపాడు పోలీస్ స్టేషన్ వద్ద పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమని నిర్వహించారు. పోలీసులు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పెదపాడు హై స్కూల్ విద్యార్థులతో పోలీస్ విధులు నిర్వహణ, పోలీస్ ఉపయోగించే ఆయుధాలు గురించి, పోలీస్ అమరవీరుల ఎస్సై విద్యార్థులకు వివరించారు. ఎవరికైనా ఇటువంటి ఇబ్బందులు వచ్చిన డయిల్ 112 కాల్ చేయాలని సూచించారు. కుటుంబం సభ్యులు అయినా విద్యార్థులు అసభ్యంగా ప్రవర్తిస్తే అమ్మ నాన్నలకి తెలియజేయాలి చెప్పారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ గురించి తెలుసుకోవాలి అని, ఆన్లైన్ మోసాలు పట్ల అవగాహనా కలిగి ఉండాలి ఆన్లైన్ లింక్స్ క్లిక్ చేయకూడదు అని,మోసాల పట్ల అవగాహనా కలిగి ఈ సందర్భంగా ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో తుఫాన్ సమయంలో కూడా వరి పంటలు సుస్థిరంగా నిలిచాయి

ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



ఏలూరు మండలంలోని పోణంగి గ్రామంలో గత మూడు రోజులుగా కురిసిన అధిక వర్షాల కారణంగా వరి పంటల్లో వ్యాపించే పురుగు తెగుళ్ల నివారణకు సంబంధించి గురు వారం డి పి ఎం వెంకటేష్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా డి పి ఎం వెంకటేష్ రైతులతో మాట్లాడుతూ, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల అధిక వాడకం వల్ల రైతులు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, అలాగే అధిక ఖర్చులు, భూమి సారవంతత తగ్గడం, వాతావరణ కాలుష్యం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు.రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలను ఆచరించి, పర్యావరణానికి అనుకూలంగా వ్యవసాయం చేయాలని ఆయన సూచించారు.వరి పంటలో పురుగు తెగుళ్ల నివారణకు మరియు వృద్ధి ప్రోత్సాహకంగా (గ్రోత్ ప్రమోటర్గా) క్రింది ద్రావణాలను ఉపయోగించవచ్చని వివరించారు. అగ్నస్త్రం + వేపగింజల కాషాయం పాల ఇంగువచేపబెల్లం ద్రావణంఅదనంగా, సుడి దోమల నివారణకు తుటికాడ కాషాయం అద్భుతంగా పనిచేస్తుందని తెలియజేశారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహార్థం డ్రోన్ సహాయంతో మొత్తం 12 ఎకరాల వరి పొలాల్లో పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు అరివరపు ఆంజనేయులు,అరివరపు జగదీశ్ల తోపాటు ఏలూరు డి.పి.ఎం.యు కార్యాలయం నుంచి డి.పి.ఎం వెంకటేష్, ఎస్.ఎఫ్. ఏ నవీన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొని రైతులకు మార్గదర్శకత్వం అందించారు.

## తుఫాన్ పునరావాస కేంద్రాల్లో నిత్యవసర సరుకులు పంపిణీ

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:



దెందులూరు మండలం కొవ్వలి, దోసపాడు గ్రామాలలో ఏర్పాటు చేసిన తుఫాన్ పునరావస కేంద్రాల్లో ఉన్న 42 కుటుంబాలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు నిత్యావసర సరుకులు మరియు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.మొంతా తుఫాన్ నేపథ్యంలో ప్రజల సురక్షిత ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాల్లో ఉన్న పేదలకు గురువారం కూటమి ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పంచదార ,కేజీ ఉల్లిపాయలు, వంట నూనెలు తోపాటు పలు నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో శానిటేషన్, పంట నష్టాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా తుఫాన్ ప్రత్యేక అధికారి కాంతీలాల్ దండే, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తో కలిసి అధికారులతో టెలీకాన్ఫెరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



శానిటేషన్, పంట నష్టాల సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో తుఫాన్ అనంతరం సహాయక చర్యలపై రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ కార్యదర్శి మరియు తుఫాన్ సహాయక కార్యక్రమాల పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, తో కలిసి అధికారులతో మంత్రి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తుఫాన్ అనంతరం భారీ వర్షాల కారణంగా వరద నీరు ఎక్కడా నిల్వ లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా గిరిజన, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో డ్రైన్లలో మురుగు నీరు లేకుండా పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా చూడాలని, ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం లేకుండా బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని, దోమలు పెరగకుండా ఫాగింగ్ చేయించాలన్నారు. అంటువ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా జిల్లాలోని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, పంట నష్టపోయిన ప్రతీ రైతు వివరాలు సేకరించాలన్నారు. వ్యవసాయం, ఉద్యానవనాలు, ఆక్వా సాగు రైతులు నష్టపోయారని, పంట నష్టాలను రైతువారీగా తీసుకుని నివేదిక సమర్పించాలన్నారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్లకు సంబంధించి స్వల్ప, దీర్ఘకాలిక మరమ్మతులపై వెంటనే నివేదిక సమర్పించాలని, స్వల్పకాలంలో చేయవలసిన రోడ్డు మరమ్మత్తు పనులను తుఫాన్ నిధుల నుండి వెంటనే చేపట్టాలన్నారు. ప్రజల రవాణా సౌకర్యాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టాలన్నారు. పెద్దస్థాయిలో చేయవలసిన రోడ్డు పనులపై ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ లు అచ్యుత్ అంబరీష్, రమణ, వ్యవసాయ, ఉద్యానవనాలు, పశుసంవర్ధక, మత్స్య శాఖ, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, ట్రాన్స్కో, వైద్య ఆరోగ్య, తదితర శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ బాధిత సంచారజాతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, రేషన్ సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



పోలవరం నియోజకవర్గంలో మొంథా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న సంచార జాతుల కుటుంబాలకు సహాయక చర్యలలో భాగంగా పోలవరం శాసన స భ్యులు చిర్రి బాలరాజు ప్రభు త్వం ప్రకటించిన సహాయం అందించారు.తుఫాన్ వల్ల దెబ్బతిన్న కుటుంబాలకు ఆయన ప్రతి కుటుంబానికి రూ.3,000 ఆర్థిక సాయం, 25 కిలోల బియ్యం, కిలో పప్పు, కిలో నూనె మరియు ఇతర అవసరమైన రేషన్ సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ,"తుఫాన్ బాధితులకు కూటమి ప్రభుత్వం చేయూతగా నిలుస్తోంది. ప్రజలతోపాటు ప్రజల కోసం కృషి చేయడం మాకు గౌరవం," అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.వి. రమణ, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము,టి.నర్సాపురం మండల అధ్యక్షులు అడపా నాగరాజు,టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, కూటమి నాయకులు బండార అనిల్ కుమార్, పానుగంటి శ్రీనివాస్, సర్పంచ్ చిర్రి జగదాంబ, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, తాటియగలగూడెం సర్పంచ్ మనం రాంబాబు, రాయి సుబ్బారావు, జీలుగుమిల్లి తహసిల్దార్ ఉదయ్, టీ. నర్సాపురం తాసిల్దార్ సాయి బాబా, ఇతర అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

## నర్సింగ్ కళాశాలలో శాస్త్రవేత్తలు వైద్య రంగంలో ఆవిష్కరించిన పుస్తకాల గురించి అవగాహన

శాస్త్రవేత్తల చిత్రపటాలు ప్రదర్శన

ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:



స్థానిక బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో వివిధ రకాల శాస్త్రవేత్తలు అనగా వైద్య రంగానికి చెందిన వారు, వైద్య రంగానికి అందించిన సేవలు, వారు కనుగొన్న పరికరాలు, వాటి యొక్క పనితీరు, విజ్ఞాన పరంగా వారు సాధించిన పురోభివృద్ధి గూర్చి విద్యార్థులు చక్కటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులు వారి ఎంచుకున్న నర్సింగ్ వృత్తిపై అదే విధంగా వారు చదువుతున్న సబ్జెక్టు పై కూడా వారు అవగాహన కలిగి ఉండాలని ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ సుగ్గిశెట్టి నూకరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క శాస్త్రవేత్తను ఎంచుకొని వారి యొక్క చిత్రం పటం, చేసిన సేవలు మరియు వారు కనుగొన్న వైద్యరంగంలో ఆవిష్కరించిన పుస్తకాలను గురించి వివరించారు. విద్యార్థులు దాదాపు 31 మంది శాస్త్రవేత్తలు యొక్క చిత్రపటాలు ప్రదర్శించి. శాస్త్రవేత్తల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ "అమ్మ" మనసెంతో "లావణ్యం"



**12 లీటర్ల చనుబాలు దానం**

**తల్లి పాల దాతగా ప్రాణదాత అయిన మాతృమూర్తి**

**అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు పాలను అందించిన లావణ్య**

**ప్రోత్సహించిన భర్త, తల్లి**

**అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వైద్యాధికారుల అభినందనలు**

**కేపీ. కుమార్, ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము**

ఆమె ఒక సాధారణ మహిళ. నిరుపేద కుటుంబానికి చెందినది. అయితేనేమి మనసు ఎంతో గొప్పది. మాతృత్వానికి, అమ్మతనానికి పర్యాయపదంగా నిలిచింది. తన బిడ్డకు ఇవ్వగా.. మిగులు పాలను తన స్తన్యం నుంచి సేకరించి కొందరు అభాగ్యులైన పిల్లలకు అందేందుకు సహకరించి అనేకమంది తల్లులకు స్పూర్తి ప్రదాతగా నిలిచింది. కేవలం 26 రోజుల్లో 12 లీటర్ల చనుబాలను తన స్తన్యం నుంచి సేకరించి అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు అందజేసి శభాష్ అనిపించుకుంది. ఆ మాతృమూర్తి పేరు లావణ్య. పాల దాతగా ప్రాణ దాత అయిన లావణ్య చేసిన అమోఘమైన, ఉదాత్తమైన సేవలకు అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యాధికారులు, అధికారుల ప్రశంసలందుకుంది. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. ఈ ఏడాది అక్టోబర్ 4న (04/10/2025) అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రసవం నిమిత్తం చేరింది. అనంతరం సాధారణ ప్రసవం ద్వారా మగ శిశువుకు జన్మనిచ్చింది. ఈ క్రమంలో అనంత మదర్స్ మిల్క్ బ్యాంకు గురించి తనకు ఆస్పత్రిలోని వైద్యాధికారులు వివరించారు. దీంతో ఉత్తేజితరాలైన లావణ్య, తన భర్త బి.నవీన్ కుమార్ తో చర్చించి, ఆయనతో కలసి అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు వచ్చింది. తాను ప్రభుత్వ సర్వజన



ఆస్పత్రిలో ఉన్నన్ని రోజులు తన పాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు దానం చేస్తానని హామీ ఇచ్చి ఆ మేరకు తన పాలను సేకరించి అందజేసింది. కాగా, ఇక్కడ చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే.. లావణ్య ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి తన ఇంటికి చేరుకుంది. ఆ తర్వాత కూడా తన తల్లి వరలక్ష్మి ప్రోత్సాహంతో తన ఇంటిలోనే తన పాలను సేకరించి 12 లీటర్ల మేరకు తల్లిపాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు అందించింది. నిరుపేద కుటుంబానికి చెందిన లావణ్య, తన భర్త, తల్లి ప్రోత్సాహంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనారోగ్యంతో అడ్మిట్ అయిన, తల్లి పాల కోసం తల్లడిల్లుతున్న శిశువులు, నెలలు నిండకుండా పుట్టిన బిడ్డలు, పాలు లేనటువంటి శిశువులు, శిశు గృహ చిన్నారులు.. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే సత్సంకల్పంతో తన పాలను అందజేసింది. తన బిడ్డకు పాలు ఇస్తూ మిగులు పాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు దానం చేయడం ద్వారా ఒక మహత్తరమైన కార్యక్రమంలో పాలుపంచుకోవడం విశేషం . ఈ నేపథ్యంలో గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డిసిఎస్ ఆర్ఎంఓ డా.జి.హేమలత, న్యూట్రిషినిస్టు పల్లవి, రాధ, తదితరులు అనంతపురం జిల్లా కూడేరు మండలంలోని మరుట్ల గ్రామంలో ఉన్న లావణ్య నివాసానికి వెళ్లి ఆమెను అభినందించి పాలను సేకరించారు. ఈ విషయంపై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కే.ఎల్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఎంతో గొప్ప ఔదార్యంతో తల్లిపాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు లావణ్య దానం చేసిందన్నారు. ఈ సందర్భంగా ఆయన లావణ్యను మనస్ఫూర్తిగా అభినందించి, మీలాంటి తల్లులు ఎందరికో ఆదర్శమని కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం

- కల్తీ కల్లు, నకిలీ మద్యంను అరికట్టాలి- కూటమి సర్కార్, ఎమ్మెల్యే బాలకృష్ణపై మండిపడ్డ వైసీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ కల్లు, నకిలీ మద్యం, బెల్టు షాపుల్లో మద్యం ఏరులైపారుతోందని హిందూపురం వైఎస్సార్సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో సమన్వయకర్త దీపిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కల్తీ కల్లు, నకిలీ మద్యాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. హిందూపురం మండలంలోని చౌళూరు గ్రామంలో దాదాపుగా 15 మంది కల్తీ కల్లు ప్రభావంతో తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన ఘటన చోటు చేసుకుందని, ఇక్కడ ఏ మేర కల్తీ కల్లు విక్రయిస్తున్నారో తెలుస్తోందన్నారు. గతంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నకిలీ మద్యంపై ధర్నా చేపట్టి, ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగిందన్నారు. అయినప్పటికి ప్రభుత్వం ఏ మాత్రం చర్యలు తీసుకున్న పాపాన పోలేదన్నారు. హిందూపురంలో 15 మంది అస్వస్థతకు గురైనా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో చూస్తే ఎమ్మెల్యే బాలకృష్ణ కల్తీ కల్లు, నకిలీ మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. తీవ్ర అస్వస్థతకు గురైన వారికి ఏదైనా జరిగితే ఎవరూ వారి కుటుంబాన్ని ఆదుకుంటారని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలురాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా కల్తీ కల్లు, నకిలీ మద్యం, బెల్ట్ షాపులను నడుపుతున్న కూటమి సర్కార్ కు వైఎస్సార్సీపీ సమన్వయకర్త దీపిక శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వరుస నకిలీ మద్యం, కల్తీ కల్లు వల్ల అనారోగ్యం పాలైన బాధితులు బయటకు వస్తుంటే, ఇప్పటికే ఈ ప్రభుత్వం ఇలాంటి లేవని చెప్పుకునే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రజలు ఏ మాత్రం గుడ్డి వారు కాదని, అంతా చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిద్ర లేచి కల్తీ కల్లును నియంత్రించి, ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురైన బాధితులకు ఏదైనా జరిగే వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.
సమావేశంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అమానుల్లా, మండల కన్వీనర్ రాము, నియోజ కవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రామాంజినేయులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోహన్, వార్డు ఇన్చార్జులు నవీన్, నరసింహులు, నాయకులు శ్రీరాములు, మనోజ్, నంజిరెడ్డి, బాబు, వెంకటేష్ రెడ్డి, మూర్తి, నారాయణప్ప, కురుబ హరి తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధునికి విశేష పూజలు

-ఆలయ ప్రాంగణం దీపాలంకర-ఆలయ అభివృద్ధికి సహకరించండి
-ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణ పరిధిలోని పార్నపల్లి రోడ్డు మొట్టమొదటగా కొలువైయున్న షిరిడి సాయిబాబా ఆలయంలో కార్తీక మాసం రెండవ గురువారం షిరిడి సాయినాధునికి విశేష పూజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణం దీపాలం కరణలతో మొ క్కులు చెల్లించారు.ఈ కార్యక్రమా ల్లో భాగంగా ఆలయ అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉభయదారులచే తెల్లవారుజామున నుండి షిరిడి సాయినాధునికి కాకడ హారతి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, తదితర పూజ కైంకర్యాల అనంతరం షిరిడి సాయినాధుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ,ఈ కార్తీకమాసంలో ప్రతిరోజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉదయము సాయంకాలము దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు అందుకుంటు న్నారని, అన్నదాన కార్యక్రమాలకు భక్తులు ఎవరైనా వస్తురూపమైన ధన రూపేనా సహాయం చేయదలచిన వారు ఆలయంలో సంప్రదించవలెనని తెలిపారుఆలయ అభివృద్ధికి సహకరించండి ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చా రు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధమ చికిత్స కేంద్రాల సమస్యలపై పరిష్కారం చేయాలి

- జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె
ఆర్ఎంపి వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రాల ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జనసేన నేత డా.దాసరి రవిశంకర్, పులివెందుల నియోజ కవర్గ టిడిపి ఇంఛార్జ్ బీటెక్ రవికి విన్నవించారు. బుధవారం సింహాద్రిపురంలోని ఆయన నివాస గృహంలో ఆర్ఎంపి వైద్యులు కలిసి శాలువతో సత్కరించారు. ఆర్ఎంపి వైద్యులకు ప్రభుత్వం ద్వారా శిక్షణ ఇప్పించి, వీరికీ పరీక్షలు నిర్వహించి, అర్హత సాధించిన వారికి సర్టిఫికెట్ అందజేసి భద్రత కల్పించాలని బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన ఈ విషయంపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధమ చికిత్స కేంద్రం వేంపల్లె మండల అధ్యక్షుడు నాగార్జున, ఉపాధ్యక్షుడు కరిముల్లా, సభ్యులు నరేష్, రమేష్, నంద, రాజారాం, రామకృష్ణ, రామాంజి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులను ఆదరించడం మనందరి భాధ్యత

- వైసీపీ రాష్ట్ర మాజీ సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్



ప్రజాభూమి, వేంపల్లె
అనాధ వృద్ధులను ఆదుకోవడం మనందరి భాధ్యత అని వైసీపీ రాష్ట్ర మాజీ సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. గురువారం వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పుట్టిన రోజు సందర్భంగా ఆయన సోదరుడు వేణుగోపాల్ మరియు అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాత గండి రోడ్డు నందు గల మదర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమం లో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రాచినేని శ్రీనివాసులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషం గా ఉండాలని అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, నగేష్, ప్రమ్యానంద కుమార్, భూషణం, ఆదినారాయణ, వార్డు మెంబర్ సునీల్, శివ, లోకేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వరిపంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

- దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన అధికారులు

ప్రజాభూమి, వేంపల్లె



అధిక వర్షాలకు వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని ఇడుపులపాయ, కుమ్మరాంపల్లి గ్రామాల్లో అధిక వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, మండల అధికారి రవిశంకర్ రెడ్డి, కడప పరిశోధన కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా.సుబ్రమణ్యం, డా. శ్రీవల్లి, డా.శిల్పకళ, డా.మానస లు కలిసి వరిపంట పాలు పోసుకునే దశలో ఉంటే అటువంటి మడులలో అధిక నీరును తొలగించాలని సూచించారు. గింజ రంగు మారకుండా మానిపుండు తెగులు నివారణకు ప్రోపికొనజోల్ 200 మి.లి. మందును ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు.
మొలకలు కనపడినట్లయితే ఐదు శాతం ఉప్పు ద్రావణం చల్లుకోవాలని, తెగుళ్ల నివారణకు ప్లాంటొమిషిన్, కాపర్ ఆక్సీ క్లోరైడ్ 2 గ్రా. లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే ఏడిఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు తగ్గుముఖం పడ్డాయని వరిపంటలో శాస్త్రవేత్తల సూచన మేరకు తగు సస్యరక్షణ చర్యలు పాటించాలని తద్వారా పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం

- హెచ్ఎం. షమీనా బాను

ప్రజాభూమి, వేంపల్లె
పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని తంగేడుపల్లి ప్రాధమిక పాఠశాల హెచ్ఎం. షమీనా బాను అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో తంగేడుపల్లిలో స్వచ్ఛత పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిత్వ జీవన వికాసాభివృద్ధికీ జరుగుతుందన్నారు. స్కూల్ ఆవరణలో పరిశుభ్రత చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, విజయలక్ష్మి, విధ్యార్థులు పాల్గొన్నారు.




## భగవద్గీతపై అనుచిత వ్యాఖ్యలు తగవు

- హిందువులకు క్షమాపణ చెప్పాలి




ప్రజాభూమి, వేముల
భగవద్గీతపై అనుచిత వ్యాఖ్యలు తగవని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. టిటిడి పాలక మండలి సభ్యుడు ఎం.ఎస్.రాజు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. భగవద్గీత, రామాయణం, మహాభారతం హైందవ సంప్రదాయాల్లో పవిత్రమైన గ్రంధాలని పేర్కొన్నారు. మానవ జీవన శైలి, సమస్యల నుంచి విముక్తి, ధర్మాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో భగవద్గీత బోధిస్తుందన్నారు. కోట్ల మంది హిందువులు తమ జీవన శైలిలో భగవద్గీత అంతర్భాగం అన్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో వివిధ దేశాధ్యక్షులకు భగవద్గీతను అందిజేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. భగవద్గీతపై అవహేళనంగా మాట్లాడడం సరికాదని, ఇది మంచిది కాదన్నారు. ఎం.ఎస్. రాజు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, హిందువులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## తుఫాను బాధితులకు అండగా ప్రభుత్వం

నెల్లూరు జిల్లాలో పరామర్శ, నిత్యవసర సరుకులుపంపిణీ



ప్రజాభూమి,పులివెందుల
మొంథా తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయి న నెల్లూరు జిల్లా ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో, నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ ఫరుక్ , కావలి శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డి తో కలిసి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి కావలి పట్టణం,1వ వార్డు, మద్దూరు పాడులోని టిడ్కో గృహాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని గురువారం సందర్శించి బాధి తులకు ధైర్యం చెప్పిఆర్థిక సాయం, నిత్యావసరాల అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూబాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. పునరావాస కేంద్రాల్లోని నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర సరుకులతో పాటు, 25 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు.ప్రతి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.3000 చొప్పున అందజే యడం జరిగిందన్నారు.తుఫాను వల్ల జరిగిన పంట నష్టం , ఆస్తి నష్టాలను వెంటనే అంచనా వేసి, వారికి తగిన పరిహారం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సహాయక చర్యలను వేగవంతం చేశామని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే తాగునీరు, విద్యుత్ సరఫరాలను పునరుద్ధరిం చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పు డు పరిస్థితిని సమీక్షిస్తూ, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు మంత్రులు, సీనియర్ అధికా రులను ప్రభావిత జిల్లాలకు పంపారని తెలిపారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం, వైద్య సదుపాయాలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు పుట్టిన రోజు వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లెసర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పుట్టిన రోజు వేడుకలు ఆయన అభిమానులు ఘనం గా నిర్వహించారు. స్థానిక పుల్లయ్యతోట కు చెందిన నాగేష్ మరియు పుల్లయ్య తోట యూత్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు . ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సర్పంచ్ కు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. గండి రోడ్డు నందు గల మదర్ తెరిసా అనాథ వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతొ సంతోషం గా ఉండాలని అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య తోట యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



ప్రజాభూమి, వేంపల్లె
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం వల్ల రాష్ట్రం లోని ప్రజలకు తీవ్ర అన్యాయం చేసినట్లవుతుందని వైసీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, కావలి కృష్ణతేజ లు పేర్కొన్నారు. ఈ మేరకు వారు వైసీపీ నాయకులతో కలిసి ఇడుపులపాయ, మారుతి నగర్ గ్రామాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే ఎటువంటి నష్టాలు కలుగుతాయో ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే పేద విద్యార్థులకు వైద్య, విద్య చేరువలో ఉండదని అన్నారు. అలాగే ఆసుపత్రులలో చికిత్సా ఖర్చులు పెరిగిపోతాయనీ, వైద్యాన్ని సేవగా కాకుండా వ్యాపారంగా మార్చే ఈ నిర్ణయాన్ని ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమ్మ, కృష్ణారెడ్డి, శ్రీరాములు, హనుమంతు, శ్రావణ్ కుమార్, గోపీనాద్, మహేష్, మల్లిఖార్జున, సుకర్ణ, సుధాకర్, అన్నయ్య, శంకరయ్య, శేఖర్, లోకేష్, చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

- మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు నుంచి సంతకాల సేకరణ



ప్రజాభూమి, వేంపల్లె
రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపి నేతలు, కార్యకర్తలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండలంలోని పలు గ్రామాలతో పాటు స్థానిక పట్టణంలోనీ పలు వీధుల్లో ప్రజల నుంచి సంతకాల సేకరణ చేశారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య విద్య, వైద్యాన్ని అందించేందుకు రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ఏర్పాటు చేశారని, వీటిని ప్రైవేట్ పరం చేయాలనుకోవడం దుర్మార్గం అని వైఎస్ఆర్సీపి నేతలు పేర్కొన్నారు. వీటికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్.రవికుమార్ రెడ్డి, వైఎస్ఆర్సీపి మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, ప్రచార కమిటీ రాష్ట్రనేత నిసార్ బాషా, రామచంద్రా రెడ్డి, షేక్షావలి, హబిబుల్లా, భారతి, రాజ్ కుమార్, గణేష్, ప్రసాద్, షుకూర్, సుబ్బారెడ్డి, మోహన్ పవర్, కమతం రాజా తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

-జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డి ఐ ఈ ఓ



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలతో పాటు పలు ప్రైవేటు ఇంటర్మీడియట్ కళాశాలలను గురువారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి చెన్నకేశవప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. భోజనం నాణ్యత, మెనూపై ఆయన విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. అలాగే కళాశాలలో రికార్డులను పరిశీలించారు. 2026లో జరగబోవు థియరీ, ప్రాక్టికల్స్ పరీక్షలకు సంబంధించి కళాశాల గదులను, ల్యాబ్ లను పరిశీలించారు. ప్రాక్టికల్స్ నాటికి విద్యార్థులు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో తీసుకురావాలని ఆయన సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ మేరకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఆదేశించారు.

## బాధితులను పరామర్శించిన డిఎంఅండ్ హెచ్ఓ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కల్తీ కల్లు ద్వారా అనారోగ్యం పాలై హిందూపురం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఫైరోజా బేగం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, సైక్రియాటిక్ డాక్టర్ జీవనతో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. బాధితులకు కలిగిన ఇబ్బందులు, వారి ప్రవర్తన తీరుపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంఅండ్ హెచ్ఓ మాట్లాడుతూ, కొన్ని మత్తు అలవాట్లు మానుకోవడంతో కొన్ని వింత లక్షణాలు కలుగుతాయని, విసుగు, చికాకు, నిద్రలేమి, ప్రవర్తనలో మార్పు తదితర సమస్యలు కలుగుతాయని చెప్పారు. దుష్ప్రభావాలతోనే వింత ప్రవర్తన చోటు చేసుకుందని తెలిపారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్ జీవన తెలిపారు.

## ఐటీడీపీ అధ్యక్షుల నియామకం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులను నియమించారు. ఈ మేరకు గురువారం ఆయా అధ్యక్షులకు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర నియామక ఉత్తర్వులను అందజేశారు. హిందూపురం నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులుగా ఎస్.నజీర్ అహ్మద్, పట్టణ ఐటీడీపీ అధ్యక్షులుగా కొల్లకుంట అనిల్ కుమార్,లేపాక్షి మండల ఐటీడీపీ అధ్యక్షులుగా బాబా ఫకృద్దీన్, హిందూపురం రూరల్ మండలం అధ్యక్షులుగా *ప్రసన్న కుమార్, చిలమత్తురు మండల ఐటీడీపీ అధ్యక్షులుగా మల్లికార్జునలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా హిందూపురం నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంతన లేకుండా కృషి చేస్తామన్నారు. తమ ను ఐటీడీపీ అధ్యక్షులుగా నియమించడం పట్ల ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## భవిత కేంద్రానికి ఇనుప తలుపుల వితరణ

-రోటరీ ప్రతినిధులకు సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రానికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇనుప తలుపులను వితరణంగా అందజేశారు. భవిత కేంద్రంలో వికలాంగులకు విద్యాభ్యాసంతో పాటు ఫిజియోథెరపీ వంటి అభ్యాసనం చేయిస్తుండగా సరైన తలుపులు లేకపోవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు భవిత కేంద్రానికి ఇనుప తలుపులు చేయించగా గురువారం వాటిని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎంఈఓ గంగప్ప తదితరులు ప్రారంభించారు. భవిత కేంద్ర నిర్వహణకు ఇనుప తరపున ఏర్పాటు చేయడం పట్ల విద్యాశాఖ తరపున రోటరీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గోవర్ధన్ రెడ్డి, పవిత్ర తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ -2 ప్రసన్నలక్ష్మి, లలిత, సూర్యనారాయణ, కళ్యాణ్ కుమార్, శ్రీధర్ గౌడ్, శ్రీలక్ష్మి, స్వాతి, విజయ్ రోటరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పురోభివృద్ధికి ఉపాధ్యాయుడి రూ.50 వేల వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం మండలంలోని చౌడేశ్వరి కాలనీ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పురాభివృద్ధి కోసం ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యులు ఎం. ఆంజనేయులు రూ. 50వేల వితరణ అందజేశారు. ఈ నిధులతో పాఠశాలలోని గేటు నామ ఫలకం రాయించడంతోపాటు, ఉపాధ్యాయులు టిఎల్ఎం, ప్రశ్నా పత్రాలు, తదితర విద్యాసామాగ్రి భద్రపరచుకునేందుకు అవసరమైన ట్రంకు పెట్టెలు, పాఠశాలకు జెండా పోలు తదితర వాటికి సిద్ధం చేశారు.
ఈ సందర్భంగా గురువారం ఆయా వాటిని ప్రారంభించినఎంఈఓ గంగప్ప మాట్లాడుతూ, ఇలాంటి ఉపాధ్యాయులను ఇతరులు ఆదర్శంగా తీసుకుని గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల పురోభివృద్ధికి సహకరించాలన్నారు.
ఇందులో భాగంగా ఉపాధ్యాయులు ఆంజనేయులు, చంద్రమౌళేశ్వర గుప్త ఎంఈఓలు ఏహెచ్ గంగప్ప, ప్రసన్నలక్ష్మి, గ్రామస్తులు కమిటీ మెంబర్లు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్, మక్తల్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్, పద్మజ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల అదుపులో పేకాట రాయుళ్లు

ప్రజాభూమి ప్రతినిధి జంగారెడ్డిగూడెం
జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ట్రైని ఎస్సైఐ ఎం హరిగోపాల్ ఆధ్వర్యంలో క్రైమ్ పార్టీ ఏఎస్ఐ సంపత్ మరియు పి సి ఎస్ రమేష్ షాను లు ఈ రోజు మధ్యాన్నం లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్ది ఆంజనేయ స్వామి గుడి సమీపంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులు ని అదుపులో కి తీసుకొని రూ 6, 370నగదు స్వాదిన పరిచ్చుకుని తగు చెర్యలు తీసుకొనే నిమిత్తం లక్కవరం ఎస్ హెచ్ ఓ వారికి వశ పరిచ్చినారు

# ఇది ప్రజల విజయం....

**లోకేష్ ,అనితల కృషి అభినందనీయం**

**సమష్టి కృషి, టెక్నాలజీ సాయంతో తుపాను నష్టం తగ్గించాం**

**ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే అంశంలో ప్రభుత్వం అనుసరించిన విధానం ఒక మాన్యువల్**

**క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పర్యటించారు**

**గ్రామస్థాయి సిబ్బంది నుంచి ప్రధాన కార్యదర్శి వరకు నిరంతరంగా పని చేశారు**


**రూ.5,265 కోట్ల మేర తుపాను నష్టం అనేది ప్రాథమిక అంచనా తుఫాన్ ప్రభావం, టెక్నాలజీ సాయంతో నష్ట నివారణపై సీఎం చంద్రబాబు**

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి**

మొంథా తుపాను వల్ల రాష్ట్రానికి రూ.5,265 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా అంచనాకు వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాటిలైట్ చిత్రాలు, డ్రోన్లు, సీసీ కెమెరాల లాంటి సాంకేతికత వినియోగించి ఈ ప్రాథమిక నష్ట అంచనాలను రూపొందించామని వెల్లడించారు. మొంథా తుపాను ప్రభావంతో కలిగిన నష్టాన్ని కూడా టెక్నాలజీ సాయంతోనే తగ్గించినట్టు సీఎం స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన సీఎం.. రాష్ట్రంపై తుపాను ప్రభావం, టెక్నాలజీ సాయంతో నష్ట నివారణ అంశాలపై విలేఖరులకు వివరించారు. వ్యవసాయ పంటలకు రూ.829 కోట్లు, ఉద్యాన రంగంలో రూ.39 కోట్లు, సెరీకల్చర్ రూ.65 కోట్లు, ఆక్వా రంగంలో రూ.1,270 కోట్లు, ఆర్అండ్ బీకి రూ.2,079 కోట్లు, మున్సిపల్ శాఖలో రూ.109 కోట్లు, జలవనరుల విభాగంలో రూ.207 కోట్లు, పంచాయితీరాజ్ రూ.8 కోట్లు, విద్యుత్ శాఖ రూ.16 కోట్లు పశుసంవర్ధక శాఖలో రూ.71 లక్షలు నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి తెలిపారు. తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 120 పశువులు చనిపోయాయని వివరించారు. త్వరలోనే నష్టం అంచనాలను తయారు చేసి కేంద్రానికి పంపిస్తామని స్పష్టం చేశారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ"సాంకేతిక పరిజ్ఞానంతో తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేశాం. అత్యంత ఖచ్చితత్వంతో ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు హెచ్చరికల్ని చేరవేయగలిగాం. టెక్నాలజీ సాయంతో తుఫాన్ ప్రభావం వల్ల కలిగే నష్టాన్ని గణనీయంగా తగ్గించకలిగాం. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేశాయి. మొదటి రోజునే పరిస్థితులను చాలా వరకూ చక్కదిద్దాం. ఎప్పటికప్పుడు తుఫాన్ ప్రభావంపై సమీక్షలు నిర్వహించాం. అంతర్వేదికి సమీపంలో తీరం దాటి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయి. శాటిలైట్ ఇమేజ్ ల ఆధారంగా తుఫాన్ పరిస్థితిని అంచనా వేశాం. సన్నద్ధత, ముందస్తు ప్రణాళికలతో ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన నష్టాన్ని బాగా తగ్గించాం. వర్షాలు, గాలుల తీవ్రతను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి చర్యలు తీసుకున్నాం. గతంలో తుఫాన్ ప్రభావం తగ్గిన వారం రోజుల వరకూ కోలుకునే పరిస్థితి ఉండేది కాదు. తుఫాన్లు, వర్షాలను ఆపలేం కానీ అప్రమత్తత, ముందస్తు చర్యలతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంది. తుఫాను ప్రభావం ఉన్న అన్ని ప్రాంతాల్లో టెక్నాలజీ ద్వారా నష్టాలను తగ్గించాం. భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఎక్కడెక్కడ ప్రవాహాలు పెద్ద ఎత్తున వస్తాయనేది అంచనా వేసి ముందస్తుగా హెచ్చరికలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ఓ మాన్యువల్**

"మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి కలెక్టర్ వరకూ, లైన్ డిపార్టుమెంట్ల నుంచి గ్రామ వార్డు సచివాలయం వరకూ ఉద్యోగులు, సిబ్బంది తుపాను నష్టాల తీవ్రతను తగ్గించటంలో కృషి చేశారు. ఆర్టీజీఎస్ నుంచి మంత్రులు లోకేష్, అనితలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయికి ఆదేశాలు జారీ చేశారు. అంతా కలిసి సమష్టిగా పని చేయబట్టే ఇది సాధ్యమైంది. వారందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను. గతంలో అన్నమయ్య



ప్రాజెక్టు కొట్టుకుపోయినా.. గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకు పోయినా పట్టించుకోలేదు. రియల్ టైమ్ లోనే డేటా లేక్ ద్వారా సమాచారం విశ్లేషించి త్వరగా నిర్ణయాలు తీసుకోగలిగాం. టెక్నాలజీ వినియోగించి పంట నష్టాలు, ముంపు ప్రాంతాలు తదితర అంశాలను కూడా గుర్తించాం. ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూస్తుంటే కొందరు ఫేక్ మనుషులు.. ఫేక్ పోస్టులు పెట్టి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం కూడా వారికి ఇష్టం లేనట్టు ఉంది. తుపాను కారణంగా నెల్లూరు నుంచి విశాఖ వరకూ భారీ వర్షాలు కురిసినా రాయలసీమలో కొన్ని చోట్ల వర్షాలు పడలేదు. వర్షాభావంతో కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం 37 కరవు మండలాలుగా ప్రకటిస్తున్నాం. ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కునేందుకు మొంథా తుపాను అనుభవాన్ని ఓ మాన్యువల్ గా రూపొందిస్తాం. టెక్నాలజీ వినియోగం ప్రజా ప్రయోజనాల కోసమే" అని ముఖ్యమంత్రి అన్నారు.

# మోకాలి లోతు బురదలో దిగి... నేలకొరిగిన పంటను పరిశీలించి...

**నష్టపోయిన రైతుల్లో భరోసా నింపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన**

**నేలకొరిగిన పంట పొలాల పరిశీలన... తుపాను ప్రభావంపై ఆరా**

**మానవతా దృక్పథంతో తుపాను నష్టం అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచన**



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి**

మోకాలు లోతు బురదలో దిగారు. అన్నదాత కష్టాన్ని విని ఓదార్చారు. తుపాను కారణంగా జరిగిన పంట నష్టాన్ని పంట పొలాల మధ్యకు వెళ్లి పరిశీలించారు. అరటి రైతుల ఆవేదన విన్నారు. మీ కష్టంలో మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. గురువారం కృష్ణా జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కళ్యాణ్ పర్యటన సాగిన తీరిది. ఉదయం 11 గంటల ప్రాంతంలో అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు వచ్చిన పవన్ కళ్యాణ్ నేరుగా కోడూరు మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో నేలకొరిగిన వరి చేల వద్దకు వెళ్లారు. రైతులతో కలసి బురద చేలోకి దిగి పడిపోయిన పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పొట్ట దశలో ఉన్న వరి కంకులను పరిశీలించారు. అన్ని విధాలా ఆదుకుంటామంటూ కూటమి ప్రభుత్వం తరపున భరోసా ఇచ్చారు.

### పొట్ట దశలో పుట్టి ముంచింది

కృష్ణాపురం గ్రామానికి చెందిన కోట రమేష్ అనే రైతుకి చెందిన అయిదు ఎకరాల వరి పంట పూర్తిగా నేలకొరిగింది. పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా ఆ రైతు తనకు వచ్చిన కష్టాన్ని ఆయనకు వివరించారు. ఇప్పుడిప్పుడే వరి పొట్ట పాలు పోసుకుంటున్న దశలో తుపాను రావడం వల్ల పంట పూర్తిగా నాశనం అయిందని, ఎందుకూ పనికి రాకుండా పోయిందని పవన్ కళ్యాణ్ ఎదుట వాపోయారు. మరో రెండు వారాలు ఆగితే పంట కోత దశకు వచ్చేదని తెలిపారు. వెంకటేశ్వరరావు, గోవాడ నాగేశ్వరరావు అనే రైతులతో మాట్లాడి నష్టం వివరాలు తెలుసుకున్నారు. నీటిలో తడిసిన ధాన్యపు గింజలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కు త్వరితగతిన పంట నష్టం నివేదికలు ఇవ్వాలని సూచించారు. నష్టపోయిన వారిలో కౌలు రైతులు కూడా ఉన్నారని, వారిని ఆదుకోవాలని పలువురు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. తుపాను కారణంగా నష్టపోయిన కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అందుకనుగుణంగా నివేదికలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

### నేలకొరిగిన అరటి తోట పరిశీలన


అవనిగడ్డ మండల పరిధిలోని రామచంద్రపురం సమీపంలో తుపాను ధాటికి దెబ్బతిన్న అరటి తోటను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. విష్ణుమూర్తి అనే రైతుకి చెందిన అరటి తోట మొంథా తుపాను సమయంలో వీచిన పెనుగాలులకు పూర్తిగా నేల మట్టం అయినట్లు తెలుసుకున్నారు. సుమారు 1400 అరటి గెలలు పనికిరాకుండా పోయాయని రైతు పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. ఉద్యాన శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసే సమయంలో రైతులకి మేలు చేసేలా ఆలోచన చేయాలని సూచించారు. దెబ్బ తిన్న అరట తోటలో ఎంత మేర పనికొస్తుంది? తిరిగి తోట బతుకుతుందా లేదా? మొత్తం తీసి తిరిగి పంట వేసుకోవడానికి ఎంత ఖర్చు అవుతుంది? అనే వివరాలతో సమగ్ర నివేదికలు రూపొందించాలని తెలిపారు.

### మానవతా దృక్పథంతో పంట నష్టం నివేదికలు రూపొందించండి

పంట నష్టంపై గణన చేపట్టే సమయంలో వ్యవసాయ అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, రైతుల పక్షాన నివేదికలు రూపొందించాలని పవన్ కళ్యాణ్ సూచించారు. జరిగిన నష్టానికి పక్కాగా అంచనా వేసి పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌలు రైతులకు కూడా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

### అవుట్ ఫాల్ స్లూయిజ్ నిర్మాణంపై చర్చ

ఈ సందర్భంగా కోడూరు, అవనిగడ్డ మండలాల్లో సముద్రపు పోటుకు తీర ప్రాంత గ్రామాల్లో పంట నష్టం వాటిల్లుతోన్న విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి స్థానిక శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ తీసుకువచ్చారు. సముద్రం కరకట్టపై బ్రిటీష్ హయాంలో నిర్మించిన అవుట్ ఫాల్ స్లూయిజ్ లు దెబ్బతినడం కారణంగా పోటు సమయంలో సముద్రపు నీరు పంట



పొలాల్లోకి చొచ్చుకు వస్తోందని తెలిపారు. నూతన స్లూయిజ్ ల నిర్మాణం చేపడితే 5 వేల ఎకరాల్లో పంటలను కాపాడవచ్చని చెప్పారు. ఈ సమస్యపై సమగ్ర నివేదిక రూపొందించి సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తానని, సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



### ప్రజలతో మమేకం.. తుపాను ప్రభావంపై ఆరా

పవన్ కళ్యాణ్రి పర్యటన ఆద్యంతం ప్రజలతో మమేకమయ్యారు. రైతుల పరామర్శ అనంతరం తిరుగు ప్రయాణంలో కోడూరు, అవనిగడ్డ మధ్య విశ్వనాథపల్లి, వి.కొత్తపాలెం, మాచవరం తదితర గ్రామాల్లో రోడ్లపై బారులు తీరిన ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో తుపాను ప్రభావం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు, పవన్ కళ్యాణ్ తో ఫొటోలు దిగేందుకు పోటీపడ్డారు.పులిగడ్డ సమీపంలో రోడ్ సైడ్



కూరగాయలు, కొబ్బరి బొండాలు విక్రయించే వ్యాపారులను పవన్ కళ్యాణ్ పలకరించారు. అక్కడ ఉన్న ప్రజలను కలుసుకున్నారు. తుపాను ప్రభావం వల్ల ఎమైనా నష్టం వాటిల్లిందా అన్న విషయంపై ఆరా తీశారు. కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. గొర్రె నాగసూరి అనే మహిళ ఇల్లు కావాలని పవన్ కళ్యాణ్ని కోరారు. ( పెద్ది వెంకటేశ్వరరావు అనే వృద్ధుడికి చెందిన దెబ్బతిన్న ఇంటిని పరిశీలించి, ఇంటి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బొర్రా రాము అనే ఆటో డ్రైవర్ ను పలకరించి జీవనోపాధి ఎలా సాగుతుంది అని అడిగి తెలుసుకున్నారు.మచిలీపట్నం పోర్టుకి అనుసంధానంగా జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ హైవే లో భూములు కోల్పోతామన్న భయంతో పలువురు రైతులు పవన్ కళ్యాణ్కి తమ సమస్యను విన్నవించుకున్నారు. గతంలో 65వ నంబర్ జాతీయ రహదారి నిర్మాణంలోనూ భూములు కోల్పోయామని, ఇప్పుడు మరోసారి విలువైన భూములు కోల్పోతామన్న భయం పట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారిని విస్తరించకుండా, నేరుగా పోర్టు రోడ్డుకి కలిపేలా సమాంతరంగా మరో రహదారిని నిర్మించాలన్న తమ సూచనను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి సమస్యలు వింటూ, ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సూచనలు చేస్తూ పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు.

# ప్రకాశం బ్యారేజ్ కు భారీ వరద.

**వైసిపి ఫేక్ ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలి**

**కృష్ణా వరద ప్రవాహాన్ని అధికారులతో కలసి పరిశీలిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి**



మొంథా తుఫాన్ అనంతరం ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా,గోదావరి ఉపనదులకు భారీ వరద వస్తుండటంతో జలవనరుల శాఖ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. గురువారం జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, కృష్ణాడెల్టా చీఫ్ ఇంజనీర్ రాంబాబు మరియు ఇతర ఇరిగేషన్ అధికారులతో కలసి ప్రకాశం బ్యారేజ్ దగ్గర కృష్ణానది వరద ప్రవాహాన్ని పర్యవేక్షించారు. ఎగువ నుండి వస్తున్న వరదలను ఎప్పటికప్పుడు ఇరిగేషన్ శాఖ సమీక్షిస్తోందని, నాగార్జున సాగర్ నుండి విడుదల చేస్తున్న 2లక్షల క్యూసెక్కుల వరద నీటిని 1లక్ష క్యూసెక్కుల కు తగ్గించడం జరిగింది అని, పులిచింతల ప్రాజెక్ట్ నుండి ఉదయం 4.85 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేయగా, దానిని మధ్యాహ్నానికి, 3.85 లక్షలకు తగ్గించాం అని తెలిపారు.
మున్నేరు పొంగడం తో నాగార్జున సాగర్, పులిచింతల, నుండి వచ్చే వరదతో ప్రకాశం బ్యారేజికి దాదాపు 6 లక్షల నుండి 6.5లక్షల క్యూసెక్కుల కు పైగా వరద వచ్చే అవకాశం ఉండటం తో, దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం అని తెలిపారు.
కృష్ణాడెల్టా పరిధిలో అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, మందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం,అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలో వాగులు పొంగుతుండంతో ఆయా జిల్లాల కలెక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.
గుండ్లకమ్మకు వస్తున్న వరద నీరు, తగ్గుతుండటం తో 70 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నాం అని, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో ఈరోజు అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు వాగుల గట్లు, కాల్వ గట్లు పట్ల అప్రమతం గా ఉండాలని ఆదేశించామని అన్నారు మంత్రి నిమ్మల. వర్షాలు, వరదల పట్ల ప్రభుత్వం అన్నికాల ముందస్తు జాగ్రత చర్యలు చేపట్టి, ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటుంటే వైసీపీ మాత్రం సోషల్ మీడియా లో వరదల గురించి దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలు దుష్ప్రచారాన్ని నమ్మవద్దని మంత్రి హితువు పలికారు

# ప్రతి విద్యార్థి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలి..

**పవన్ కుమార్, ఎస్ఐ పోలవరం..**



**ప్రజా భూమి ప్రతినిధి, పోలవరం**

ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యత కలిగి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని పోలవరం ఎస్సై పవన్ కుమార్ అన్నారు. మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ విధులు, లా అండ్ ఆర్డర్, సామాజిక బాధ్యత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ, సమాజం పట్ల, దేశం పట్ల దేశ పౌరుల, విద్యార్థుల బాధ్యతలను వివరించారు. స్టేషన్ రైటర్ భీమ శేఖర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. చదువుతోపాటు దేశభక్తిని అలవర్చుకొని, బాధ్యతగల పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులకు నిత్యవసరాలు పంపిణీ..

**ప్రజాభూమి ప్రతినిధి, పోలవరం:**



మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన పోలవరం మండలంలోని ప్రగడ పల్లి పంచాయతీ గుంజవరానికి చెందిన ఏడు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున సహాయాన్ని రెవెన్యూ అధికారులు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు చేతుల మీదుగా ఏడు కుటుంబాలకు వారికి కుటుంబానికి 25 కేజీలు బియ్యం, పంచదార 1కేజీ, కందిపప్పు1 కేజీ, మంచి నూనె ఒక కేజీ, ఉల్లిపాయలు కేజీ, బంగాళదుంపలు 1 కేజీ, ఏడు కుటుంబాలలో 12 మందికి వెయ్యి రూపాయలు చొప్పున 12 వేల రూపాయలు నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగడపల్లి వీఆర్వో షరీఫ్, రామారావు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ పునరావాస కేంద్రాల్లో నిత్యవసర సరుకులు పంపిణీ

**ప్రజా భూమి దెందులూరు ప్రతినిధి:**



దెందులూరు మండలం కొవ్వలి, దోసపాడు గ్రామాలలో ఏర్పాటు చేసిన తుఫాన్ పునరావస కేంద్రాల్లో ఉన్న 42 కుటుంబాలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు నిత్యావసర సరుకులు మరియు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
మొంతా తుఫాన్ నేపథ్యంలో ప్రజల సురక్షిత ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాల్లో ఉన్న పేదలకు గురువారం కూటమి ప్రభుత్వం తరపున ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పంచదార ,కేజీ ఉల్లిపాయలు, వంట నూనెలు తోపాటు పలు నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# శాసనసభ్యులు ఆదేశాలతో అందిన సహాయం

**నిత్యవసర సరుకులు ఆర్థిక సాయం అందజేసిన కొండ్రెడ్డి కిషోర్ జెడ్.పి.టి.సి పోల్నాటి బాబ్జి**

**ప్రజాభూమి ప్రతినిధి జంగారెడ్డిగూడెం**



పట్టణం లో ఏర్పాటు చేసిన వరద సహాయ పునరావాస కేంద్రాలలో బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం జంగారెడ్డిగూడెం పట్టణంలో బాలుర హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన తుఫాన్ ముంపు ప్రాంతాలకు సంబంధించిన 37మందికి సహాయ పునరావాస కేంద్రాలలో కూటమి ప్రభుత్వం 25 కేజీల బియ్యం కందిపప్పు వంటనూనె ఉల్లిపాయలు కూరగాయాలు చక్కర మూడు వేల రూపాయలు ఆర్థికసాయం స్థానిక ఆర్.డీ.ఓ. ఎం.ఆర్.ఓ మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అధ్యక్షతన భాధితులకు అందించడం జరిగింది జెడ్.పి.టి.సి పోల్నాటి బాబ్జి పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ



తుఫాన్ వలన ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి వారిని అత్యవసరంగా పునరావాస కేంద్రాలకి తరలించడం జరిగినది మూడు రోజులు సౌకర్యాల గురించి బాధిత కుటుంబాలను అడిగగా వారు ఆనందం వ్యక్తం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి నారా లోకేష్ కి రుణపడి ఉంటామని సంతృప్తి వ్యక్తం చేశారు అనుకోని విపత్తును కూడా ప్రజలలో ఎప్పటికప్పుడు అపోహలు భయాలు లేకుండా ఎప్పటికప్పుడు ప్రజలలో దైర్యం నింపిన ముఖ్యమంత్రి చంద్రబాబని అన్నారు ముంపు ప్రాంతాలలో విధ్యుత్ త్రాగునీరు పునరుద్దరణ చేయడం జరిగిందని ఈ మూడు రోజులు కంటికి రెప్పలా కాపాడుకున్న రెవెన్యూ మున్సిపల్ విద్యుత్ సచివాలయ శానిటేషన్ డిపార్టుమెంట్ వారికి ధన్యవాదాలు తెలిపారు ఆపద సమయంలో తమ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల ప్రాణాలకు ఆస్తికి నష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టారని అన్నారు ఈకార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్ర రాజు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరావు సీనియర్ నాయకులు పరిమి సత్యనారాయణ పెనుమర్తి రామ్ కుమార్ సాయల సత్యనారాయణ షేక్ ముస్తఫా మద్దిపాటి నాగేశ్వరరావు సొసైటీ చైర్మన్ మానికల నాగేశ్వరరావు పాతూరి అంబేద్కర్ మహంకాళి రాంబాబు తూటికుంట దుర్గారావు షేక్ యాకుబ్ చిట్రోజు తాతాజీ రాజాన సత్యనారాయణ కంపా రాజేంద్ర కోటగిరి ప్రమీల గుల్లపూడి శ్రీదేవి మారిశెట్టి సత్యనారాయణ షేక్ నజీర్ చేను ప్రసాద్ నరేష్ నాయుడు సత్యవరపు బుల్లియ గెడ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతి

## వచ్చే నెల 8న రాష్ట్ర జయంతి కల్యాణదుర్గంలో నిర్వహణ
## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
## బీసీ హాస్టళ్లకు రూ.60 కోట్ల విడుదలపై హర్షం
## సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి సవిత

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

: సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస జయంతిని వచ్చే నెల ఎనిమిదో తేదీన రాష్ట్ర జయంతిగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర జయంతిని అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించనున్నామని, ఈ ఉత్సవానికి మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారని వెల్లడించారు. ఈ మేరకు గురువారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనలతో సమాజంలో అసమానతులపైనా, కుల వ్యవస్థపైనా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. అటువంటి మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఆనందకరమన్నారు. గతేడాది అనంతపురంలో భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయింతిని నిర్వహించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఈ ఏడాది అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి భక్త కనకదాస జయంతిని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు రెండ్రోజుల్లో కూటమి ప్రభుత్వం విడుదల చేయనుందని తెలిపారు. వచ్చే నెల ఎనిమిదో తేదీన అన్ని జిల్లాల్లోనూ భక్త కనకదాస జయంతి నిర్వహించేలా



ఆ ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొననున్నట్లు వెల్లడించారు. ఈసారి కల్యాణదుర్గంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి భక్త కనకదాస జయంత్యోత్సవంలో మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారని మంత్రి సవిత తెలిపారు.

### సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు

అసంపూర్తిగా నిలిచిపోయిన బీసీ హాస్టళ్లు, గురుకులాల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం రూ.60 కోట్లు మంజూరు చేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వం బీసీ హాస్టళ్లను గాలికొదిలేసిందన్నారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించకపోగా, కనీసం హాస్టల్ మరమ్మతులకు కూడా రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఇప్పటికే హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంటిలో ఎంతమంది విద్యార్థులకు అందరికీ ఆ పథకాన్ని వర్తింపజేశామన్నారు. హాస్టళ్లలో భద్రతకు సీసీ కెమెరాలు, పరిశుద్ధమైన తాగునీటి కోసం వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామన్నారు. గురుకుల పాఠశాలల్లో పే ఫోన్లు ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు తల్లిదండ్రులతో విద్యార్థులకు ఫోన్ లో మాట్లాడే అవకాశం కల్పించామన్నారు. బీసీ హాస్టళ్ల నిర్మాణాలకు రూ.60 కోట్లు మంజూరు చేయడం ద్వారా సీఎం చంద్రబాబు బీసీ పక్షపాతి అని మరోసారి రుజువైందని మంత్రి సవిత తెలిపారు.

# మున్నేరు, కృష్ణా ప్రవాహాలపై నిరంతర అప్రమత్తత- ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందుతుంది
- రైతుల క్షేమం, సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం చొరవ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

తెలంగాణ ప్రాంతంలో కురిసిన వర్షాలతో మున్నేరుకు వరద పోటెత్తుతోందని.. ఈ నేపథ్యంలో మున్నేరుతో పాటు కృష్ణానదిలోని వరద ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజేశేఖరబాబు.. నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్యతో కలిసి కీసర వంతెన వద్ద మున్నేరు వరద ఉద్ధృతిని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు వివిధ ప్రాంతాల్లో మున్నేరు వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కృష్ణా, మున్నేరు, కట్టలేరు, వైరా, పాలేరులోని ప్రవాహాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామని.. మున్నేరుకు అటూఇటూ ఉన్న 40 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని తెలిపారు. ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బందిలేకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామని.. గ్రామ సచివాలయాలు, పాఠశాలలను సిద్ధంగా ఉంచామని, ఏ ఇబ్బంది తలెత్తినా వెనువెంటనే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్నారు. జాతీయ రహదారులు (ఎన్‌హెచ్), ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్.. ఇలా వివిధ శాఖల అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు ఏవైనా



ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయ రహదారులకు సంబంధించి కూడా ప్రణాళికలు ఉన్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**రైతులకు ప్రభుత్వం పూర్తి భరోసా:** రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. నష్టాల తుది అంచనాల నివేదికలకు అనుగుణంగా నష్టపోయిన ప్రతిరైతుకూ పరిహారం అందించి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అన్నదాతల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని, సూచనలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీకి కూడా వరద నీరు పోటెత్తుందోని.. ఈ నేపథ్యంలో బ్యారేజీకి ఎగువున, దిగువున ప్రాంతాల ప్రజలకు ఇప్పటికే హెచ్చరికలు జారీచేశామన్నారు.

# పోలిసింగ్ చేయటంలో ఆయన తీరే వేరు

**పోలీస్ అంటే ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు.**

**ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం.**



ప్రజాభూమి, ప్రతినిధి, కొత్తపేట ప్రతినిధి.


కొత్తపేట - నేరస్తులను పట్టుకోవటంలోనే కాదు ప్రకృతి విపత్తులలోను సమాజాన్ని కాపాడటంలో ముందుంటారని మరోసారి రుజువు చేశారు కొత్తపేట సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సుంకర మురళి మోహన్ అండ్ టీం. ప్రస్తుత కొత్తపేట డిఎస్పి గా ఉన్న సుంకర మురళి మోహన్ కొత్తపేట ఎస్సై గా ఉన్న సమయంలో 1996 నవంబర్ 6 తారీఖున అతి భయంకరమైన తుఫాను కోనసీమను కకావికలం చేసింది. 1996 భయంకరంమైన తుఫాన్ సమయంలో కోనసీమ కొత్తపేట ప్రాంతంను మాములు స్థితికి తీసుకురావటంలో ముఖ్య భూమిక పోషించిన సుంకర మురళి మొహాన్. అటు అంతర్వేది నుండి శంకర్ గుప్తం , కరువాక వరకు తీరప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటు ప్రాణాల అరచేత పట్టుకుని గడుపుతున్న క్షణాల్లో నేనున్నా అంటూ వారికి ధైర్యం చెప్పి రాత్రంతా గస్తీ కాస్తూ, తీర ప్రాంత ప్రజలతో మమేకమై తన టీమ్ ను ముందుండి నడిపించారు. ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, మొంథ తూఫాన్ తీరం దాటుతున్న సమయంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా గాని, జనజీవనం ఇబ్బంది పడకుండా రోడ్లు ను క్లియర్ చేయటం లో గాని, విద్యుత్, రెవెన్యూ, మెడికల్, తాగునీరు, పోలీసు వ్యవస్థలను సమన్వయం చేసుకుంటూ తనదైన శైలిలో జన జీవన స్రవంతిని అస్తవ్యస్తం కాకుండా చూడటంలో అయన చూపించిన చొరవ మరువలేనిది. పోలిసింగ్ చేయటంలో ఆయన తీరే వేరు, విధి నిర్వహణలో ఎక్కడ తలోగ్గకుండా, సమాజం కోసం నేనున్నాను అంటూ ప్రజల్లో పోలీస్ అంటే ఒక ప్రత్యేకమైన ముద్ర వేశారు. అంతేకాదు ఎవరు కష్టాల్లో ఉన్నామని వెళ్లినా లేదా ఆయన దృష్టికి వచ్చినా లేదనకుండా సాయం అందించటంలో ముందుంటారు. కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేసి పేపర్లో వేయించుకుంటే, వాటిని అందుకున్న వాళ్లు చాలా బాధ పడతారని అందువల్ల నాకు ఇష్టం ఉండదని, ఎవరికి ఎంత సాయం చేసినా ఎక్కడా తన పేరు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటారు సుంకర మురళీమోహన్.

# అంబేద్కర్ కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టిన సెక్రెటరీ



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

వడ్డీ గూడెం పంచాయితీలోని విఆర్ పురం గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో స్థానిక సెక్రటరీ ఏ వి రమణ ఆద్వర్యంలో మండల ఎస్సి సెల్ అద్యక్షుడు అల్లాడి అచ్చిరాజు దగ్గర ఉండి, గురువారం విధిలో పేరుకున్న చెత్త చెదారం, పెరిగిన చెట్ల పొదలను, డ్రైనేజీ లో పేరుకు పోయిన చెత్తను అన్ని సుబ్రంచేయించారు. అంబేద్కర్ కాలనీలో పిచ్చిమొక్కలు విస్తరించి డ్రైనేజీ రాహదారులకు స్థితిని దెబ్బతీశాయి, దాంతో, కాలనీలో నీటి ప్రవాహం నిలిచిపోయింది, ఈ పరిస్థితిని పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టిన అధికారులకు పారిశు ధ్య కార్మికులకు స్తానిక కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.



# ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు నుండి ఆధనపు జలాలు దిగువ ప్రాంతాలకు విడుదల..

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండండి....
## ఏలేరు ప్రాజెక్టు నుండి 7175 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్న అధికారులు
## జిల్లా కలెక్టర్ ప్రత్తిపాడు ఎమ్మెల్యే ప్రాజెక్ట్ ని పరిశీలన..



ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం


జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్ తో కలిసి, ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ ని బుధవారం సందర్శించి వరద పరిస్థితిని పరిశీలించారు. ప్రాజెక్ట్ ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రజలు ఎటువంటి భయబ్రాంతులు పడవద్దని తెలిపారు. తుఫాను ప్రభావంతో ఎగువ



ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఏలేరు నదికి గణనీయమైన వరదనీరు చేరుతోందన్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా అధికారులు జలాశయం నుండి దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్న నీటిని 5 వేల క్యూసెక్కుల నుండి 7175 వేల క్యూసెక్కులకు పెంచారు. దీంతో లోతట్టు గ్రామాలు పంట పొలాల్లో వరద నీరు నిలిచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ శన్మోహన్ మాట్లాడుతూ ఏలేరు జలాశయం సామర్థ్యాన్ని బట్టి ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నా మన్నారు .అవసరమైతే దిగువ ప్రాంతాల్లో గండి కొట్టడం వంటి చర్యలు కూడా చేపడతామని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం ఏలేరు జలాశయం వరద ప్రవాహం తగ్గుముఖం పట్టిందని ప్రజలు ఆందోళన చెందవలసి అవసరం లేదని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మాట్లాడుతూ ప్రస్తుతం ఏలేరు జలాశయంలో వరద పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ప్రభుత్వం అన్ని రక్షణ చర్యలకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అంటు వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులను చైతన్యం చేయాలి

## - మండల అభివృద్ధి అధికారి వెంకట రామన్



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం లోల్ల ఆదర్శ పాఠశాలలో అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా వివిధ పాఠశాలల చిన్నారులకు సీజనల్ ఫీవర్స్ రాకుండా ఉచిత హెూమియో మందుల పంపిణీ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి వెంకట రామన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా చిన్నారులు అంటూ వ్యాధుల బారిన పడకుండా వాటిపై సరైన అవగాహనను ఉపాధ్యాయులు కల్పించాలని సూచించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పి. వి. వరప్రసాద్ మాట్లాడుతూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడంతో పాటు పాఠశాల, ఇంటి వద్ద నీరు నిలవ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, వాసుకి, సాయిరాం, గోవిందు, శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో మహిళా ఉద్యోగుల పాత్ర కీలకం

## సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్.స్వర్ణలత



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే మహిళా ఉద్యోగులు అధికారులు విధి నిర్వహణలో అందించే సేవలు ఎంతో కీలకం అని ప్రజలకు ప్రభుత్వానికి వారధి అయిన సమాచార పౌర సంబంధాల శాఖ లో అత్యంత సమర్థవంతం గా సేవలందించిన సూపరింటెండెంట్ ఎం.రూపవాణి, విజయవాడ రాష్ట్ర సమాచార కేంద్రం, లైబ్రేరియన్ గా పనిచేస్తున్న జాస్తి వెంకటలక్ష్మి పనితీరు అభినందనీయమని సమాచారశాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత అన్నారు.ఈ నెల 31 న పదవి విరమణ చేయనున్న రూపవాణి, వెంకటలక్ష్మి లకు రాష్ట్ర సమచార మరియు పౌర సంబంధాల కమిషనర్ కార్యాలయంలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలు పనిచేసే మహిళా ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని అని అన్నారు.ఒక వైపు గృహిణిగా మరో వైపు ఉద్యోగి గా భాద్యతలను అలుపెరగక నిర్వహిస్తారని అన్నారు దాదాపు 40 సంవత్సరాలు గా వెంకట లక్ష్మి 33 సంవత్సరాలు గా రూపవాణి వారి భాద్యతలను నిర్వర్తిస్తూ తమదైన శైలిలో సేవలు అందించినఇద్దరు మహిళా సిబ్బందికి పదవి విరమణ శు భాకాంక్షలను తెలియజేస్తూన్నాని తెలిపారు. వారి సేవలు నేటి తరం వారికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు .ప్రభుతవానికీ ప్రజలకు వారిది లా నిలిచే సమాచార శాఖల లో పని చేసే అవకాశం రావడం అదృష్టం గా భావించి ఉద్యోగులంతా సమర్థవంతం గా పనిచేసి మంచి పేరు సంపాదించాలని కోరారు.అనంతరం వెంకట లక్ష్మి ప్రసాద్ దంపతులను, రూపవాణి ని సన్మానించారు.కార్యక్రమానిలో రాష్ట్ర సమచార శాఖ జాయింట్ డైరెక్టర్ ఐ.సూర్యచంద్ర రావు డిప్యూటీ డైరెక్టర్లు బి.పూర్ణచంద్ర రావు వెంకట్రాజు గౌడ్, డి. రమేష్ భాస్కరనారాయణ ఎడిలు ఎస్ వి మోహన్ రావు, పి.రాజశేఖర్, ఎ.ఎస్ వీరభద్రరావు, ఎ.నారాయణరెడ్డి, డి ఐపిఆర్ఓ కె వి రమణ రావు, డిఎల్ పి ఆర్ ఓ కె.రవి, విశ్రాంత అధికారి ఎస్ శ్రీనివాస్ జీవన్ యితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మెంథా తుఫాను నేపథ్యంలో ఓడలరేవు పర్యటనలో పాల్గొన్న చీఫ్ మినిస్టర్ నారా చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

మెంథా తుఫాను తదనంతర పరిస్థితిని సమీక్షించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మెంథా తుఫాను వల్ల నియోజ కవర్గంలో జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి కి వివరించారు,

నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ,ఉద్యాన, ఆక్వా, తదితర రంగాలలో ఎంత మేర ఈ తుఫాను నష్టం కలిగించింది అనే అంశాన్ని సీఎం కి వివరించారు. తుఫానుకు ముందు తర్వాత చేపట్టినటువంటి అనేక చర్యలను సీఎం దృష్టికి తీసుకువచ్చారు. తుపాను ముందస్తు చర్యల పట్ల ప్రజలను అప్రమత్తం చేయటమే కాకుండా ప్రాణ నష్టం కలగకుండా తీసుకున చర్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే ఆనందరావు ని అభినందించారు .

# మొంథా తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



యు కొత్తపల్లి ప్రజా భూమి

మొంథా తుఫాన్ కారణంగా కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామంలో గురువారం తుఫాన్ బాధితులకు 50 కేజీల బియ్యం,నిత్యవసర సరుకులు కూటమి నాయకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ. తుఫాన్ సమయంలో ఎప్పటికప్పుడు మన ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం ప్రతిక్షణం సముద్ర తీరం వద్ద పర్యటించాలని అదేవిధంగా మత్స్యకారులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలంటూ ఎప్పటికప్పుడు వాళ్లకు చెప్పే వారిని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు )మాట్లాడుతూ. గతంలో ఏ ప్రభుత్వం కూడా తుఫాను వచ్చిన సమయంలో ఇటువంటి నష్టపరిహారం ఇవ్వలేదని అది ఓన్లీ కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కానుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు ముఖ్యంగా పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వీళ్ళ ముగ్గురికి మత్స్యకారులంటే ఎంతో అభిమానం అని కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అన్ని విధాల లబ్ది జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ హరిప్రసాద్ మాట్లాడుతూ . ప్రతి ఒక్కరికి ముఖ్యంగా మత్స్యకారులు మరియు చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం, మరి నిత్యవసర వస్తువులు. మిగతా వారికి 25 కేజీల బియ్యం చొప్పున ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పెండం దొరబాబు, సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్, జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు సురాడ రాజు, రాష్ట్ర శెట్టిబలిజ కోర్పొసెంట్ డైరెక్టర్ పెంకె జగదీష్, సత్తానంద రెడ్డి , జనసేన నాయకులు, సర్పంచులు ఉమ్మడి జాను, నక్క మణికంఠ, మరియు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.